

ANDHRA PATRIKA
Regd. NO. H/HD. 231
ఉదయం
+

ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

హైదరాబాద్ శుక్రవారం 6-2-87 సంపుటం : 73 సంచిక : 301 పుటలు : 8 వెల : 90 పైసలు

సిక్ ప్రధానాచార్యులతో "ఉమ్మడి అకాలీదళ్" ఏర్పాటు

చండీగఢ్, ఫిబ్రవరి 5 : అకాలీదళ్ పేరులో చలామణీ అయ్యే వివిధ వర్గాలన్నింటిని రద్దు చేసిన ఐదుగురు ప్రధానాచార్యులు గురువారం సాయంత్రం 'సమైక్య అకాలీదళ్'ను ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. వీరి హుకుంనామాను ఖాతరు చేయని అధికార అకాలీదళ్ ముఖ్యమంత్రి శ్రీ సుర్జీత్‌సింగ్ బర్నాలా 'సమైక్య అకాలీదళ్'ను గుర్తించడానికి నిరాకరించారు.

"మా శిరోమణి అకాలీదళ్ (ఎల్), అకాలీ ప్రభుత్వం చెక్కుచెదరకుండా అలాగే వుంటాయి" అని శ్రీ బర్నాలా తెలిపారు.

పంజాబ్‌లో అకాలీదళ్‌లోని వివిధ వర్గాలను రద్దుచేస్తూ, ఈ వర్గాల నాయకులు గురువారం సాయంత్రం ఐదు గంటలలోగా రాజీనామా చేయాలని హుకుంనామా జారీచేశారు. ఈ గడువు నేటితో తీరిపోయింది. అయితే అధికార అకాలీదళ్ మాత్రం ఈహుకుంనామాను ఖాతరు చేయలేదు.

హుకుం నామాను విస్మరించిన బర్నాలా

ఇదిలా వుండగా హుకుంనామాను విస్మరించాలని పార్టీ చేసిన విజ్ఞప్తానికి నిరసనగా అకాలీ సభ్యుడు శ్రీసుఖ్‌జీత్‌సింగ్ ఢిల్లీలో చేసిన రాజీనామాను ముఖ్యమంత్రి సిఫార్సుపై గవర్నర్ ఆమోదించారు.

'సమైక్య అకాలీదళ్' ఏర్పాటులో తలెత్తిన పరిస్థితిని సమీక్షించడానికి అధికార అకాలీదళ్ కార్యవర్గ సమావేశం శుక్రవారంజరుగుతుంది.

జాతీయ భద్రతా చట్టం క్రింద నిర్బంధింపబడియున్న, సర్వీస్ నుండి బర్తరఫ్ అయిన ఐ.పి.ఎస్ అధికారి శ్రీ సిద్ధూ సింగ్ మాన్‌ను సమైక్య అకాలీదళ్ అధ్యక్షుడిగా నియమించారు. ఇంతకుముందు యునైటెడ్ అకాలీదళ్, దాదర్ అకాలీదళ్‌లుగా చలామణీ అయి హుకుంనామాలో రద్దయిన ఈ వర్గాల నాయకులలో ఒక మండలి ఏర్పాటు చేశారు. 13 మంది సభ్యులలో ఉండే ఈ మండలి కొత్త పార్టీ వ్యవహారాలను నడుపుతుంది.

అయితే అధికార అకాలీదళ్ పార్టీకి కొత్త పార్టీలో ఎటువంటి ప్రాతినిధ్యం ఇవ్వలేదు. అధికార అకాలీదళ్ ప్రతినిధివర్గం అకాలీ జతేదార్‌నుకూడా కలుపుకోలేని పరిస్థితి సృష్టించారు.

సమైక్య అకాలీదళ్ ఏర్పడిందని ప్రకటించిన ఐదుగురు విక్కు ప్రధానాచార్యులు కొత్త పార్టీ అనుసరించే విధానాన్ని, కార్యక్రమాన్ని, నియమావళిని కూడా ప్రకటించారు.

బంజారానగరాం మంచినీటి సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చేందుకు నగర కాంగ్రెసు ఆధ్వర్యంలో గురువారం సచివాలయంవద్ద మూకుమ్మడి నిరాహారదీక్ష జరిపినప్పటి చిత్రం

మత జోక్యాన్ని సహించేదిలేదు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: సిక్కు ప్రధానాచార్యులు జారీచేసిన హుకుంనామాలో పంజాబ్ రాజకీయాలు ఒక ప్రక్క గందరగోళంగా తయారవుతుండగా, మరోక ప్రక్క ఈ పరిస్థితినంతటిని ఎప్పటికప్పుడు జాగ్రత్తగా గమనిస్తున్న కేంద్ర ప్రభుత్వం, మత తత్వవాదులు, వేర్పాటువాదులు, విచ్ఛిన్నకర శక్తులు పైకి ఏవేషంలోకనిపించినా వారి ఎత్తుగడలను సహించేదిలేదని కేంద్ర ప్రభుత్వం హెచ్చరించింది.

భారత సామూహిక వ్యవస్థలోని ప్రాథమిక మతాతీత ప్రాతిపదికనే కాలాలచేత నిరర్థకం అకాలీదళ్ రాజకీయాల్లో సంభవించిన తాజా పరిణామాలు ఒక అధికార ప్రతినిధి ప్రస్తావిస్తూ, దేశ ఐక్యత, సమగ్రతలపట్ల సమగ్ర విస్తృత రాజకీయ దృక్పథంతో వీటిని విశ్లేషించవలసి ఉందని వ్యాఖ్యానించారు.

ఇదిలా వుండగా కేంద్ర దేశీయాంగ శాఖ మంత్రి శ్రీ బూటాసింగ్ పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ సుర్జీత్‌సింగ్ బర్నాలను గురువారం ఉదయం సంప్రదించారు. రాష్ట్రంలో పార్లమెంటరీ, ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని కూలదోయడానికి సిక్కు మతస్థులందరినీ రెచ్చగొట్టడానికి జరుగుతున్న ప్రయత్నాల పట్ల ఆప్రమత్తంగా ఉండాలని, వారి ఒత్తిడులకు లొంగ వద్దని శ్రీ బూటాసింగ్ బర్నాలను కోరారు.

పంజాబ్‌లో ప్రజాస్వామ్య బద్ధంగా, పార్లమెంటరీ పద్ధతిలో ఎన్నికయిన ప్రభుత్వాన్ని కూలదోయడానికి తాతా విద్రోహశక్తులు పూనుకున్నాయని ఈ అధికార ప్రతినిధి వివరించారు.

పంజాబ్‌లో రాజకీయ సుస్థిరతకు ప్రమాద మేర్పడిందని ఆయన చెప్పారు. దేశీయాంగ శాఖ అనుబంధంగా ఉండే పార్లమెంటరీ సంప్రదింపుల కమిటీ సమావేశంలో కూడా ఈ విషయం ప్రస్తావనకు వచ్చింది.

ఈ సమావేశానికి శ్రీ బూటాసింగ్ అధ్యక్షత వహించారు. ఈ విషయంపై కేంద్రం ధోరణిని శ్రీ బర్నాలాకు తెలియచేసినట్లు ఆయన ఈ సమావేశంలో చెప్పారు.

పంజాబ్ రాజకీయాల్లో ఒకవర్గానికి చెందిన పూజారులజోక్యం వల్లఏర్పడిన పరిస్థితిపట్ల కేంద్రం ఆందోళనవ్యక్తం చేసినట్లు శ్రీ బూటా చెప్పారు. ప్రజాస్వామ్య బద్ధంగా, ఏర్పడిన వ్యవస్థను కూలగొట్టడానికి మతపరమైన ప్రయత్నాలను అనుమతించబోమని శ్రీ బూటా సింగ్ చెప్పారు.

రాజీవ్ సమీక్ష

పంజాబ్‌లోని తాజారాజకీయ పరిణామాలను ప్రధాని శ్రీ రాజీవ్ గాంధి ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటున్నారు.

అణ్వస్త్ర పరీక్షలు కొనసాగింపు: రష్యా ప్రకటన

మాస్కో, ఫిబ్రవరి 5 : సర్వత్రా అణ్వస్త్ర పరీక్షలు కొనసాగించవలసి చివట్లు రష్యా గురువారం ధృవపరచింది.

భద్రత శ్రేయస్సు దృష్ట్యా, నూతన అయుధాలను రూపొందించవలసిన అవసరము దృష్ట్యాను ఈ విషయం తీసుకున్నట్లు రష్యా తెలియజేసింది. 'అయితే అమెరికా 'స్టార్ వార్స్' కార్యక్రమానికి సమాంతరంగా 'సిమెట్రికల్ స్పేస్‌షెల్టర్స్'ను తయారుచేసేందుకు మాస్కో ప్రయత్నించవచ్చని అధికారులు చెప్పారు.

మంగళవారం నెవాడాలో అమెరికా జరిపిన అణు పరీక్షను ఈ అధికారులు ఖండించారు.

మండలాల ఎన్నికలపై 'స్టే'కి హైకోర్టు తిరస్కృతి

(రీజనల్ కరస్పాండెంట్)

హైదరాబాద్, ఫిబ్రవరి 5: రానున్న మండలాల ఎన్నికలపై 'స్టే' యిచ్చేందుకు రాష్ట్ర హైకోర్టు డివిజన్ బెంచి నిరాకరించింది. ఎన్నికల కార్యక్రమం కొనసాగవచ్చని, అయితే అపిలేట్ విభాగంపై కోర్టు తీర్పుపరోక్షబడి వుండాలని ఆదేశించింది.

రిట్‌లలో లేవనెత్తిన పలు సమస్యలపట్ల గౌరవము వున్నందున, ఎన్నికలు జరుగడానికి ముందే రిట్‌ల విచారణ జరగాలని డివిజన్ బెంచి అభిప్రాయపడింది.

ఈ నెల 18 న ముగ్గురు న్యాయమూర్తుల పూర్తిస్థాయి ధర్మాసనం ముందు ఈ రిట్‌ల తుది విచారణజరగాలనిడివిజన్ బెంచిఆదేశించింది.

సంబంధిత రకరకాల ఎన్నికల కార్యక్రమాన్ని జారీచేయడానికిముందు రిజర్వేషన్ ప్రాతిపదికగా మొదట మండలాల గుర్తింపు జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ హామీని డివిజన్ బెంచి రికార్డు చేసింది. మండలాలలో బి.సి.లకు రిజర్వేషన్‌లు కల్పించేందుకు ప్రాతిపదికగా చేయబడిన, రాష్ట్రంలో తాను జరిపిన సామాజిక, ఆర్థికసర్వేపై ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల ఆర్థిక సంస్థ నివేదికను కాపీలను రాజకీయ పార్టీలకు ఒక్కొక్కదానికి 30రూపాయల ఫీజుతో చేయవలసిందిగా కూడా రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు డివిజన్‌బెంచి ఆదేశించింది. మండల ప్రజాపరిషత్, జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్ష పదవుల రిజర్వేషన్‌ల క్రింద 50 శాతాన్ని రద్దుచేయడాన్ని సవాలు చేస్తూ దాఖలయిన రిట్ పిటిషన్లను రాష్ట్ర హైకోర్టు ధర్మాసనం పూర్తిస్థాయి ధర్మాసనానికి నివేదించింది.

ఈ లోగా ప్రభుత్వం పత్రికా కౌంటర్ దాఖలు చేయవలసిందిగా న్యాయమూర్తులు శ్రీ జీవన్ రెడ్డి, శ్రీ జగన్నాథరావులు అడ్వకేట్ జనరల్‌ను ఆదేశించారు.

ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్ పులరాజ్యాంగ విరుద్ధమనీ, విచక్షణతో కూడినదనీ పిటిషనర్‌లు తమ రిట్ దరఖాస్తులలో పేర్కొన్నారు.

రాజ్యాంగంలోని 40వప్రకరణానికి అనుగుణంగా గ్రామ ప్రాంతాలలో ప్రజాస్వామ్యం నెలకొల్పే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం 1959లో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్‌ల చట్టాన్నీ, 1964లో ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీ చట్టాన్నీ చేయటం జరిగింది.

ఈ చట్టాల స్థానంలో శాసనసభ 1986లో మండల ప్రజాపరిషత్, జిల్లా ప్రజాపరిషత్ చట్టాన్ని ఆమోదించింది. గత జనవరి 31వ ఈ చట్టానికి గవర్నర్ తమ ఆమోద ముద్ర వేశారు.

ఈ చట్టంలోని 5వ సెక్షన్ (క్లాస్ (ద) క్రింద ఏ జిల్లాలోనైనా మండల ప్రజా పరిషత్ అధ్యక్ష పదవులో 15 శాతం షెడ్యూల్డ్ కులాలకు, 6 శాతం షెడ్యూల్డ్ తెగలకు, 20 శాతం వెనుకబడిన తరగతులకు, 9 శాతం స్త్రీలకూ రిజర్వేషన్ చేయటం రాష్ట్ర ప్రభుత్వానికి లభించింది.

ఈ చట్టంలో 5వ సెక్షన్ 2వ నిబంధన క్రింద ఒక మండలానికి చెందిన ఓటరు మరొక మండలం నుంచి పోటీ చేయటం నిషేధించబడినందున పల్లె వ్యక్తి స్వాతంత్ర్యానికి భంగం కలుగుతున్నదని పిటిషనర్ల వాదం.

విద్యార్థులకు అన్యాయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 5 : తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలో విద్యార్థులకు అన్యాయానికి గురవుతున్నదని ఆరోపించడానికి ప్రభుత్వం నిర్లక్ష్యంవలన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ధరిత నిర్మాణ సమన్వయ రాష్ట్ర కమిటీ పేర్కొన్నది.

కమిటీ సమావేశం శ్రీ అబ్దుల్ ఖాదర్ అధ్యక్షతన ఇక్కడ జరుగగా, కార్యదర్శి శ్రీ వి. కృష్ణయ్య సమావేశం నిర్ణయాలను పత్రికల వారికి వివరించారు.

విద్యార్థుల కోరికపై కడుపుప్రాంతాలకు సంబంధించి ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులు 86-87 సంవత్సరానికి ట్యూషన్ ఫీజులు ఇతరనిర్దేశం పడిన ఫీజులు మాత్రం రద్దు చేసినట్లు ప్రకటించలేదని. అయితే అధికారులు ట్యూషన్ ఫీజులు మాత్రం రద్దు చేసి మిగిలిన పరీక్ష, ఇతర ఫీజులు వసూలు చేస్తూనే ఉన్నారని అయన పేర్కొన్నారు.

గత నాలుగు ఏళ్ళుగా ప్రభుత్వం ఉత్తర్వులు చేయడం మినహా దాన్ని అమలుపరచడం లేదని అధికారులు ప్రభుత్వాన్ని నమ్మి ఫీజులు వసూలు చేయడం మానలేదని చెబుతున్నారనీ, ప్రభుత్వం వాగ్దానాలు అధికారులను గానీ, విద్యార్థులను గాని నమ్మించలేని స్థితికి వచ్చిందని, ఈ స్థితికి లోనవడానికి అధికారులకు, పాలక పార్టీ నాయకులైన వత్తిడి తేవడాని సమన్వయ నిర్లక్ష్యం కారణమని అయన చెప్పారు.

విద్యా సంవత్సరం ముగుస్తున్నా, స్కాలర్ షిప్పులు రాలేదనీ, గతఏడాది దరఖాస్తు చేసిన ఎస్.సి. విద్యార్థుల్లో 10శాతం మందికి మాత్రమే అందాయని కృష్ణా జిల్లాలో 85-86లో 3300 మందిదరఖాస్తు చేయగా 400 మందికి మంజూరు అయ్యాయని అయన తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం 66 హాస్టళ్ళను మూసివేసిందనీ, శ్రీకృష్ణయ్యతెలిపారు.

లక్షికంగా చెబుతకబడిన విద్యార్థుల స్కాలర్‌షిప్పులు సంవత్సరం అయినప్పటికీ అందలేదని పరిమితి 12 వేలు దాటితే ఉత్తర్వులు వర్తించవని, కట్టు కథలు అల్లి జరిగేదేనని అయన చెప్పారు. సిలబస్ పూర్తికాకుండా పరీక్షలు, ఎన్నికలు వస్తే ఇంటర్ పరీక్షలను ఏప్రిల్ మొదటి వారానికి వాయిదా వేయాలని అయన కోరారు.

1979 నుండిఅగ్రికల్చరల్ అధికారుల ఉద్యోగాలు ఆ కళాశాల నుండి పట్టి ఉద్యోగాలు వారిని తీసుకోవడంలేదని అయన అన్నారు.

బాంక్ ఉద్యోగులకు జనవరి 4న పరీక్షలు నిర్వహించి, ఇప్పటి రిజల్ట్ మెంట్ నిలిపివేయాలని జరిగే ప్రయత్నాలను అయన ఖండించారు.

ఒరియంటల్ కాలేజీలను ఎత్తివేయాలనే ఆలోచనను కూడా ఆంధ్ర వ్యతిరేకించారు.

ప్రభుత్వమే అన్నిపనులుచేయజాలదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 5 : రాష్ట్ర గవర్నర్‌గా ఎక్కువ సంఖ్యలో సంఘ సేవకులను తయారుచేయడానికే తాను కృషిని కొనసాగిస్తానని శ్రీ కుముద్‌బెన్ జోషి చెప్పారు.

కేవలం ప్రభుత్వమే అన్ని పనులు చేయడాలదని చిత్తశుద్ధిగల సంఘసేవకులను సామాజిక కార్యక్రమాలకు ప్రోత్సహించాలని వారిని విడిచ్చాహ పరచకూడదని అమె అన్నారు. మానసిక మాంద్యంగల వారికోసం ఆరోగ్య విధాన అన్న అంశంపై జరిగిన గోష్ఠికి బందార్ హోటల్‌లో సుగింపు ఉపన్యాసం ఇస్తూ అమె ఈ విధంగా చెప్పారు. ఆరోగ్యవంతులైన వారికే అన్ని సౌకర్యాలు కల్పించవలసి వస్తోంది ప్రస్తుతం ఉన్నందువల్ల మానసిక మాంద్యంగల వారికైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిన అవసరత ఉందని అమె తెలిపారు.

గోష్ఠిలో చేసిన సిఫార్సులు చాలా తక్కువ వ్యయంతో కూడుకొనివున్నందువల్ల కేంద్ర ప్రభుత్వం ఆమోదించగలదనే ఆశాభావాన్ని అమె వ్యక్తం చేశారు. ఆరోగ్య విధానంలోనే సమగ్రమైన అంశమని, ఏ ఒక్క సమస్యను విడిగా చేపట్టకుండా సమగ్రమైన రీతిలో చేపట్టాలని అమె కోరారు. గోష్ఠిని ఏర్పాటుచేసిన టాగూర్ హరిప్రసాద్ సంస్థను అమె అభినందించారు. గోష్ఠి సందర్భ కర్త డాక్టర్ ప్రభు మాట్లాడుతూ గోష్ఠిలో మొత్తం 19 ఏర్పాటాలను రూపొందించామని అమె చెప్పారు.

మానసికమాంద్యంగలవారికి ప్రస్తుతం ఉన్న చట్టం కింద సరియైన హక్కులు లభించడం లేదందువల్ల వారి హక్కులను పరిరక్షించేందుకు కొత్తగా మరొక చట్టం తేవాలని సూచించారు. మానసిక మాంద్యం గల వారి సంక్షేమం కోసం ఒక ట్రస్టును ఏర్పాటు చేయాలని ఇతర పెద్దకార్యక్రమాలు చేపట్టాలని గోష్ఠి సూచించింది.

పద్మశ్రీ శ్రీ వి. జనార్దనం మాట్లాడుతూ అన్ని పనుల కంటే సాంఘిక సేవ చాలా శక్తవంతమైన పని అని అన్నారు. న్యాయమూర్తి శ్రీ వై. వి. అంజనేయులు మాట్లాడుతూ గోష్ఠి నిర్వాహకులను అభినందించారు.

బుద్ధి మాంద్యంగల పిల్లల సంక్షేమానికి ఏర్పాటైన టాగూర్ హరిప్రసాద్ సంస్థ అధ్యక్షుడు శ్రీ హరిప్రసాద్ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ రాష్ట్రంలో సామాజిక సేవా ఉద్యమాలకు గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్ జోషి అందిస్తున్న సహాయాన్ని కొనియాడారు. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో నైతిక విద్యాంశాలు అనుసరించి ఆంధ్రత్వాన్ని అమె పెంపొందిస్తున్నారని లోగడ గవర్నర్‌లు ఎవరు ఈ విధంగా ప్రజలలో కలిసిపోలేదని చెప్పారు. బుద్ధిమాంద్యం గల వారిసంక్షేమం కోసం ఒక విధాన ఏర్పాటుకు కృషి చేయడానికి గోష్ఠిని ఏర్పాటు చేశామని తమ సంస్థ కాలంను అన్ని రాష్ట్రాలలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

ప్రభుత్వం మాట తప్పింది

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 5: ఉద్యోగులు, కార్మికుల పోరాట సమితిలో కుదిరిన ఒప్పందం ప్రకారం, సమ్మె కాలంలో సస్పెండ్ చేయబడిన సూపరింటెండ్ ఉద్యోగులను ఇంత వరకుకూడా ఉద్యోగాల్లో చేర్చకోవడం, పోరాట సమితి నాయకులు గురువారం ఇక్కడ జరిగిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.

గత డిసెంబర్ 27నపోరాట సమితి ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకొని సమ్మె విరమించింది. పరిమిత ప్రభుత్వ ప్రైవేట్ కార్యదర్శి అనుమతి లేకుండా సమావేశం జరిపించిన మంత్రులు శ్రీ ఎన్. శ్రీనివాసులు రెడ్డి, కె. ఇ. కృష్ణమూర్తి, వి. హనుమంతరావు, వి. లక్ష్మీనరసింహరాజు, వి. ఇంద్రారెడ్డి గార్లను ఈ సంక్షేమంగా తప్పుకోవాల్సిన్నప్పటికీ, ప్రజాజీవనం కలుగకుండా, ముఖ్యమంత్రిని కలుసుకొనడానికి అయిదు నిముషాల సమయం ప్రయత్నం చేసినట్లు పోరాట సమితి నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికీ ఉద్యోగ, కార్మిక వ్యతిరేక వైఖరిని అవలంబిస్తున్నదని వారు ఆరోపించారు.

1-7-86 నుండి అమలు చేయవలసిన బకాయిలు ఏమైనావుంటే కమిటీని నియమించి రీ గ్రూపింగ్‌రోపాలు, సెంట్రల్‌జీలో పూర్తిచేస్తామని ఒప్పందం సమయంలో అంగీకరించింది. ఇప్పుడు ఒప్పందానికి విరుద్ధమైన అంశాలతో కమిటీని నియమించాలని పోరాట సమితి ఆరోపించింది.

53 రోజుల సమ్మె కాలాన్ని సెలవుగా పరిగణించి జీతాలు చెల్లించాలని పోరాట సమితి డిమాండ్ చేసింది. మునిసిపల్ ఎస్.ఎం.ఎల్‌కు కూడా 45 రోజుల వేతనం అడ్వాన్సుగా ఇవ్వాలని, లేదా రిటైర్మెంట్ కనీసం మూడు నెలల వ్యవధి ఇవ్వాలని పోరాట సమితి కోరింది. 1-7-86 నుండి బకాయి పున్న కడుపు చెత్తం కింద చెల్లించాలని పోరాట సమితి కోరింది. 1986-87 సంవత్సరానికి సంప్రదాయ ఉద్యోగులలో సమానంగా, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 23 రోజుల వేతనం బోనస్‌గా చెల్లించాలని పోరాట సమితి కోరింది.

నెహ్రూ గోల్డ్‌కప్ రష్యా కైవసం

కోడికోడ్, ఫిబ్రవరి 5 : జవహర్‌లాల్ నెహ్రూ గోల్డ్‌కప్ ఫుట్‌బాల్ టోర్నమెంటు ఫైనల్స్ మ్యాచ్‌లో రష్యా జట్టు బల్గేరియాను 2-0గోలుల తేడాతో ఓడించి వరుసగా మూడవ సంవత్సరం కప్‌ను కైవసం చేసుకొన్నది.

విరంకారీ నాయకుని హత్య

చండీగఢ్, ఫిబ్రవరి 5 : హర్యానాలో పరిస్థితి క్రమంగా మెరుగవుతుండగా పగటి పూట కర్ఫ్యూను ఎత్తివేశారు. కపుర్తలా జిల్లాలో విరంకారీ నాయకుడిని కాల్చి చంపారు. అమృతసర్‌లో భద్రతా దళాలు దాదాపు 250 ఇళ్ళను సోదా చేశాయి.

వాతావరణం

గరిష్ఠ ఉష్ణోగ్రత	29 డి.సె.
కనిష్ఠ ఉష్ణోగ్రత	15 డి.సె.
గాలిలో తేమ	27 శాతం

గోవాలో మళ్లీ భాషానలం

పానాజీ, ఫిబ్రవరి 5: గోవా-దామన్ శాసనసభ గతరాత్రి భాషబిల్లును ఆమోదించినందుకు నిరసనగా మరాఠీ రాజ్యభాష ప్రస్తావన సమితి వచ్చే సోమవారం జరిపే బంద్‌లో చేరేందుకు ప్రధాన ప్రతిపక్షమైన మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీ నిర్ణయించింది. దీంతో భాష సమస్య మళ్లీ భగ్గుమనే స్థితి ఏర్పడింది.

మరో మూడు కంపెనీల రిజర్వు పోలీసులను విమానాలలో రప్పించారు. రాష్ట్రప్రభుత్వం ఈ రిజర్వు పోలీసులను దూర ప్రాంతాలకు పంపించి, స్థానిక శాంతిభద్రతలకు సహాయంగా దామన్ నుండి తన పోలీసు బలాన్ని రప్పించింది.

భాష బిల్లుపై వ్యతిరేకంగా నిరసన పెల్లుబుకుతోంది.

మరాఠీ అనుకూలమైన కాంగ్రెసు వాదులంతా తమ పార్టీ పదవులకు రాజీనామా యివ్వాలని మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీ కోరింది.

రాజీనామాలు యివ్వాలని డిమాండ్ చేసేందుకు, ముఖ్యమంత్రి యింటికి, యితర మంత్రుల ఇండ్లకు మోర్చాలు జరిపేందుకు మరాఠీ రాజ్యభాష ప్రస్తావన సమితి నిర్ణయించింది.

పార్టీలో పుండుకు శస్త్రచికిత్స: ఎన్టీఆర్ నిర్ణయం?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 5: మండల ఎన్నికల తర్వాత తెలుగుదేశంపార్టీని, మంత్రి వర్గాన్ని ప్రక్షాళనంచేయడానికి ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావు నిర్ణయించుకున్నట్లు తెలుస్తున్నది. పార్టీలోని కొందరు ప్రముఖులు కొంత మంది సీనియర్ మంత్రులు ఒక క్రమపద్ధతిలో అసమ్మతిని రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నందువల్ల ఈ చర్య తప్పనిసరి అని అయన భావిస్తున్నట్లు పార్టీ వర్గాలద్వారా తెలియవచ్చింది.

పార్టీ నాయకత్వానికి వ్యతిరేకంగా అధికార పార్టీలోని ఒక వర్గానికి చెందినవాడు సంతకాల సేకరణ జరపగా ఒక సీనియర్ మంత్రితో పాటు 50 మంది శాసనసభ్యులు సంతకాలు చేసినట్లు వెల్లడి కావడం ముఖ్యమంత్రిని ఇతర నాయకులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని చెబుతున్నారు.

పరిమీద పుట్రలాగా గత నెలలో జరిగిన ఒక మంత్రి వర్గ సమావేశంలో జిల్లా ప్రణాళిక బోర్డుల రద్దును దాహంగా వ్యతిరేకిస్తూ ముఖ్య మంత్రితో వివాదం రాగా వ్యవసాయమంత్రి శ్రీ రాజగోపాలరెడ్డి అప్పటికప్పుడే మంత్రి పదవికి రాజీనామా ఇచ్చి బయటకు వచ్చిన సంఘటన కూడా నాయకత్వం తీవ్రంగా పరిగణిస్తున్నట్లు వినికిడి.

పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీపంద్ర దాదునాయుడు సకాలంలోకనిపెట్టడంలో సంతకాల సేకరణ అగిపోయిందని, మంత్రి శ్రీ రాజగోపాలరెడ్డికి కూడా నచ్చచెప్పి రాజీనామాను ఉపసంహరించుకునేట్లు చేయడంలో అనుమతి దక్కవచ్చనికి తెలపడిందని అనుకుంటున్నారు. అయితే ఇది తాత్కాలికమేనని తిరిగి ఎప్పుడైన చెలరేగే అవకాశం ఉందనే అనుమానం పార్టీ నాయకులను వేధిస్తుండడంతో చూట్టులు చేట్టులతో తాత్కాలిక సర్దుబాటు చేయడం ముఖ్యమంత్రిని ఇతర నాయకులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని చెబుతున్నారు.

ఈనేపథ్యంలో మొన్నజరిగిన పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ముఖ్యమంత్రి చూట్లాడుతూ పార్టీలోని అసమ్మతి వాదం తర్కంపట్ల తీవ్ర అసంతృప్తిని వెళ్లగక్కారట. పార్టీకి ఎవరు చెన్నుపాటు పొడవాలనుకుంటున్నారనే సంగతి తమకు తెలుసునని అటువంటివారు బయటకు వెళ్ళిపోవాలనుకుంటే సంతోషంగా పొమ్మంటూనని అయన చెప్పినట్లు తెలుస్తున్నది.

శ్రీనివాసులు రెడ్డి పొగడ్తల అంతర్యం?

రెవిన్యూ మంత్రి శ్రీ శ్రీనివాసులు రెడ్డి అకస్మాత్తుగా ముఖ్యమంత్రి శ్రీ రామారావును తరచు పొగుడుతూ ఇటీవల గవర్నర్‌ను విమర్శిస్తు చేస్తున్న పత్రికా ప్రకటనల గురించి ప్రస్తావిస్తూ అధికార పార్టీ సభ్యులు అసలు బధపేరే ఉందని చెప్పుకుంటున్నారు.

శ్రీ శ్రీనివాసులురెడ్డి నెల్లూరు జిల్లా ప్రణాళికా సంఘం అధ్యక్షుడుగా ఉండగా జిల్లాలోని అన్ని మండలాలు గ్రామాలలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాల బాధ్యత తమ సోదరుడు శ్రీ చంద్రశేఖరరెడ్డికే అప్పగించారట.

అయా గ్రామాలలో దోర్నాలు తవ్వాలన్న రోడ్లు వేయాలన్నా శ్రీ చంద్రశేఖరరెడ్డి నిర్ణయిస్తేనప్ప జరగని పరిస్థితి ఏర్పడిందట దీనివల్లనెల్లూరు జిల్లా శాసనసభ్యులు పార్టీ మండలాల అధ్యక్షులు కట్టకట్టుకొని ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేయడంలో మంత్రి అధ్యక్ష పదవికి రాజీనామా ఇచ్చారని చెబుతున్నారు. నిత్రపోయన్నవాడ్ని నిద్రపోనివ్వకుండా చేయడం తెలుగుదేశంపార్టీకి నాసేవలు అనివార్యమని నిరూపిస్తాను." అని మంత్రిజిల్లా శాసనసభ్యులతో సవాలుచేసి ముఖ్యమంత్రి దృష్టిని ఆకర్షించడానికి పొగడ్తలు ప్రారంభించారని వారు అంటున్నారు. నెల్లూరు జిల్లా ప్రణాళికా అధ్యక్ష పదవికి పోటీ చేసేందుకు శ్రీ శ్రీనివాసులురెడ్డి శ్రీ చంద్రశేఖరరెడ్డి పేరును సూచించక్కర్లేకూడా పరిగణలోకి తీసుకోవాలని వారు చెబుతున్నారు.

పరూర్‌నగర్‌జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేతాజీ సుభాషచంద్రబోస్ జయంతి శ్రీ అమరం లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశం. వైతన్య యువత రం.రె.జిల్లా కార్యదర్శి శ్రీ చెరుహరి శ్రీనివాస్, పాఠశాల పోషక సహాయ కార్యదర్శి శ్రీ పాతెల్లి నాగరాజు, తెలుగుయువత కార్యదర్శి శ్రీ వల్లదరాజ్, సర్పంచ్ శ్రీ బంగారయ్యగౌడ్, సుదర్శనయాదవ్ చిత్రంలో ఉన్నారు.

సామాజిక భద్రత చట్టంవల్ల కాదు

పాలెం జాతర

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 5: మహబూబ్‌నగర్‌జిల్లా బి.జి.నేపల్లి మండలం పరిధిలోని పాలెం గ్రామంలో ఫిబ్రవరి ఎనిమిదవ తేదీ వరకు అలివేలుమంగా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం కార్య నిర్వాహక వర్గం తెలిపింది.

అయిదో రోజున స్వామి వారి రథోత్సవం జరుగుతాయి ఈ బ్రహ్మోత్సవాలకు వచ్చే వేలాది భక్తులకు సౌకర్యార్థం మంచి నీరు ఇతర సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఈ ఉత్సవ సందర్భంగా ఫిబ్రవరి ఆరో తేదీన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్ ఎల్. ఎ. సహాయం

నెల 17న బుక్కాపురం వద్ద పుట్టి ప్రమాదంలో మరణించిన వారిలోని ఎనిమిది కుటుంబాలకు 150 రూపాయల చొప్పున అనంతపూర్ మాజీ ఎమ్మెల్యే శ్రీ డి. రమణీదాసు సహాయం అందజేశారు. (వి)

ఈజిప్టు పార్లమెంటు రద్దుపై యీ నెల 12న ప్రజాభిప్రాయ సేకరణ

కైరో, ఫిబ్రవరి 5: వివాదాస్పదమైన ఎన్నికల సంస్కరణ పథకంపై ప్రజాభిప్రాయ సేకరణ జరుపుతామని ఈజిప్టు అధ్యక్షుడు శ్రీ హోస్నీ ముబారక్ హఠాత్తుగా ప్రకటించారు.

తాజీయ రెఫరెండమ్ ప్రసారాలను అకస్మాత్తుగా మధ్యలో ఆపివేసి ఆయన ప్రసంగిస్తూ పీపుల్స్ అసెంబ్లీని (పార్లమెంటు) రద్దు చేయాలా, అక్కరలేదా అనే విషయంపై యీనెల 12న ప్రజాభిప్రాయ సేకరణ జరుపుతామని ప్రకటించారు. అంతేకాక పార్లమెంటరీ కార్యకలాపాలన్నిటినీ తక్షణమే నిలిపివేస్తున్నట్లు కూడా ఆయన తెలిపారు.

పార్లమెంటులో ఎన్నికల చట్టం సంస్కరణకు వచ్చిన ప్రతిపాదనపై సుదీర్ఘవివాదం తరువాత ఆయన యీ నిర్ణయం తీసుకున్నారు. విజయావకాశాలు వున్న పార్టీలకు అసమంజసమైన నిష్పత్తిలో సీట్లు కేటాయించటానికి ప్రస్తుత చట్టం అవకాశం కల్పిస్తోందని విమర్శిస్తున్న ప్రతిపక్షాల మద్దు కోసం ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను తిరస్కరించాయి.

హైదరాబాద్, ఫిబ్రవరి 5: ప్రహసనం అభివృద్ధి అధ్యయన సంస్థ గత పక్షం రోజులుగా నిర్వహించిన సామాజిక భద్రతలో స్వచ్ఛంద సంస్థల పాత్రపై రీజినల్‌కోర్సు ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీ సంజీవయ్య కాబినెట్ మంత్రి శ్రీపరి పత్తిమల్లప్ప ప్రసంగించారు.

దాని నేపథ్యంలో, దికిలిన నిర్మూలన, కుష్ఠువ్యాధి నిర్మూలన, శ్రీ ఆరి ఉద్ధరణ వ్యవసాయ నిర్మూలన వంటి విషయాలలో స్వచ్ఛంద సంస్థలు కృషిచేయాలన్నారు. దికిలితనను ప్రస్తావించి, శిక్షణను ఆ వృత్తి మానుకొమని చెప్పినపుడు, పదింతలలో దికిలెత్తితే పని లభించాలో జనం అడిగిస్తుందని అన్నారని, సేవ సదనాల ద్వారా శ్రీ ఆరి సముద్ధరణకు పూనుకోవాలన్నారు.

అంతకు ముందు, గాంధీజీ నిర్యాణం దినోత్సవం సందర్భంగా గాంధీజీ పటానికి మంత్రి పూలదండ వేసి జోహార్లు అర్పించారు.

గాంధీజీని మనం అక్టోబరు 2, జనవరి 30 తేదీలలో మాత్రమే స్మరించడంతున్నామని, ఆయనను ప్రతినిత్యం తలచుకుంటూ ఆయన సిద్ధాంతాలను ఆచరణలో పెట్టడం అలవర్చుకోవాలని స్పెషల్ డి.ఐ.జి (వైస్సెస్) శ్రీ డి.వి.ఎల్.ఎన్. రావు కృష్ణారావు ఉద్బోధించారు. నేరాలను ప్రస్తావించి, ఒకవోట నేరంగా భావించబడేది మరోచోట నేరంకాదని అన్నారు రాయలసీమలో హత్యలు ప్రతీకార చర్యగా కక్షసాధింపుగా జరుగుతుంటాయన్నారు. పట్టుబడ్డంగా సంస్కరణలు లేవడం కష్టమనీ, ప్రజలలో నైతికతను కల్పించడంద్వారా మాత్రమే ప్రత్యుత్తరాలు మార్చుకోవాలనీ శ్రీ రావు సదస్సులో ప్రసంగంలో అన్నారు. సంస్థ అధ్యక్షుడు జస్టిస్ గంగాధరరావు సభకు అధ్యక్షత వహించారు.

కాంగ్రెస్ అర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ యు. మల్లికార్జునరావు గాంధీజీ సిద్ధాంతాలపై ప్రసంగించారు. కోర్టు డైరెక్టరు డాక్టర్ పద్మనాభరావు సమీప భవిష్యత్తులో ఈ పన్నెండు రోజులలో జరిగిన కార్యక్రమాలను వివరించారు.

ఏదులాబాదులో రథోత్సవాలు

హైదరాబాదు, ఫిబ్రవరి 5: ఘటకేశ్వర్ మండలం ఏదులాబాద్ గ్రామంలో వేంచేసిన శ్రీ దక్షిణీ సత్యధామ సమేత వేణుగోపాలస్వామి అలయంలో ఈ నెల 9 నుండి 14 వరకు కళ్యాణ రథోత్సవం జరుగుతుందని ధర్మకర్త శ్రీ అందారిపేట శేషాచార్యులు, వారి సహోదరులు ప్రకటన ద్వారా తెలియజేశారు. 9 సాయంకాలం స్వస్తి వచనాది ద్రావిడవేద పారాయణాదులతో ప్రారంభం అయి 14న తొలిక్కి సేవ, చక్రవరి సేవలతో ఈ ఉత్సవాలు ముగుస్తాయి. ఉత్సవదినాలలో రోజూ సాయంకాలం 4 గంటల నుండి హరికథా కాలక్షేపాలు నడుస్తాయి.

'దేశం' నాయకులపై ప్రధానికి రాష్ట్ర గవర్నర్ పిర్యాదు?

హైదరాబాద్, ఫిబ్రవరి 5: తెలుగు దేశం పార్టీ నాయకులు తనమీద లేని పోని నీచపనిందలు చేస్తున్నారని గవర్నర్ కుముద్‌బెన్ జోషి ప్రధాన మంత్రికి పిర్యాదు చేసినట్లు తెలిసింది.

గవర్నర్ మొన్న ఢిల్లీ వెళ్ళినప్పుడు ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీని కలుసుకొని, మండల ప్రజా పరిషత్తులపై సంప్రదించడంలో తనకు, తెలుగుదేశం పార్టీకి మధ్య తలెత్తిన వివాదాన్ని వివరించినట్లు తెలిసింది.

గవర్నర్ చెప్పినదంతా శ్రద్ధగా విన్న ప్రధాని అమెకు కొన్ని సంజాయిషీలు ఇచ్చినట్లు భోగట్టా.

"మంత్రిపదవి నుంచి శ్రీనివాసులు రెడ్డిని బర్తరఫ్ చేయాలి"

వరంగల్లు, ఫిబ్రవరి 5: రాష్ట్ర ప్రభుత్వ అధినేత గవర్నరు కుముద్‌బెన్ జోషిపై నీచమైన విమర్శలు చేసిన రెవెన్యూమంత్రి శ్రీనివాసులు రెడ్డిని వెంటనే మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని రాష్ట్ర కాంగ్రెసు కృష్ణా జిల్లా నమస్సద్యక్షుడు శ్రీ టి.పురుషోత్తమరావు డిమాండు చేశారు.

భోగినులను పెళ్ళిళ్ళు చేసి వదలకలు చేసారన్న ఆరోపణలకు సంబంధించినవ్యాఖ్యలు అదేస్థాయిలో చెప్పాలంటే, గవర్నరు పెళ్ళిళ్ళు చేయుంచి మంత్రుల ఇళ్ళలో వదలకలు ఏర్పాటుచేయాలని ఈ ప్రభుత్వం భావిస్తున్నదా అని ఆయన ప్రశ్నించారు.

మహిళ అయిన గవర్నరుపై వ్యక్తిగత ప్రచారం ఇలాగే కొనసాగితే తెలుగు అడపడుచులు సహేతుకంగా అమెను బలపరచడానికి ప్రచారాంశాలా ముందుకు వచ్చి అన్నను, తెలుగుదేశాన్ని అందులో ముంచి చేస్తారని శ్రీ పురుషోత్తమరావు హెచ్చరించారు.

ఒక గవర్నరుపై రాయి విసరడానికి మరో గవర్నరును ఉపయోగించుకోవడం తె.దే నాయకులకే చెల్లుతుందని, ఇరుకు ప్రదేశంలో మరో గవర్నరు శ్రీ ఖురానాకు మన గవర్నరు వసతి కల్పించలేక పోవడం, వసతి నిరాకరణ ఎలా అవుతుందో అర్థంకాని వ్యవహారమని, అయినా ఒకవేళ దాదపడినది ఖురానా అయితే దానికి శ్రీ శ్రీనివాసులురెడ్డి వత్తాసు దేనికని శ్రీ పురుషోత్తమరావు ప్రశ్నించారు. (కం)

గాంధీజీకి నివాళులు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 5: స్థానిక సాహిత్య సాంస్కృతిక సంస్థ ఎడ్జిక్యూటివ్ అధ్యక్షులుగా ఇళ్ళపల్లి ఎస్. ఎస్. ఆర్, గ్రంథాలయంలో దాదాపు మహాత్మాగాంధీ సంస్మరణ సభ జరిగింది. కార్య అధ్యక్షుడు శ్రీ బురాల విజయకుమార్ అధ్యక్షత వహించారు. స్వాతంత్ర్య యోధుడు శ్రీ ఎల్. శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లాలోని స్వాతంత్ర్య సమరయోధులు అమరవీరులు శ్రీ వి. లిలన్. రావు, శ్రీ పల్లెల్ల హనుమంతరావు తదితరులు సమరయోధులను సన్మానించారు (కం)

పడకల అసుపత్రికై విన్నతి

మహబూబ్‌నగరు జిల్లా ఏదవ నంబరు జాతీయ రహదారిపై గద్వాల కొత్తకోట మండలంలో పడకల అసుపత్రిఏర్పాటు చేయాలనికూడా శ్రీ మేడ్ సోనీ, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ దాంగౌడు కొత్తకోటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ రహదారిపై రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయి. ప్రమాదంలో గాయపడిన వారిని 14 కిలో మీటర్ల దూరంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించే వరకు, మార్గమధ్యంలోనే మరణిస్తారని అన్నారు.

మున్యానాయక్ ఇంటిముందు ప్రదర్శన జరుపుతున్న మేడ్‌పల్లి గ్రామస్థులు.

రాళ్ళు పగులగొట్టటంలో బాలిక మృతి

హైదరాబాద్, ఫిబ్రవరి 5: రంగా కార్యక్రమంలో బుధవారం ఒక బాలిక రెడ్డి జిల్లా ఉప్పల్ మండలంలోని పరణీంచిన ఉదంతంపై మూడు మేడిపల్లి గ్రామంలో రాళ్ళనుప్రేల్చే రోజుల్లో విచారణ జరిపిస్తామని దుమ్యమంత్రి హామీ ఇచ్చినట్లు భారతీయ జనతా యువమోర్చ కార్యవర్గసభ్యుడు శ్రీ ధర్మారెడ్డి తెలియజేశారు.

ఈ దుర్ఘటనపై విచారణ మూడు రోజుల్లో పూర్తి చేయించి దవిపోయిన బాలిక తల్లిదండ్రులకు నష్టపరిహారం చెల్లించే విషయం నిర్ణయిస్తామనీ, ఆ గ్రామంలో మెసర్స్ రెడ్డి లాండ్ రెడ్డి కంపెనీచే రాళ్ళను కొట్టేటపనిని నిలుపు చేయించేందుకు అదేశాలు యిస్తామని దుమ్యమంత్రి హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

డి.జె.పి. నగరశాఖ అధ్యక్షుడు, శాసన సభ్యుడు శ్రీ బద్దం బాల్‌రెడ్డి, కార్పొరేటర్లు సర్వశ్రీ వై. కృష్ణ, సుధీర్‌దేవయ్య, కె. లక్ష్మణ్, వెంకట రమణి, శ్రీమతి విజయకుమారి, రంగారెడ్డి జిల్లా డి.జె.పి. అధ్యక్షుడు శ్రీ జి. రామచంద్రారెడ్డి, యువమోర్చ రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ జి. కిషన్‌రెడ్డి, యువమోర్చ నాయకుడు డాక్టర్ పగ వంతరావులతో కలిసి శ్రీ ధర్మారెడ్డి దుమ్యమంత్రినికలుసుకొని మేడ్‌పల్లిలో జరిగిన దుర్ఘటనను వివరించారు. ఆగ్రామంలోని క్రషింగ్‌పనులను మానివేయాలని వారు కోరారు.

ఇది ఇలా ఉండగా, మేడ్చల్ శాసన సభ్యుడు శ్రీ కె. సురేందర్‌రెడ్డి మరో ప్రకటన చేస్తూ, మేడ్‌పల్లి గ్రామంలో జరిగిన డ్రిల్లింగ్‌లో అరేళ్ళ పని పాప భయి తగిలి దుర్మరణం పాలైనదనీ, అందువల్ల ఆ గ్రామంలో క్రషర్ వినియోగానికి ప్రభుత్వం ఇచ్చిన కొలను రద్దు చేయాలని మైనింగ్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

ఢిల్లీ జర్నలిస్టుల పర్యటనను గోప్యంగా వుంచిన అధికారులు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 5 కడపు 'పరిస్థితి' అకలి చావులు, సహాయ కార్యక్రమాలు అమలు గురించి వాస్తవాలను సేకరించడానికి జిల్లాలో పర్యటించిన ఢిల్లీ జర్నలిస్టుల బృంద సభ్యులు జిల్లా జర్నలిస్టులను కలుసుకోకుండా చేయడంలో అధికారులు కృతకృత్యులయ్యారు. అకలి చావులు, సహాయ కార్యక్రమాలు అమలులో వైఫల్యం వంటి వార్తలు జాతీయ స్థాయి పత్రికలలో ప్రచురితమైతే తెలుగుదేశం ప్రభుత్వానికి దేశవ్యాప్తంగా చెడుపేరు వస్తుందనే తలంపుతో ఢిల్లీ జర్నలిస్టులు పర్యటన వివరాలు జిల్లా జర్నలిస్టులకు తెలియకుండా గుంభనంగా వుంచారు.

ఢిల్లీ నుంచి జిల్లాకు వచ్చి వెళ్ళిన బృందంలో శ్రీయుతులు కుట్టి, ఓం ప్రకాశ్, ఎస్.ఎన్. భట్టి, రామకృష్ణ, అటబక్కుమార్, లక్ష్మీపతి, స్లాంట్లిలు వున్నారు, జిల్లా అధికారులు వీరికి ఆయా ప్రాంతాలలో జరుగుతున్న ప్రజాశక్తి కార్యక్రమాలను చూపించారు, కార్యక్రమాలు చక్కగా సాగుతున్న బారాం ప్రాంతాలు కుడివైపున కాలువ పని, ఘజర ప్రాంతాలకే అధికారులు వారి పర్యటనను పరిమితం చేశారని వినికిడి పర్యటన ముగింపు దశలో స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో అధికారులు వారికి కడుపు నిండా పని సమీక్షించి వివరించారని, అకలిచావుల గురించి అడిగిన జర్నలిస్టులకు జిల్లా కలెక్టరు అవివృద్ధాప్య, వ్యాధి సంబంధ మరణాలని చెప్పినట్టు తెలిసింది.

జిల్లా కలెక్టరు ఆ దేశానుసారం జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఢిల్లీ జర్నలిస్టులు జిల్లా జర్నలిస్టులను కలుసుకోకుండా చేయడంలో కృత కృత్యులయ్యారని యిక్కడ కలుగురూ చెప్పుకుంటున్నారు' జిల్లా జర్నలిస్టులలో వారు కలిస్తే అకలి చావులు క్రమ శక్తి పథకం వైఫల్యం వంటి వివరాలు వారికి తెలుస్తాయి, మందం ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ వివరాలు ఆంధ్రీయ స్థాయి పత్రికలలో ప్రచురితమైతే తెలుగుదేశం ప్రభుత్వ విజయావకాశాలు సన్నగిల్లుతాయి. ఈ దృష్ట్యా ఢిల్లీ జర్నలిస్టుల బృందం పర్యటన వివరాలు జిల్లా విలేకరులకు అందకుండా అధికారులు జాగ్రత్త పడ్డారు.

తె. దే. నిరంకుశ పోకడ

కల్వకుర్తి నియోజకవర్గంలోని జయప్రకాశ్ తాండా, చల్లంపల్లి గ్రామాల ఇళ్ళ కాలనీల నిర్మాణ పనుల కార్యక్రమంలో తనను పిలవలేదని ఈ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యేలను శ్రీ చిత్తరంజన్ దాస్ చెప్పారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రజాప్రతినిధి కాదా అని ఆయన ప్రశ్నించారు

ఇద్దరు మంత్రులు హాజరయ్యే ఆ కార్యక్రమం గురించి స్థానిక అధికారులు కూడా తనకు తెలుపలేదని శ్రీ చిత్తరంజన్‌దాస్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను చిన్న చూపు చూడటంతో పాటు అధికారులను తనకు దూరం చేస్తోందని విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వం నిరంకుశ పోకడకు యిది తార్కాణ మన్నారు. (కం)

నిరుద్యోగుల్ని పెంచే విద్యావిధానం

మిర్యాలగూడెం, ఫిబ్రవరి 5: కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన విద్యావిధానం నిరక్షరాస్యులను, నిరుద్యోగులను పెంచుతుందని భారత విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ అబ్దుల్ ఖాదర్ స్థానిక జ్యూనియర్ కాలేజీ, హైస్కూళ్ల విద్యార్థి సంఘాల ప్రారంభోత్సవ సభలో అన్నారు. కేంద్ర నూతన విద్యావిధానాన్ని ప్రతిఘటించాలని ఆయన కోరారు. రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉన్నత విద్యాపరిషత్‌కు విద్యార్థులు నిరసన తెలిపి దానిరద్దుకు ప్రభుత్వంపై వత్తిడి తేవాలన్నారు. విద్యాభ్యాసం చేస్తూనే సామాజిక న్యాయం కోసం పోరాడాలని ఆయన విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

స్థానిక చైతన్య కాలేజీ ప్రిన్సిపల్ శ్రీ పీనుబ్బారావు అధ్యక్షత వహించారు. జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ రామచంద్ర రావు నూతన కార్యనిర్వాహక సభ్యులతో ప్రమాణం చేయించారు. విద్యాసమితి అధ్యక్షుడు శ్రీ బె. అదినారాయణ గుప్త, విద్యార్థి సంఘాధ్యక్షుడు శ్రీ మట్టయ్య మాట్లాడారు.

నూతన కార్యవర్గం

సిద్దిపేట, ఫిబ్రవరి 5: సిద్దిపేట డివిజన్ పరిధి సంపర్క శాఖ సంఘం సమావేశం ఎన్నికలు జరిగాయి. చైర్మన్‌గా శ్రీ ఏ. వెంకటరెడ్డి, వైస్ చైర్మన్‌గా శ్రీయుతులు మహ్మద్ ఇబ్రహీం, ఎ. బాలరాజు, కె. నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా శ్రీ సయ్యద్ ఇబ్రాహీం, సహాయ కార్యదర్శులుగా శ్రీ ఎ. సిద్దిరాములు, శ్రీ భాషా పటేల్, హుస్సేన్, అర్గనైజింగ్ కార్యదర్శులుగా శ్రీ ఆర్ ఆర్. వర్మ శ్రీ ఎ. ఉప్పయ్య శ్రీ మహమ్మద్ యూసుద్దిన్‌కోశాధికారులు శ్రీ లక్ష్మీనారాయణ, శ్రీ వెంకటరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు ఎం. ఎ. రషీద్, యస్. ఎ. రహీం యం. ఎ. నలీం, సయ్యద్ మొయినొద్దిన్, ఆర్. నర్సింహారెడ్డి, కె. రాజమల్లయ్య, మహ్మద్ దుల్జార్, బి. రాములు ఎన్నికైనారు. (కం)

సభలు—సమావేశాలు

సాయంకాలం 3.30 కి గోషామహల్‌లో శివకుమార్‌లాల్ పోలీస్టేడియం రాష్ట్ర పోలీసు 'మీట' ముగింపు సమావేశం.

సంస్థలు—ఎన్నికలు

సిద్దిపేట డివిజన్ మిడిదొడ్డి మండలం జప్తింగారెడ్డి పల్లి గ్రామం నేతాజీ యూత్‌క్లబ్ కార్యవర్గం:అధ్యక్షుడు : జి సుధాకర్‌రెడ్డి ఉపాధ్యక్షుడు : సి.హెచ్. తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి : కె. సత్యనారాయణరెడ్డి, సంయుక్త కార్యదర్శి : జి, తిరుపతిరెడ్డి,కోశాధికారి : జి నర్సింహారెడ్డి, క్రీడాకార్యదర్శి : జి. భూపాల్‌రెడ్డి,సాంస్కృతిక కార్యదర్శి : జి. దేవాయిరెడ్డి.

మండల అమ్మకందార్ల రిజిస్ట్రేషన్

హైదరాబాద్, ఫిబ్రవరి, 5: రాష్ట్రంలోని మండల కాణదాధికారుల (పార్మసిస్ట్స్) తమ సర్టిఫికేట్లను వచ్చే మార్చి 31వ తేదీలోపల అంధ్రప్రదేశ్ పార్మసిస్ట్స్ రిజిస్ట్రార్‌కార్యాలయానికి పునరుద్ధరించు (రెన్యూ) కోవాలని డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టరు తెలిపారు. ఏజెండ. 3 మరియు ఆర్థికాధ్యాలు వంపాలి. లేదంటే వారు మండల అమ్మకానికి అర్హులు కాదు. వారు రిజిస్టర్డుకూడా.

హెూసూరులో 8న,పత్తికొండలో 18నరథోత్సవాలు

పత్తికొండ, ఫిబ్రవరి 5: పత్తికొండ తాలూకా హెూసూరు శ్రీ భద్రకాళీ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవ కార్యక్రమాలు ఈనెల 4 నుండి 10 వరకు జరుగుతాయని ఆలయ ధర్మకర్త శ్రీ వేణుగోపాలాచారి చెప్పారు 8వ తేదీన స్వామి కళ్యాణోత్సవం సాయంత్రం రథోత్సవం జరుగును. 9న బ్రహ్మోత్సవం 10న వసంతోత్సవం జరుగునుందని శ్రీ చారి తెలిపారు.

ప్రత్తికొండ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి బ్రహ్మోత్సవ కార్యక్రమాలు ఈనెల 16నుండి 21వరకు జరుగుతాయని ఆలయ కమిటీ ఒక ప్రకటనలో పేర్కొంది. 18వ తేదీన సాయంత్రం రథోత్సవం 21నవసంతోత్సవంజరుగునని తెలిపింది.

జూదరులకు జరిమాన

తొన్నగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఉప్పర్లపల్లెలో పేకాట ఆడుతున్న 11 మందిని పోలీసులు అరెస్టు చేసి వారి వద్దనుండి రూ. 1800 స్వాధీనం చేసుకొని కోర్టుకు హాజరుపరచగా ఒక్కొక్కరికి రూ. 200 చొప్పున మెజిస్ట్రేట్ శ్రీ ఎ. పుల్లయ్య జరిమానా విధించారు. పత్తికొండలో ఏడుగురు పేకాటగాళ్లను అరెస్టు చేయగా వీరికి ఒక్కొక్కరికి రూ. 100 చొప్పున మెజిస్ట్రేట్ జరిమానావిధించారు.

బిల్లేకల్లు ఘర్షణలో 35 మంది అరెస్టు

దేవకొండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బిల్లేకల్లు గ్రామంలో గత నెల 15న ఇరువర్గాల ఘర్షణ పరితంగా పోలీసులు గాలింపుకు కాల్పులు జరిపిన సంఘటనలో పోలీసులు ఇరు వర్గాలకు చెందిన 35 మందిని జనవరి 28న అరెస్టుచేసి కోర్టుకు హాజరుపరచగా స్థానిక మున్సిఫ్ మెజిస్ట్రేట్ శ్రీ ఎ. పుల్లయ్య ఒక్కొక్కరికి రూ. 100 చొప్పున జరిమానా విధించారు.

విద్యార్థి సమాఖ్య ప్రదర్శన

భారత విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జనవరి 31న పత్తికొండలో హైస్కూలు హాస్టల్ విద్యార్థులు దాదాపు 150 మంది ప్రదర్శన జరిపారు. విద్యార్థుల స్టైపండు పెంచ పెంచ నుండి 150 రూపాయలకు పెంచాలనీ, అప్లయి చేసిన వారందరికీ స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలనీ, కాస్మెటిక్ చార్జీలు పెంచాలనీ, ప్రతి ఏటా క్రొత్త దుప్పట్లు పెట్టెలను ఇవ్వాలని నినాదాలు చేస్తూ ఉత్సాహంగా వెళ్ళి స్థానిక ఎం. ఆర్. ఓ. కార్యాలయం ఎదుట ప్రదర్శన జరిపి ఒక వినతి పత్రాన్ని మండల రెవెన్యూ అధికారికి సమర్పించారు.

ప్రదర్శనకు సమాఖ్య నాయకులు సి. వెంకటేశ్వర్లు ఎస్, మల్లికార్జున నాయకత్వం వహించారు.

సహకారరంగ కార్మికులకు తాత్కాలిక సహాయం

హైదరాబాద్, ఫిబ్రవరి 4: పెంచిన 5 రూపాయల తాత్కాలిక సహాయం సహకారరంగ కార్మికులందరికీ వర్తింపచేస్తామని ప్రభుత్వం వాగ్దానం చేసినట్లు ఆంధ్రప్రదేశ్ పంచదార కార్మికుల సమన్వయ సంఘ కన్వీనర్ శ్రీ వి. శ్రీహరి తెలియజేశారు.

పంచదార కార్మికుల సమన్వయ సంఘం కొన్ని కోర్కెలను ముఖ్యమంత్రికి సమర్పించగా, వారి కోర్కెలను ప్రభుత్వం సానుభూతితో పరిశీలిస్తామని ఈ విషయాన్ని కార్మిక మంత్రి పరిశీలిస్తారని, చెప్పినట్లు శ్రీ శ్రీహరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పంచదార పరిశ్రమలు డెంటిన యాజమాన్యాలు, కార్మిక సంఘాల సంయుక్త సమావేశం ఈనెల 18న జరుపుతామని కార్మిక మంత్రి చెప్పినట్లు ఆయన తెలిపారు.

నిర్మల్ బంద్

నిర్మల్, ఫిబ్రవరి 5: గత రెండేళ్ళుగా బకాయిలోవున్న కార్మికుల కర్మాగారాన్ని మూసివేయాలనే ప్రభుత్వ నిర్ణయానికి వి.జె.పి అనుబంధ కార్మిక సంఘం నిర్మల్ బంద్‌ను నిర్వహించింది.

ఈ మూసివేత నిర్ణయంవల్ల కొన్ని వేలమంది కార్మికులు ఉపాధి కోల్పోతారని కనుక వెంటనే కాగితనగర్‌లోని గ్లాసుల్రా కర్మాగారాన్ని తెరవాలని పిలుపు డిమాండ్ చేశారు.

ఈ రహస్యంలోని రహస్యం ఏమిటి?

హైదరాబాదు, ఫిబ్రవరి 5: మండలాలకు, జిల్లాపరిషత్తులకు రిజర్వేషన్లకు గురించి కలెక్టర్లు రాష్ట్ర ప్రభుత్వపు అధికార ప్రకటనలు విడుదల చేయడానికి చివరిలేదేలు విషయం పంచాయితీరాజ్ కమీషనరు తమ ప్రకటనలో పేర్కొనలేదని ఏ.సి.సి. కార్యదర్శి శ్రీ ఎం.వి.కృష్ణారావు తెలిపారు. నిబంధన నెం.4— ఉపనిబంధన 5 (ఎ) ప్రకారం అధికార ప్రకటన వెలువడిన 10రోజులలోగా నామినేషన్లు దాఖలు కావలసి వుందని పేర్కొన్నారు. ఈ పద్ధతి పాటిస్తే కలెక్టర్లు ప్రభుత్వము రిజర్వేషన్లు గురించి ప్రకటించవచ్చని సూచించారు.

ప్రతిపక్షాలు తమ అభ్యర్థులను ఖరారు చేసేందుకు చాలినంత వ్యవధి వుండదు. తె. దే. పార్టీకి మాత్రం ముందుగానే తెలుస్తాయి. పార్టీకి తెలియని రహస్యాలు వుండవు. ఈవిధానం తె.దే పార్టీకి లాభదాయకం. ప్రభుత్వం యిలా వివక్షత చూపడం సరైనదేనా కాదు. ఇది చదకడాడు ఎత్తుగడలు. రిజర్వేషన్లు ముందుగా చెప్పితే జరిగేనష్టం ఏముంటుంది? రిజర్వేషన్ల ప్రకటనలు నోటిఫికేషన్ ప్రచురణలో ముడి పెట్టడం ఎందుకు?

మండల, పరిషత్ ఎన్నికలు మార్చి 11, 13 తేదీలలో జరుగవచ్చు. పార్లమెంటుకు అసెంబ్లీకి ఎన్నికలు మన రాష్ట్రంలో ఒకేరోజులో పూర్తవుతుండగా మండల ఎన్నికలకు రెండు రోజులెందుకో బోధపడదు. చేరే కారణం ఏదయినా వుండవచ్చునని తోస్తున్నది. బోగస్‌వోట్లు పోల్ చేయించడానికి తె.దే. తనదన్న అంగబలాన్ని అంతా వాడుకోవాలని,ఎన్నికలలోరిగ్గింగ్ చేయాలని పథకాలు వేస్తున్నట్లు అనుమానం కలుగుతోంది.

మండల ఎన్నికలకు పురపాలక ఎన్నికలకు మధ్య 7 రోజుల వ్యవధి వున్నందున మండల ఎన్నికల పరిణామ ప్రభావం కనుపిస్తుంది. కనుక మండల పురపాలక పరిషత్ ఎన్నికలన్నీ ఒకే రోజు జరిపించాలి.

రవీంద్ర భారతిలో

రోజూ సా॥ 6-30 గం॥కు

6-2-87 శుక్రవారం

శ్రీరామభక్త హనుమాన్

(పౌరాణిక నాటకం)

(కళారాజ్యం)

అందరూ ఆహ్వానితులు

తెలుగు సమాచారం

ఆర్.వి./7/87

కమీషనర్

సాంస్కృతిక వ్యవహారాలశాఖ

కర్నూలు స్టేడియంలో రింగ్‌రోడ్ కోడుకు ప్రారంభోత్సవం చేస్తున్న శ్రీ కె. ఇ. ప్రభాకర్. చిత్రంలో శ్రీ నంద్యా, శ్రీ ప్రభాకరరెడ్డి తదితరులు వున్నారు.

హైదరాబాద్ భారతీయ విద్యా భవన్ పబ్లిక్‌స్కూలు వార్షికోత్సవసభలో పాఠశాల కృషిని అభినందిస్తూ ప్రసంగిస్తున్న విద్యామంత్రి శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు.

తణుకువద్ద సమగ్ర కొబ్బరి పరిశ్రమ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 5: దేశంలోనే మొదటి సారిగా కొబ్బరికాయలో వివిధ ఉత్పత్తులను తయారు చేసేందుకు తణుకు వద్ద సమగ్ర కొబ్బరి పరిశ్రమల సముదాయాన్ని ఏర్పాటు చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

నీలిడన్ సాంకేతిక పరిజ్ఞానంతో రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీస్ సంస్థ ఆధ్వర్యంలో ఈ పరిశ్రమ ఏర్పాటవుతుంది. సంస్థ అధ్యక్షుడు డాక్టర్ టి. వెంకటస్వామి మంగళవారం విలేకరులకు ఈ విషయం తెలియజేశారు. కొబ్బరికాయ నుంచి వివిధ ఉత్పత్తులను కార్బన్, నూనె క్రీమును తయారుచేసేందుకు తంపెట్టారని ప్రారంభించినదిగిన. 3కోట్ల రూపాయలతో ప్రారంభించి 30 కోట్ల వ్యయంతో విస్తరిస్తారని అయన చెప్పారు.

కొబ్బరి పరిశ్రమ సముదాయంలో పాటు ఒంగోలు జిల్లా చీరాలలో కాటన్ సీడ్స్ ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్ కర్మాగారం తూర్పుగోదావరి జిల్లాలో హర్ట్ ఆయిల్ యూనిట్ స్థాపనలోనూ దాగస్వామ్యానికి సంస్థ లంగీకరించిందని తెలిపారు.

మండలాలలో సేవా కేంద్రాలు

రైతులకు లాభపడేందుకు సంస్థ తూర్పు, పశ్చిమ గోదావరిజిల్లాలో 128 అగ్రో సేవా కేంద్రాలను ప్రారంభించిందనివాటికి దాగా ఆదరణ లభిస్తున్నదని తెలిపారు. గత డిసెంబర్ లోనూ ఈ సంవత్సరం జనవరిలోనూ కలిసి సంస్థ 80 లక్షం రూపాయల లాభాల ఆర్జించిందని చెప్పారు.

రాయలసీమ, తెలంగాణాలో కూడా ఈ కేంద్రాలను ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి గ్రాంటు కోసం పథకం పంపామని అందుకు అనుమతించగానే దశలవారీగా రాష్ట్రంలోని అన్ని మండలాలలో ఏర్పాటు చేస్తామని తెలిపారు.

రైతులకు సకాలంలో ఎరువులు క్రిమి సంహారక మందులు, ప్రాక్టర్లు, పనరలా చేస్తారని చెప్పారు. కల్తీలేని ఎరువులు మందులు సరఫరా చేయడం పల్లె వైద్యులను ఎంతో రోప్పుపగలుగుతున్నామని, తీర్పకిచ్చే కమిటీ మొత్తాన్ని కూడా వైద్యులే అందిస్తున్నామని ఇటుంటి సమీక్షా కార్యక్రమం గతంలో ఎన్నడూ లేదని తెలిపారు.

కృష్ణా, గుంటూరు జిల్లాలలో కూడా త్వరలో ఈ కేంద్రాలను ప్రారంభించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని శ్రీ వెంకటస్వామి ప్రకటించారు.

సంస్థ తయారు చేస్తున్న లస్సా పానీయం గురించి ప్రస్తావిస్తూ ఈ పానీయానికి సంబంధించి అన్ని జిల్లా కేంద్రాలలోనూ బ్రాండింగ్ యూనిట్లను ప్రారంభించాలని యోచిస్తున్నామని చెప్పారు. కార్బొనేషన్‌కు ప్రస్తుతం ఏడు తుమ్మడి పరిశ్రమలలో భాగస్వామ్యం ఉందని, ఇవేవి లనుకున్నట్లుగా పనిచేయక పోవడం లేదని పనితీరును మెరుగుపరచడానికి ఒక సబ్ కమిటీని నియమించామని తెలిపారు.

మేడ్‌ఫర్ ఈచ్ అదర్

హైదరాబాద్, ఫిబ్రవరి 5: బ్రిస్టల్ సిగరెట్ వారు నిర్వహించిన "మేడ్‌ఫర్ ఈచ్ అదర్" కార్యక్రమంలో ఉత్తమ జంటగా శ్రీమతి సరితా శ్రీ అవినీందర్ సింగ్ ఎన్నికయ్యారు. డివిడి శ్రీనివాస్ పద్మాన బహుమతి ప్రదానం చేశారు. కనువిందుగా జరిగిన "మేడ్‌ఫర్ ఈచ్ అదర్" కార్యక్రమాన్ని ఇండియన్ టుడాకో కంపెనీ, హైదరాబాద్ కాఫీ హౌజ్ శ్రీ చిత్తరంజన్ నిర్వహించారు. ఈ పంపర్యంగా మదర్ తెరేసా మిషనరీస్ అఫ్ ఛారిటీ అర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు శ్రీమతి ఎస్. సత్యవాణి ఇండియన్ టుడాకో కంపెనీ డైరెక్టర్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీ నారాయణన్ ఇరవైమంది పేదలకు రూపాయం చెక్కులు పంపిణీ అందించారు.

భారత్ ఎల్లకాలం పేద దేశంగానే ఉండిపోతుందా?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 5: "ఎల్లకాలం పేద దేశంగా ఉండిపోవడానికే ఈ దేశంలో గట్టి కృషి జరుగుతున్నది. ఈ మాటలు అన్నది ఎవరో సామాన్యుడు కాదు. పట్టం గడుపుకోడానికి ఊకదంపుడు ఉపన్యాసాలు దంచే రాజకీయ నాయకుడు అసలే కాదు. శాస్త్ర సాంకేతిక రంగాల పరిశోధనలో తలమునకలైన ప్రొఫెసర్ రహ్మాన్ స్వయంగా ఈ అభిప్రాయం వెలిబుచ్చడం గమనార్హం.

దేశాభివృద్ధికి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి అనే విషయంపై ఆదివారం హైదరాబాదు సంస్థ ఏర్పాటు చేసిన సదస్సులో పాల్గొనేందుకు ఇక్కడకు వచ్చిన ప్రొఫెసర్ రహ్మాన్ దేశంలో శాస్త్ర సాంకేతిక రంగాల లీడతెన్నుం పట్ల ఎంతో ఆవేదన ప్రకటించారు.

జాతీయ శాస్త్రసాంకేతిక అభివృద్ధి అధ్యయనాల సంస్థ డైరెక్టరుగా పని చేసిన శ్రీ రహ్మాన్, స్వర్గీయ ప్రధాని శ్రీమతిగాంధీతో ఈ అభిప్రాయాన్ని ఈ స్వయంగా తాము వెలిబుచ్చామని విలేకరులకు తెలిపారు. అధునిక శాస్త్రసాంకేతిక విజ్ఞానం పలితాలు దేశంలో పేద ప్రజలకు సమాన హక్కులను, కనీస సౌకర్యాలను, సామాజిక న్యాయాన్ని కలిగించలేక పోయామని, కేవలం సంపన్న వర్గాలవారే ప్రయోజనం పొందగలిగారని అయన పేర్కొన్నారు.

మధ్యయుగాలలో, అతర్వాత కొంతలో దేశంలో పెంపొందిన స్వదేశీ శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని అణచింపు చేసుకున్నవారికి. స్వాతంత్ర్యానంతరం దేశంలోకి చొచ్చుకొని వచ్చిన ఆధునిక విజ్ఞానం వంటబట్టించుకున్న వారికి సమస్వయంలేకుండా పోయిందని అయన చెప్పారు. పరిశ్రమలు శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధి అంతా యూరప్ దేశాలు సాధించిపెట్టిందని మనమే శాస్త్రవేత్తలు దేశంలో ఎక్కువపు పన్నారని అన్నారు. నిజానికి శాస్త్ర సాంకేతిక రంగాలలో మనదేశం ప్రాచీనకాలంలో సాధించిన ప్రగతి అంతా అంగ్లేయులు వచ్చి ఇంగ్లీషును అధికార భాషగా రుద్దడంతో కనుమరుగైపోయిందన్నారు.

దేశంలోకి విదేశీ పరిజ్ఞానాన్ని యూరపు దేశాలనుంచి దిగుమతి చేసుకుంటున్నారని, ఆ పరిజ్ఞానాన్ని స్వదేశీ అవసరాలకు అనుగుణంగా వాడుకునేందుకు వీలుగా పరిశోధనపై అగలు పెట్టవలసి పెట్టడం లేదని అయన విమర్శించారు. అధునీకరణ అంటే సాంకేతిక పరిజ్ఞానం దిగుమతి చేసుకోవడం కాదని, నిజానికి మనం దిగుమతి చేసుకుంటున్న పరిజ్ఞానం కాలాగా అభివృద్ధి చేసింది కానే కాదని, ప్రాచ్యాత్య దేశాలు వాడి వదిలివేసిన పరిజ్ఞానాన్ని మాత్రమే దిగుమతి చేసుకుంటున్నారని చెప్పారు.

అలో మొబైల్ పరిజ్ఞానం దిగుమతికి సంబంధించిదేశీయ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు కృషిజరగలేదని, పలితంగా అనుబంధ పరిశ్రమలు అభివృద్ధి చెందకుండా విడిగా లకు సైతం విదేశీ కలపేసిలపై అధారపడడం వల్ల కినిమయ చక్రవుల ధరలు పెరుగుతున్నాయని శ్రీ రహ్మాన్ వివరించారు.

విదేశాలలో గట్టిగా ఉండే నేలను సాగు చేయడానికి ఎక్కువ ఇందనం అవసరమయ్యే ట్రాక్టర్‌ను రూపొందించగా దానిని దేశంలోకి దిగుమతి చేసుకుంటే రైతులు నిరాకరించారని స్వదేశీ అవసరాలకు అనుగుణంగా రూపొందించుకున్న స్వరాజ్ ట్రాక్టర్‌ను మంచి ఆదరణ లభించిందని తెలిపారు.

దేశంలోకి విదేశీ పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకొనే పరిశ్రమలు కాగాని, వాణిజ్యకాలుగాని, శాస్త్రవేత్తలను అసలు సంప్రదించడం లేదని అయన తెలిపారు. అయితే ఈ పరిస్థితికి బాధ్యత కేవలం ప్రభుత్వానిది కాదని మొత్తం వ్యవస్థనే ఇందుకు నిందించవలసి ఉంటుందని శ్రీ రహ్మాన్ అన్నారు.

జపాన్, చైనాదేశాలు విదేశీ పరిజ్ఞానాన్ని స్వదేశీ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధిచేసి మార్పులు చేర్పులుచేసి ఎంతో అభివృద్ధిచేశాయని అయన తెలిపారు. అయితే పనవాడు మాత్రం అధునిక శాస్త్ర సాంకేతిక విజ్ఞానం గ్రిటన్, అమెరికా తదితరదేశాలు గుత్త సొమ్ము అని ఇంకా భావిస్తూ పరిశోధనను పూర్తిగా విస్మరించారని అన్నారు.

గవర్నర్ వ్యవస్థను కాంగ్రెస్ హీనస్థితికిదిగజార్చింది

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 5: దీర్ఘకాలం కేంద్రంలో అధికారంలో గల కాంగ్రెస్ పార్టీ గవర్నర్ వ్యవస్థను తనస్వార్థ ప్రయోజనంకుపనియోగించుకొని హీనస్థితికి దిగజార్చిందని ప్రభుత్వరంగ సంస్థల అధ్యక్షులు ఏ. గ్గురు ఆరోపించారు.

ఆంధ్రప్రదేశ్ చాలా అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు శ్రీ ఎం. పద్మనాభం షెడ్యూలుకులాల ఆర్థిక సహాయసంస్థ అధ్యక్షుడు శ్రీ వి. రాజరత్నారావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు శ్రీ టి.వి. ఆర్. శాస్త్రి మంగళవారం ఒక సంయుక్త ప్రకటన చేస్తూ, ఒకప్పటి రాష్ట్ర గవర్నర్ శ్రీ రామ్ లాల్, జమ్మూకాశ్మీర్‌లో శ్రీ జగ్‌మోహన్, మహారాష్ట్రలో శ్రీ కోన ప్రభాకరరావు వంటి వారి చరిత్రలు తిరగవేస్తే ఈ విషయం విదితమవుతుందని అన్నారు.

గవర్నర్‌కు ఇవ్వబడిన అధికారాలను రాష్ట్ర ప్రయోజనంకు వినియోగించాలే తప్ప కేంద్రంలో అధికారంలోగల రాజకీయపార్టీ ప్రయోజనాలకు వినియోగించడం రాజ్యాంగాన్ని మేనని వారు వ్యాఖ్యానించారు. కింపపరచడమేనని వారు అన్నారు.

గవర్నర్ అధికారులు విశాలమైనవనీ రాజ్యాంగాన్ని జాలీయ సమైక్యత, సమగ్రతల పరిరక్షించే బాధ్యత గవర్నర్‌కు ఉన్నదని కాంగ్రెస్ నాయకుడు శ్రీ కె. కేశవరావు చెప్పడం రాజ్యాంగ సూత్రాలకు తప్పుడు భాష్యం చెప్పడమే అవుతుందని వారు అన్నారు.

జాతీయ సమైక్యత, సమగ్రతలను పరిరక్షించే బాధ్యత ప్రజాస్వామ్యయుతంగా ప్రజలచే ఎన్నుకోబడిన ప్రభుత్వాలపైనే ఉండాలనీ, కేంద్ర ప్రభుత్వంచే నియమింపబడిన గవర్నర్లపై కాదని వారు అన్నారు.

దక్షిణాఫ్రికాలో జాతివివక్షణ నిర్మూలనకుగట్టికృషి:తివారీసూచన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 5: కామన్వెల్త్‌కు పెద్ద సవాలుగా పరిణమించిన దక్షిణాఫ్రికా జాతి వివక్షతను అంతం చేసేందుకు మరింత పట్టుదలతో సమష్టిగా కార్యాలు గైకొనాలని విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ ఎన్. డి. తివారి సూచించారు.

కామన్వెల్త్ జర్నలిస్టులు అసోసియేషన్ సమావేశం ప్రారంభిస్తూ మన వాళ్ళ అలోచన సరళికి, కామన్వెల్త్‌కు యీ జాతి వివక్షత వంటి తీవ్రమైన సవాలు మరేదీ ఎదురవలేదనీ చెప్పారు. త్వరలో కాంతియత పద్ధతిలో యీ విధానానికి స్వస్తి చెప్పించడంలో ప్రత్యేకపయిన నైతిక బాధ్యత భారతపైకలదని స్పష్టంచేశారు.

నసాపూ అధినేతల సమావేశం నియమించిన ప్రముఖుల బృందం తీసుకున్న నిర్ణయం దృష్ట్యా దక్షిణాఫ్రికా వ్యవహారం సత్వరమే పరిష్కారం కావలసి వుందన్నారు. త్వరగా యీ సమస్య తేలనిపక్షంలో పూహించని రీతిలో రక్తపాతం సంభవమని అయన హెచ్చరించారు. ఈ పరిస్థితిని అందరం కలసి నివారించాలన్నారు.

కామన్వెల్త్ ప్రధాన కార్యదర్శి శ్రీరాంఫాల్ తమ సందేశంలోయీ అసోసియేషన్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. అన్ని విషయాలు క్షుణ్ణంగా తెలిసిన జర్నలిస్టులు స్వేచ్ఛగా వ్రాయగలరనీ, వారు జాగ్రేపరులుగా వుండమని పేర్కొన్నారు.

అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ డెరెక్ ఇంగ్రం స్వాగతం పలికారు. శ్రీతివారి జ్యోతి వెలిగించి సభాప్రారంభం చేశారు. ఈ మహాసభలు వారంరోజులు పాటు జరుగుతాయి. ఇవి రెండవ మహాసభలు. 22 దేశాల నుంచి ప్రతినిధులు, ప్రచారసాధనాల ప్రవీణులు పాల్గొంటున్నారు. ప్రచార సాధనాలు, అభివృద్ధి కృషిలో వాటి పాత్ర, పత్రికలపై వత్తిడులు, సభ్యత్వం గల దేశాలలో శిక్షణ, మున్నగు అంశాలపై వివరంగా పరిశీలన జరుగుతుంది.

ఏనుగు దంత వస్తువుల వ్యాపారంపై నిషేధం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5 . ఏనుగు దంతాలు, దంత వస్తువులు తయారీ, క్రయ విక్రయాలను కేంద్ర ప్రభుత్వం నిషేధించిందని అటవీ సంరక్షణశాఖ ప్రధాన వార్డెన్ శ్రీ ఆర్. పి. శర్మ లక్నోలో ప్రకటించారు. వన్యమృగాల సంరక్షణ సవరణ చట్టం 1986 నిబంధనం ప్రకారం దంత వస్తువుల వ్యాపారులు అందరూ తమవద్దగల నిల్వల వివరాలను 30 రోజులలోగా సంబంధిత అధికారులకు సమర్పించాలని అయన తెలిపారు.

మృదంగ విద్వాంసులు సుదర్శనాచార్యులు

అలియాబాద్ కాల్వగడ్డ హనుమాన్ దేవాలయంలో నివసిస్తున్న ప్రముఖ మృదంగ విద్వాంసులు శ్రీ సుదర్శనాచార్యులు (46), పంజగుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడుగా కొలువుచేస్తూ ఉదయం, సాయంకాలం మృదంగ విద్యను తన శిష్యులకు నేర్పిస్తుంటాడు. అచార్యుల వారి ఇంటి ఏ వస్తువు పొరపాటున క్రిందపడినా, 'కిటికి రెక్కగాలికి కొట్టుకున్నా' మృదంగ వాయిద్య శబ్దమే అలి ప్రమిస్తుంది

శ్రీసుదర్శనాచార్యుల వద్ద ప్రస్తుతం 300 మంది శిష్యరికం చేస్తున్నారు. అందరూ యానివర్సిటీ ప్రొఫెసర్లు ఉన్నారు. శిష్యులలో చాలామంది పలు బోర్డు మృదంగాన్ని వినిపించి ప్రేక్షకుల మన్ననలను పొందారు.

అమెరికా, కెనడా దేశాలలోను, మన దేశంలో ఢిల్లీ, అగ్రా, మైసూరు, మన రాష్ట్రంలోని మంగళ్, జడచర్ల ప్రాంతాలలో మృదంగం వినిపిస్తే అది సుదర్శనాచార్యుల శిష్యురిచే, అచార్యుల వారికి శిష్యురాండ్రు కూడా ఉన్నారు. 5 సంవత్సరాల చిరుత ప్రాయం నుంచి 50 సంవత్సరాల వయసుగల వారు కూడా శిష్యరికం చేస్తున్నారు. హైద్రాబాద్ ఆకాశవాణిలో మొగ్గదు శిష్యులకు 'బి' గ్రేడ్ పద్దు ఉంది. మృదంగం సర్టిఫికేట్ కోర్సును 6గురు పాసు చేసుకున్నారు. యువవాణికి 25గురు అబ్బాయిలు, అమ్మాయిలు అర్హత సంపాదించుకున్నారు.

మనూరుడు, రాజగోపాల్ రాజస్థాన్ మొదలయిన రాష్ట్రాలలో కచేరీలు ఇచ్చి అక్కడివారి ప్రశంసలు పొంది తండ్రి పేరు నిలబెట్టారు. సుదర్శనాచార్యులకు గతంలో దుక్కిణి అకాడమి వారు త్యాగరాయ గానసభలో సన్మానించారు. సత్యశ్రీ సూక్తలచిన సత్యనారాయణ, జయలక్ష్మి సంతానం, హెడ్ ఇ. గురు రాజాచారి, కొప్పుల సూర్యానారాయణ భాగవతార్, పప్పు సోమేశ్వరరావు వాల్పర్ట్‌రేడి (కాలిఫోర్నియా) సునర్జి పద్మనాభరావు ప్రముఖ విద్వాంసుల సభల్లో అచార్యులవారు సహకరించారు. హరికథ కాలక్షేపాలకు, నృత్యాలకు కూడా సహకరిస్తున్నారు.

మృదంగ విద్యా వ్యాప్తికి మీరు ఏమైనా విధానాలు తలపెట్టారా? ఏవిధంగా వ్యాప్తి చేయవచ్చు? అన్నప్రశ్నలకు అయన కొంతకాలం ప్రదాయ మృదంగ విద్యా ప్రచార మహోద్యమ సంస్థను స్థాపించనున్నట్లు దాని ద్వారా అనేక ప్రాంతాలకు ప్రచారం చేయాలనే సంకల్పం ఉన్నట్లు తెలిపారు. అదే విధంగా ప్రభుత్వం ఎక్కడైనా ఆశ్రమ పాఠశాల లాంటివి నెలకొల్పి అందు మృదంగ విద్యనేర్పడంలో అచార్యులు వారికి కుంటంతో పనిలేదు. అన్నివిధాలా వారు అయన శిష్యవర్గంలో వున్నారు.

1956 సంవత్సరం నుండి ప్రతి యేడు కాల్వగడ్డ హనుమాన్ దేవాలయంలో దసరా ఉత్సవాలు అతి వైభవంగా నిర్వహిస్తున్నానని అయన తెలుపుతూ ఈ సంవత్సరంగా పలు ప్రముఖ కళాకారులను అహ్వానించడం జరుగుతుందని, వారు తనశిష్యుల ప్రతిభా వైపుణ్యాలను లెంకించి ఆశీర్వదించి పోవుచున్నట్లు చెప్పారు.

శ్రీ సుదర్శనాచార్యులు చిన్నదనంలో శ్రీ పినపాల శ్రీరాములు వద్ద ప్రాథమిక మృదంగ విద్యనభ్యసించి, శ్రీహనా డి. రత్నమూర్తులుడి. వరదాచార్యుల ప్రోత్సాహం వల్ల 1964లో శ్రీ కోలంక వెంకటరాజు వద్ద హైదరాబాద్, రాంకోటి సంగీత కళాశాలలో మృదంగ డిప్లమా పొందారు.

(కం)

పెండ్లి ముందు తర్వాత

నరనరాల బలహీనత, తీవ్ర స్త్రీలనము, ఆతిశీఘ్ర స్కలనము, శుక్రకణాల లోపము, (వి.వి.) మధుమేహులకు ఉత్తమ చికిత్స చేయబడును

సంప్రదించండి –

ఆయుర్వేద వైద్య నిపుణుడు

డా. మల్లిక్, ఆర్.ఎం.పి., ఫోన్:63449

మోడరన్ డిస్పెన్సరీ

వెంకటేశ్ టాకీస్ దగ్గర, నారాయణగూడ, హైదరాబాదు.

సమయం –

ఉ. 10 నుండి 1 గం., సా. 5 నుండి 8 వరకు

సి. పి. డబ్ల్యు డి. హైదరాబాద్

టెండరు నోటీసు

ఈ క్రింద చూపిన పనిని చేయుటకై సెంట్రల్ పి.డబ్ల్యుడి. నమోదైన అర్హతగల కాంట్రాక్టర్లనుండి మరియు ఎం.ఇ.ఎస్, రాష్ట్ర పిడబ్ల్యుడి, మరియు రైల్వేలకు చెందిన సరియైన డాలికారీగల అంగీకరించదగిన మరియు అర్హతగల కాంట్రాక్టర్లు భారత రాష్ట్రపతి తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, హైదరాబాదు సెంట్రల్ డివిజన్ నం. II సెంట్రల్ పిడబ్ల్యుడి. హైదరాబాదు–500001 వారిచే అయితంగేటు సీలుచేసిన టెండర్లు 23–2–87 3 గం.ం వరకు కోరబడుతున్నవి.

క్రమ సంఖ్య	పని పేరు	టెండరు ఫారం రూ	అధరనా ధరీదు రూ	ధరావత్తు సొమ్ము ఖరీదు రూ	కాంపరిమితి
1)	బంజారాహిల్స్ హైదరాబాద్‌వద్ద జి.ఎస్.ఐ. నకు పంపుహౌస్ తోపాటు 5 నంబర్లు గొట్టపు బావులు ఏర్పాటు.	100 + ఎస్.టి.	275502	6888	2నెలలు

టెండరులు అదేరోజు మ. 3.30 గం.లకు తెరవబడును. ధరావత్తు సొమ్మును రిజర్వ్‌బాంక్ ఆఫ్ ఇండియా/స్టేట్‌బాంక్ ఆఫ్ ఇండియానందు డిపాజిట్ చేసి ఈ మీదట పొందిన చలానును టెండరుతో పాటు పంపవలెను. లేదా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హైదరాబాద్ సెంట్రల్ డివిజన్-II సెంట్రల్ పి.డబ్ల్యుడి. హైదరాబాదు వారి పేర్న రిజర్వ్‌బాంక్ ఆఫ్ ఇండియాచే గ్యారంటీ యివ్వబడిన ఏదేని షెడ్యూల్డు బ్యాంకులో డిపాజిట్ యట్ కాల్ రసీదు రూపంలో డిపాజిట్ చేయవచ్చును. ఆ సరళలు మరియు టెండర్ ఫారమును ఆఫీసు పనివేళలలో ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటును దానిలు పన్ని రూ. 100/+ అమ్మకం పన్ను (ఒక వంద రూపాయలు మరియు అమ్మకం పన్ను) (తిరిగి యివ్వబడదు) లను క్రింది సంతకం దారుని నుండి పొందవచ్చును.

సరియైన మరియు నాన్–సి.పి.డబ్ల్యు.డి. కాంట్రాక్టర్లు గత 5 ఏండ్ల కాలంలో ఒక్కొక్కటి రూ. 2 లక్షల విలువగల యిటువంటి స్థాయి పనులుచేసినవున్నట్లు తగిన అధికారులనుండి ధృవపర్చిన మాత్రమే టెండరు ఫారములు జారీ చేయబడును. పైన చెప్పిన పద్ధతి ప్రకారం, ధరావత్తు సొమ్ము చెల్లించని కాంట్రాక్టర్ల టెండర్లు వెంటనే తిరస్కరింపబడును.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

(ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమశాఖ)

స్టేట్ హెల్త్ ట్రాన్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్, సంజీవరెడ్డి నగర్, హైదరాబాద్

టెండరు నోటీసు

నం. 15701/Y4-C/85. తేది. 28-1-1987

స్టేట్ హెల్త్ ట్రాన్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్, సంజీవరెడ్డినగర్, హైదరాబాద్–500038 అవరణలో వున్న 1 నంబరు టాటా LPO 1210E/55, 5545 ఎం. ఎం. పీల్ బేస్ చాసిస్ పై మొత్తం అల్యూమినియం సింగిల్ డెక్ బస్ బాడీని నిర్మించుటకు 21 ఫిబ్రవరి 1987 నాడు మ. 3 గం.ల వరకు సీలుచేసిన టెండర్లు కోరబడుతున్నవి. టెండర్లు మీద "Construction of all Alluminium Single Deck Bus Body" అని స్పష్టంగా వ్రాసి, స్టేట్ హెల్త్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్, ఎస్.ఆర్. నగర్, హైదరాబాద్–38 వారి చిరునామాకు పంపవలెను. ఇవి అదేరోజు మ. 3.30 గం.లకు హాజరైన టెండరు దార్ల సమక్షంలో తెరవబడును.

విశేషమైన స్పెసిఫికేషన్లు మరియు టెండరు నిబంధనలను రూ. 80 (ముప్పది రూపాయలు మాత్రం) నకు యీ క్రింది హెడ్ ఆఫ్ అకౌంటు నకు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు నందుగాని, లేదా ప్రభుత్వ ఖజానా యందుగాని చెల్లించిపొందిన చలానాను దాఖలుపర్చి అసిస్టెంట్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ (పార్ట్స్) స్టేట్ హెల్త్ ట్రాన్స్‌పోర్ట్ అర్గనైజేషన్, ఎస్.ఆర్.నగర్ హైదరాబాద్–38 వారి నుండి 9 ఫిబ్రవరి 1987 నుండి ఆఫీసు పని వేళలలో (ఉ. 10.30 గం. నుండి మ. 1 గం, మరియు మ. 2 గం.ల నుండి సా. 4.30 గం.ల వరకు) పొందవచ్చును.

"082 P. H. Sanitation and Water Supply–040 other receipts – 05 – Other items – Sale of Tender specifications."

ఎట్టి పరిస్థితులలోను ఈ సొమ్ము తిరిగి యివ్వబడదు. ఏ కారణం తెలియజేయకుండా ఏదేని లేదా అన్ని టెండర్లను తిరస్కరించుటకు గాని, లేదా పాక్షికంగాగాని, తిరస్కరించుటకు లేదా వాయిదా వేయుటకు లేదా రద్దు పర్చుటకు స్టేట్ హెల్త్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్‌గాని, లేదా వారి అధికారి కొందిన అధికార్లు గాని అధికారం కల్గివున్నారు.

(సం) ఒ. ఏ. చిదా

స్టేట్ హెల్త్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్

తెలుగు సమాచారం R.O No. 281/Adl/C2/87

నాన్‌స్టాప్ బస్సుల్లో పాసులు పనికిరావు

హైదరాబాదు, ఫిబ్రవరి 5: ఎల్ బి నగర్ నుండి కొత్త పేట అర్టీసీ బస్సు వారు నాన్‌స్టాప్ బస్సులను నడుపుతున్నారు. శబాష్, కాని ఆ నాన్‌స్టాప్ బస్సుల్లో పాసులు చెల్లనటంతో అనేక మంది విద్యార్థులు నిరాశ చెందారు. ఈ పద్ధతి పాసులున్నా ప్రయోజనం లేదు. జనం లేకున్నా బస్ నడిపితే ప్రయోజనం. కండక్టర్ సరదాగా అటూ ఇటూ తిరుగుతాడు.

ఇప్పటికైనా ఆర్.టి.సి. అధికారులు నాన్‌స్టాప్ బస్సుల్లో కూడా పాసులు చెల్లుతాయని అదేశాలు జారీ చేయాలని విద్యార్థులు కోరుతున్నారు. (కం)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మెమో నెం 80

తేది. 16-1-87

5-ఎ నమూనా

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన సుమారు ఏకరకాల 0-12 గుంటలు ఒకదాని విస్తీర్ణముగల భూమి ప్రజాహిత కార్యములకు అంటే చింతలేపుం గ్రామములో గద్వాల నుండి ఉప్పెర గ్రామము వరకు కి. మీ. 0.00ం నుండి 12.50 వరకు ప్రస్తుత రోడ్‌ను వెడల్పు పరియు పటిష్ట చేయుటకు నిమిత్తం అవసరమైనవున్నది. భూసేకరణ చట్టంలోని 3, 7 విభాగముం క్రింది కలెక్టరు కర్తవ్యాలు నిర్వర్తించేందుకు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఏ. జె. ఏ. గద్వాలగారిని నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తము ఉత్తర్వును జారీచేయవలసినదిగా ఆదేశించడమైనది ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టములోని 6వ విభాగం క్రింద యింద్రమూలముగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టములోని 17 విభాగపు (1)వ (2)వ ఉపవిభాగం క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టంలోని 9వ విభాగపు (1) వ ఉపవిభాగములో తెలియజేసిన నోటీసును ప్రచురించిన తేదీ నుండి 15 రోజులు మునిన మీదట తక్షణమే ఆ భూమిని స్వాధీనం చేసుకోవలసిందని కూడా ఆదేశిస్తున్నారు. ఆ భూమి ప్లానును స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఏ. జె. ఏ. గద్వాలగారి కార్యాలయంలో ఉంచవలసియున్నది. దానిని కార్యాలయ పని వేళలలో ఏ సమయంలోనైనను తనిఖీ చేసుకోనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : మహబూబ్‌నగర్ మండలము : దరూర్ గ్రామము : చింతలేపుల

సర్వే నెం.	భూమియొక్క వివరము	అక్రమణదారుడు లేక భూమి యజమాని పేరు	తీసుకొనుచున్న విస్తీర్ణము ఎ. గు.	వివరములు
		పట్టాదార్లు		
256/2	మెట్ట	1) శ్రీ తాయన్న 2) పోంన్న 3) శ్రీమతి దర్రెమ్మ 4) శ్రీ యెల్లప్ప	0-12	ఒకదాని
		అక్రమణదార్లు		
		1) శ్రీమతి దారెమ్మ 2) శ్రీ సంబెన్న (3) శ్రీ మల్లప్ప 4) శ్రీ తాయన్న (5) శ్రీ పోంన్న		

(సం) ఓ. ప్రభాకరశాస్త్రి

ప్రభుత్వ సహాయ కార్యదర్శి.

ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.

తెలుగు సమాచారం : R.No. 305/Adl/C2/87

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

జి. ఓ. ఆర్. టి. నెం. 26 తేది. 16-1-87

నమూనా 2-ఎ

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన మహబూబ్‌నగర్ జిల్లా సంరంగము దరూర్ చింతలేపుం గ్రామంలోఉన్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే చింతలేపుం గ్రామములో గద్వాల నుండి ఉప్పెర గ్రామము వరకు కి. మీ. 0.00 నుండి 12.50 వరకు ప్రస్తుత రోడ్‌ను వెడల్పు మరియు పటిష్ట చేయుటకు నిమిత్తం అవసరమైనట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ధృవీకరించినందున 1923, భూసేకరణ (సవరణ చట్టం) 1923లో 38వ చట్టం ద్వారా సవరించిన విధంగా ఉండే 1894, భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు (1) వ ఉప విభాగంలోని నిబంధనం మేరకు ఆ విషయం గురించి అందుకు సంబంధించిన వారందరి ఎడల నిమిత్తం ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమయింది. ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు, చట్టంలోని 4వ విభాగపు (2)వ ఉపవిభాగము ద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు స్పెషల్ డిప్యూటీ కలెక్టరుకు అయన నిర్బంధికి పని వారికి ఇందుమూలముగా అధికారమిస్తున్నారు.

(బి) ఆ చట్టంలోని 17వ విభాగపు (4)వ ఉపవిభాగం క్రింద ఈ విషయంలో సత్వరమే వర్య తీసుకోవాల్సిన అవసరం వున్న దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ గవర్నరు చట్టంలోని 5-ఎ విభాగపు నిబంధనలు ఈ విషయానికి వర్తించవరాదని ఇందు మూలంగా ఆదే

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు: 1938-1972.

ఒరులయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్
(మహాభారతము)

అంతా వారి ఇష్టమేనా?

అయిదుగురు సిక్కు ప్రధాన అర్చకులు కలిసి ఒక "హుకుమ్ నామా"ని వెలువరించారు. అకాలీదళ్ చీలికలు అన్నీ కలిసిపోవాలని వారు ఒక శ్రీముఖాన్ని ప్రకటించారు. వివిధ చీలిక వర్గాల నాయకులు వెంటనే తమ రాజీనామాలు పంపాలని వారు ఆదేశించారు. వారి మాట విననివారు వెలి వెయ్యబడుతారని తెలుస్తోంది. అకాలీదళ్ ప్రభుత్వంయొక్క పరిపాలనలో పెత్తనం చేసే ఉద్దేశం తమకి లేదని అర్చకులు స్పష్టంగా వివరించారు. అకాలీదళ్ కేవలం ఒక రాజకీయ పక్షంకాదు, అది సిక్కు పంథ్‌కి చెందిన ఒక సంస్థ అని వారు అన్నారు. రాజీనామాలకి ఇచ్చిన గడువు (గురువారం సాయంత్రం 5 గంటలు) ముగిసిన తరువాత ఏమిచెయ్యాలో వారు ఆలోచించగలరుట.

ప్రస్తుతపు ప్రకటన ముఖ్యమంత్రి శ్రీ బర్నాలాని దెబ్బ తియ్యగలదని కొందరు అంటున్నారు. సిక్కు పూజారులు చెప్పిన మాటలలో ఇటువంటిది ఏమీ అంతగా స్ఫురించదు కాని పంజాబు రాష్ట్రం రాజకీయాలు తెలిసినవారికి శ్రీ బర్నాలాకి వ్యతిరేకంగా తిరుగుబాటు వంటిది ఏదో వస్తున్న సమాచారం అంది ఉండవచ్చు. బర్నాలా నాయకత్వం కింద, శ్రీ రాజీవ్‌గాంధీ పోటీ అంతగా లేకుండానే ఇటీవలి ఎన్నికలలో అకాలీదళ్ గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నది. కాంగ్రెసు-ఐ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే పంజాబులో సిక్కులకే అన్యాయాలు జరిగాయని నిరూపించటం కష్టంగా ఉండేది. శ్రీమతి ఇందిరాగాంధీ కాలంలో అకాలీ వర్గాల మధ్య పోట్లాటలు పెరగటానికి ప్రోత్సాహం లభించేదని మాత్రం అందరూ అంగీకరించేవారు, (ఇప్పుడూ అంగీకరిస్తున్నారు.)

రాజీవ్‌గాంధీ - లోంగోవాల్ ఒప్పందం అమలుకాకపోవటం ఉద్రిక్తతకి దారి తీస్తోందని పలువురు అంటున్నారు. దీని విషయంలో ఆలస్యం జరుగుతోందనటంలో సందేహం లేదుకాని హర్యానా, రాజస్థాన్‌ల సంగతి ఏమిటి? అంతా అకాలీ నాయకులు కొందరి ఇష్టమేనా? అకాలీ తీవ్రవాదులు మత వైషమ్యాలని సృష్టిస్తున్నారు, పెంచుతున్నారు అనటంలో సందేహంలేదు. లౌకిక రాజ్యాన్ని బలపరచాలనే వారు కొందరు అకాలీదళ్ విషయంలో మాత్రం తటపటాయిస్తున్నారు. అంతా తమకి ఇష్టం వచ్చిన విధంగానే జరగాలనే వారితో ఎవరు మాత్రం వాదించగలరు? శ్రీమతి ఇందిరాగాంధీ జీవించి ఉన్నప్పుడు సిక్కు తీవ్రవాదుల మాటలు వినపడినంతగా కాంగ్రెసు-ఐ వారి మాటలు వినపడేవి కావు. పరిస్థితులు ఇంకా అలాగే ఉన్నాయనిపిస్తుంది.

పార్టీ కాదు, దేశ సమగ్రత ముఖ్యం

దేశీయాంగమంత్రి శ్రీ బూటా సింగ్ "కోరికను మన్నించి" గూర్ఖా జాతీయ విమోచన సంఘటన తన ఆందోళనోద్యమాన్ని రెండు మాసాలపాటు నిల్పివేస్తున్నట్లు సంఘటన నాయకుడు శ్రీ సుభాష్ ఘీసింగ్ చేసిన ప్రకటనను హర్షించనివారు ఉండరు. దేశీయాంగ మంత్రితో గూర్ఖా జాతీయ విమోచన సంఘటన ప్రతినిధివర్గం రెండవసారిగా మంగళవారంనాడు సమావేశం జరిపిన అనంతరం శ్రీ ఘీసింగ్ లిఖితపూర్వకంగా ఒక ప్రకటన జారీ చేశారు. శ్రీ బూటా సింగ్‌తో తమ చర్చలు "అరమరికలు లేకుండా, స్నేహభావంతో సంతృప్తికరంగా" జరిగాయని ఆయన తెల్పుతూ, వివిధ సమస్యలకు ప్రజాస్వామ్య పద్ధతిలో చర్చల ద్వారా శాంతియుత పరిష్కారం కనుగొనటానికి తాము తీర్మానించుకున్నట్లు దేశీయాంగ మంత్రికి వాగ్దానం చేశామని ఆయన వివరించారు. పౌరసత్వం సమస్యమీద, గూర్ఖా సైనికదళం సమస్యమీద తమ అభిప్రాయాలను శ్రీ ఘీసింగ్ దేశీయాంగమంత్రి ముందు ఉంచారుట.

గూర్ఖా జాతీయ విమోచన సంఘటనతో కేంద్రం ప్రస్తుతం జరుపుతున్న చర్చలు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని సంప్రదించిన అనంతరమే ప్రారంభమయ్యాయి. ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు, ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధీ గూర్ఖా జాతీయ విమోచన సంఘటన డార్జిలింగ్ జిల్లాలో కొనసాగిస్తున్న ఆందోళనోద్యమంపై పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలు వ్యక్తం చేయటంతో, ఈ వ్యవహారాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ తమ రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్నాయా? అన్న అనుమానం ఎందరికో కలిగింది. గూర్ఖా జాతీయ విమోచన సంఘటన ప్రారంభించిన ఉద్యమం జాతి వ్యతిరేకమని రాష్ట్ర ప్రభుత్వం భావించగా, భారత రాజ్యాంగ పరిధిలో ప్రత్యేక రాష్ట్రం కోరటం జాతి వ్యతిరేక చర్య కాదని కేంద్రం అభిప్రాయపడింది. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తన వాదానికి మద్దతుగా శ్రీ ఘీసింగ్ నేపాల్ రాజుకి వ్రాసిన అభ్యంతరకరమైన ఉత్తరాన్ని పేర్కొన్నది. అయితే శ్రీ ఘీసింగ్ ఆ తరువాత తమ చర్యకు పశ్చాత్తాపం ప్రకటించారనీ, ఆయన ఇప్పుడు భారత రాజ్యాంగానికి లోబడే తమ కోరికల పరిష్కారం కోరుతున్నారనీ అందువల్ల గూర్ఖా జాతీయ విమోచన సంఘటనతో చర్చలు జరపడంలో తప్పులేదని కేంద్రం వాదించి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని ఒప్పించింది. అయినప్పటికీ ప్రస్తుత చర్చలలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ప్రతినిధులు ఎవరూ ఎందుకు పాల్గొనటం లేదో తెలియదు. ప్రత్యేక గూర్ఖాలాండ్ కోరికను దౌర్జన్యాన్ని విడనాడటానికి గూర్ఖా జాతీయ విమోచన సంఘటన అంగీకరిస్తే తప్ప ఆ సంఘటన ప్రతినిధులతో చర్చల ప్రసక్తి లేదని శ్రీ జ్యోతిబసు అన్నారు. ఒక వంక ఢిల్లీలో శ్రీ ఘీసింగ్ ప్రభృతులు దేశీయాంగ మంత్రితో మంతనాలు జరుపుతున్న తరుణంలో ఆయన ఇలా అనటాన్నిబట్టి ఈ సమస్య పరిష్కారానికి కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు ఏకోన్ముఖమైన కృషి జరపటం లేదేమోనన్న అనుమానం కలగటం సహజం. ఇది మంచిది కాదని చెప్పక తప్పదు. ఇప్పటికైనా మించిపోయింది లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పార్టీ ప్రయోజనాల దృష్టితోకాక, దేశ సమగ్రత, సుస్థిరతల సంరక్షణ దృష్టితో సమైక్యంగా పనిచేస్తే గూర్ఖా జాతీయ విమోచన సంఘటన ఆందోళనోద్యమానికి న్యాయసమ్మతమైన పరిష్కారం సాధించాలి.

సింగిల్ విండో రుణాల పంపిణీ సాధక బాధకాలు

[గతసంచిక తరువాయి]

ప్రభుత్వానికొక- వివరం గుర్తుకు తేవాలి. 1983లోముందువెనకలు ఆలోచించకుండా 700 ప్రాథమిక చేనేతసహకార సంఘాలుఒక్కకలం పోటుతోరద్దుచేసి మరి 700సంఘాలను వాటిలెక్కలు అడిట్టుచేసి, లాభనష్టాలు చూచి, ఆస్తి, అప్పులను తేల్చకుండగా మరి 700సంఘాలలో విలీనం చేయడమనోవేగంకొందిచేనేత పారిశ్రామికులు నిరాశ్రయులై, బజారు పాలయ్యారు. విలీనం ఫలితంగా యేర్పడిన వందల సంఘాలు నష్టాల వూబిలో కూరుకుపోయినాయి. ఈ విలీనం వలన యేర్పడిన నష్టమును ప్రభుత్వం భరించాలని కోరి వున్నప్పటికి, చెవిటి ముందు శంఖు వూదినట్లు అయింది.

రైతుల సహకారోద్యమములపట్ల ప్రభుత్వం యీ వైఖరి అవలంబిస్తే, సహకారోద్యమమే నష్టకూటిపోతుంది. ఈ కారణంగా ప్రభుత్వం తమ సింగిల్‌విండో ప్రతిపాదనను వెంటనే అమలు జరుపజాలక పోయింది.

ప్రభుత్వం తంపెట్టిన యీ సింగిల్ విండో పునర్నిర్మాణమువలన ఏర్పడగల సమస్యలలో చేనేత, తదితర గృహ పరిశ్రమల సహకారసంఘాలకు ఋణాలను సమకూర్చడం జిల్లాబ్యాంకులకు సాధ్యం కాగంపనికాదు. అందువల్ల చేనేత, తదితర గృహ పరిశ్రమలకు వరపడనిసమకూర్చటానికిరాష్ట్రస్థాయిలో సహకార ప్రాథమికపై ఒక కేంద్ర బ్యాంకును నెలకొల్పడం వాంఛనీయం. అప్పుడే సహకారోద్యమము యీ రంగంలో సజీవంగా వుండకలుగుతుంది.

(అయిపోయింది)

- ప్రగడ కోటయ్య

ఆయా జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల పరిపాలనలోగల ప్రాథమిక వ్యవసాయాభివృద్ధి బ్యాంకులను కేంద్ర బ్యాంకులో విలీనం చేయడం వలన యేర్పడగల చిక్కులనేకములు. ఆస్తి-అప్పులవ్యవహారములు అటుంచి, సిబ్బందికి యొక్క విలీన కారణ సమస్యలు చిక్కులతో కూడుకొని వుంటుంది. వేరు వేరు జీతభత్యములు, వేరు వేరు అర్హతలు, కార్యతలుగల యీ సంఘం సిబ్బందిని కేంద్ర బ్యాంకులలో విలీనం చేయడంతో కాగల వ్యయ భారమును కేంద్ర బ్యాంకులు భరించగల స్థితిలో వుండటయా అన్నది ఒక వివరయం. ఆ సిబ్బందికి క్రొత్తగా కల్పించ వలసిన స్థానాలు, విధులు కూడా రూపొందించడం అంత సులభం కాదు. ఈ సమస్యంతా కోర్టుల కెక్కవని చెప్పడం సరికాదు. తెలంగాణా, ఆంధ్ర ఉద్యోగుల విలీన కరణవల్ల ఉత్పన్నమైన సమస్యలు నేటికీ వాల సందర్భాలలో అపరిష్కృతంగా వుండి పోయాయి. అందువల్ల నష్టపడిన వారనేకులు. అది ప్రభుత్వస్థాయి కాబట్టి సరిపోయింది అట్టి అనేకములైన చిక్కులు సహకార సంఘాలలో యేర్పడితే వాటి పరిపాలన పూర్తిగా కుంటుపడిపోయే ప్రమాదం వుంది.

ప్రాథమికవ్యవసాయాభివృద్ధిబ్యాంకుల ఋణాలు రు. 350కోట్లుగావుంది. అదంతా యిక జిల్లాసహకార కేంద్ర బ్యాంకులు మోయవలసి వుంది.

ఇంతవరకు రైతులకు ప్రయోజన కరంగా స్వల్ప, మధ్య కాలిక ఋణాలను సమకూర్చ జాలుచుండగా వున్న జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు యికముందు స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ఋణాలను రైతులకు సకాలములో అందచేయాలన్నది ఆశ. పని భారముతో యీ బాధ్యత ఎంతవరకు సామర్థ్యంగా నిర్వహించబడుతుందనేది వూహకు అందని విషయము.

ఇటీవల సహకార సంఘాల రిజిస్ట్రారు చెప్పివున్నట్లు దాదాపు జిల్లాసహకార కేంద్ర బ్యాంకులు ఆర్థిక పరిస్థితులు అధ్వాన్నంగా వున్నాయి. వాటిల్లో పెట్టిన వాటా ధనమునకు వడ్డీరీత్యా యివ్వవలసిన డివిడెంటు యివ్వజాలకున్నాయి.

జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు ప్రాథమిక సంఘాలకు ఋణాలిచ్చు సప్పుడు ఆ ఋణాలలో 10 శాతంను వాటాధనంగా జమకట్టుకొంటున్నాయి. అంటే ప్రతివందరూపాయం ఋణానికి ప్రాథమిక సంఘానికి చేరేది రు.90లు మాత్రము. ప్రాథమిక సంఘం తీర్చవలసిన ఋణం రు.100 లు వడ్డీకూడా ఆ నూరు రూపాయం మీద చెల్లించవలె. కాని ఆ ప్రాథమిక సంఘం కేంద్ర బ్యాంకులో పెట్టిన రు. 10/లకు వడ్డీ రాదు సరికదా, దాని తిరిగిన తర్వాత కూడా ఆ రు.10 లు తిరిగిరావు. అయినా దాదాపు జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు ఆర్థికంగా దిగజారి పోయివున్నాయి.

ఈజిల్లా కేంద్రసహకారబ్యాంకులు అర్బన్ బ్యాంకులకు ఇతర సహకార సంఘాలకు, గృహ పరిశ్రమల సంఘాలకు, వినియోగదారుల సహకార సంఘాలకు, మార్కెటింగు సహకార సంఘాలకు, యిత్యాది అనేకములైన ప్రాథమిక సహకార సంఘాలకు ఋణాలు సమకూర్చే బాధ్యతను తీసికొని వున్నాయి. చేనేత సహకార సంఘాలకు రిజర్వుబ్యాంకు (నాబార్డు) మంజూరు చేసిన ఋణాలను కూడా సెంట్రలు బ్యాంకులు బట్వాడా చేయజాలకున్నవి.

ఈ విధములైన ప్రాథమిక సహకార సంఘాలలో కొన్ని పరపతిసంఘాలుగాను, హెచ్చు భాగము పరపతేతర సంఘాలుగాను వ్యవహరిస్తున్నాయి. వాటన్నిటికి సమకూర్చ వలసినఋణాల మేరకు జిల్లాసహకార కేంద్రబ్యాంకు బద్ధ పడడంలేదు. వనరులు పెరగగల వన్న సూచనలులేవు.

వ్యవసాయ పరపతి సహకార సంఘాల పునర్నిర్మాణమనో యేర్పడగల సమస్యలలో చేనేత, తదితర గృహ పరిశ్రమల సహకారసంఘాలకు ఋణాలను సమకూర్చడం జిల్లాబ్యాంకులకు సాధ్యం కాగంపనికాదు. అందువల్ల చేనేత, తదితర గృహ పరిశ్రమలకు వరపడనిసమకూర్చటానికిరాష్ట్రస్థాయిలో సహకార ప్రాథమికపై ఒక కేంద్ర బ్యాంకును నెలకొల్పడం వాంఛనీయం. అప్పుడే సహకారోద్యమము యీ రంగంలో సజీవంగా వుండకలుగుతుంది.

- ప్రగడ కోటయ్య

అమెరికన్ మహిళల అద్భుతపురోగమనం

సుమారు 100 సంవత్సరాల క్రితం అమెరికన్ మహిళలెవ్వరూ ఇంటి పనులు మినహా బయటపనులకు వెళ్లే వారు కాదు. అయితే ఇప్పుడా పరిస్థితి పూర్తిగామారిపోయింది. నేడు సగానికిపైగా అమెరికన్ మహిళలు ఉద్యోగాలు చేస్తున్నారు. 2000 సంవత్సరం నాటికి అమెరికన్ స్త్రీలలో 85శాతం మంది ఉద్యోగాలు చేస్తుంటారని అమెరికాలోని పోరబాటును అంచనా వేసే నిపుణుడు జాన్ నైస్‌బిట్ చెప్పాడు.

వ్యాపారంలో విజయం సాధించడానికి ముఖ్యమైన లాలిమెట్టుగాభావించే ఎం. బి. ఎ. డిగ్రీలో 5శాతాన్ని మాత్రమే 10ఏళ్ళక్రితం అమెరికన్ మహిళలు సంపాదించుకోగా ఇప్పుడు ఎం. బి. ఎ. పట్టాపొందినవారిలో 25 శాతం మంది అమెరికన్ మహిళలున్నారు. అమెరికాలో 10ఏళ్ళ క్రితం న్యాయశాస్త్రాన్ని అభ్యసించిన వారిలో 8.5 శాతం వుంది. న్యాయవాదులలో 4 శాతం మంది మహిళలుండగా ఇప్పుడు న్యాయశాస్త్రాన్ని అభ్యసించే వారిలో 33 శాతం మంది, లాయర్లలో 16 శాతంమంది స్త్రీలున్నారు.

ఇంతేకాక, ఏటా అమెరికాలో నెంకొల్పే 600,000 కొత్త కంపెనీలలో మూడింట ఒక వంతు మహిళలు స్థాపించేవే కావడం విశేషం.

రాజకీయ రంగానికి వస్తే- ఇప్పుడు అమెరికాలోని ఓటర్లలో పురుషులంకంటే స్త్రీలే ఎక్కువని, అమెరికన్ మహిళలు ఓట్లువెయ్యడంలో పురుషుల కంటే ఎక్కువ స్వతంత్రంగావ్యవహరిస్తారని నైస్‌బిట్ చెప్పాడు. 30,000-లేదా అంతకుమించిన జనాభాగల అమెరికన్ నగరాలలో ఇప్పుడు సుమారు 70మంది మహిళా మేయర్లు వున్నారని, ఈసంఖ్య 1972లో 12మాత్రమేనని నైస్‌బిట్ తెలిపాడు.

అమెరికన్ మహిళలు వివాహాన్ని, గర్భందాల్చడాన్ని జాప్యంచేస్తూ ఉద్యోగాలలో ప్రవేశిస్తున్నారని, దీనివల్ల వివాహసమయంలో చేదురుపుకునితో సరిసమానమైనస్థాయిలో సరిసమాన భాగస్వామిగా నిలబడగలుగుతున్నారని నైస్‌బిట్ పేర్కొన్నాడు. (యు.ఎస్.ఐ.ఎస్)

దినఫలం

గంటల పంచాంగం

శ్రీ క్షయ నామ సం. మాఘ మాస శు. అష్టమి: శుక్రవారం

1987 వ సం. ఫిబ్రవరి 6. శుక్రవారం. శు. అష్టమి: వ. 10.43 కృత్తిక: పూర్తి; వర్జ్యం: సా. 6-59 మొదలు. 8-45 వరకు.

1987వ సం. ఫిబ్రవరి 7: శనివారం శు. నవమి: వ. 12-52 కృత్తిక: వ. 8-14 వర్జ్యం: రా. 2-09 మొదలు 3-57 వరకు.

6-2-1987 శుక్రవారం శక. సం. 1908 - మాఘం - 17

మేషం: ఆదాయం మెరుగవుతుంది. తెల్లని వస్త్ర విక్రయం మందు మేలున్నది. పాడి పంటలందు, రాబడి యందు ఎలాంటి లోటు లేదని గ్రహించాలి.

వృషభం: వ్యవహార రీత్యా అనుకూలమయిన దినం. వ్యాపార రీత్యా అనుకూలం. మీకు నేరరించిన వస్తువులు లాభ ప్రదాయకంగా అమ్ముడు పోతాయి.

మిథునం: విలాస వస్తు నేకరణకు అనుకూలం, స్థితి గమనందు మెరుగు. మీ యింట జరుగ వలసిన పనులు మీకు యత్నించాలేగాని సానుకూల మవుతాయి.

కర్కాటకం: రాజకీయంగా మేలుగాదు. వృథా శ్రమ, కాదు కూడదని యత్నిస్తే అపనిందకు పాలవుతారు, నూతన వ్యక్తులతో మైత్రి ఏర్పడుతుంది. మేలే!

సింహం: ఇంట జరుగ వలసిన పనులు నిర్విఘ్నంగా నెరవేరుతాయి. నూతన యత్నాలు ఫలవంత మవుతాయి. శిష్టుల పరిచయం ఏర్పడుతుంది. ఆదాయ మున్నది.

కన్య: సర్వ విధాలా అనుకూలమైన దినం. వ్యాపార లోపం లేదు. చాలా కాలంగా ఒక రేవునకు రాని వ్యవహారం సానుకూలమయ్యే దినమే.

తుల: ఇంట దొంగతనం జరుగవచ్చు. వ్యవహార మందు అనుకూలం. అధికారుల వలన మేలు జరుగుతుంది. కొందరకు "ప్రమోషన్" చెప్పదగిన సమయం.

వృశ్చికం: అప్రయత్నంగా ధనంబ్ది, "స్పెక్యులేషన్" ఫలించుటకు కొందరకు అవకాశం. రాజకీయంగా కొందరకు అనుకూలం. విద్యా విషయంగా కొందరకు సెంపు.

ధనుస్సు: ఇంట శుభం జరుగుటకు నాంది పడుతుంది. ఇకనుండి మంచి రోజులు వస్తాయని తెలిసికో గలుగుతారు. ఆర్థికంగా చెప్పదగిన ఆటంకాలు లేవు.

మకరం: ఒకానొక విషయం అయోమయ మవుతుంది. అలాయిలా తిరుగుతూ, మతిమరపు వలన వస్తువులు పోగొట్టుకొంటారేమో! జాగ్రత్త!

కుంభం: నూతనాంశాలు గ్రహిస్తారు. రావలసిన అయివోజు నందు మీకెలాంటి యిబ్బంది లేదు. రాజకీయంగా ఎలాంటి మేలు లేదని గ్రహించాలి.

మీనం: వ్యక్తులతో అంటే, స్త్రీ పురుషులతో ఎంతో మెలకువతో మెలుగ వలసిన దినం. కోర్టు వ్యవహారాలు యిప్పట్లో అనకూలం కావని ఈ దినం గ్రహించ గలుగుతారు.

- విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

రైల్వే కాంప్లమెంటరీ పాసులు

అర్యా, సెంట్రల్ గవర్నమెంటు ఆనుపత్రంలో స్వాతంత్ర్య సమర యోధులు ఉచిత వైద్యసౌకర్యం పొందుటకు కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది. అలాగే వారికి అల్ ఇండియా రైల్వేకాంప్లమెంటరీ పాసులను గూడా ఒక సంవత్సరం మేరకు ఉపయోగించుకొనుటకు అవకాశం కల్పించింది. సంతోషం.

అయితే స్వాతంత్ర్య సమర యోధుడు తన ఆఖరి క్షణం వరకు సెంట్రల్ గవర్నమెంటు అనుపత్రంలో ఉచిత వైద్య సౌకర్యం పొందే అవకాశం ఉన్నప్పుడు అదనపు వైద్య సౌకర్యం పొందుటకు ఆ అనుపత్రంలున్న ఏవట్టణాలైనా స్వాతంత్ర్య సమర యోధుడు వెళ్ళేదానికి ఉచిత రైల్వే ప్రయాణ సౌకర్యం వుండదు గదా! అందుచేత జీవితాంతపు అల్ ఇండియా రైల్వే కాంప్లమెంటరీ పాసులను స్వాతంత్ర్య సమర యోధులకు యిప్పించ వలసిందని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుచున్నాను. ఈ విషయంలో వివిధ స్వాతంత్ర్య సమర యోధుల సంఘాలు, ముఖ్యంగా ఆచార్య రంగాగారు కృషి సల్పుతారని ఆశించుచున్నాను.

తాళ్ళూరి మంగళపతిరావు
స్వాతంత్ర్య సమర యోధుడు, 36, ఇందిరా నగర్, విజయనగరం కాలనీ హైదరాబాద్.

లేఖలు

సూచనలు

అర్యా, రాష్ట్రంలో ఎన్.జి.ఓ.ల సమ్మె ముగిసి చాలా కాలమైంది. అయినప్పటికీ ఈ సందర్భంగా నావి కొన్ని సూచనలు.

1) డిస్క్రిమినేషన్ రూల్ 21 బెస్టు పార్ట్ ఆఫ్ రూల్ అనీ అనువుగానిచోట అధికం మనరాదు అనీ అంటారు. ఎన్.జి.ఓ నాయకులు ఈ సంగతి బాగా గుర్తుంచుకోవాలి. విడిగ పండుడు సమయం చూసి అనుకున్నది సాధిస్తారు. కాని అవిచేకి తొందరపడిపోయి తనకూ తన వారికీ నష్టాలు తెచ్చుకుంటారు.

2) భవిష్యత్తులో ప్రతి ఆఫీసులోను సమ్మెచెయ్యాలావద్దా అనే విషయంగా ఒపీనియన్ పోల్ జరగాలి.

3) సమ్మెకాలంలో ఉద్యోగులను ఆదుకోడానికి డిస్ట్రిక్ట్ మందు ప్రతి ఆఫీసులోనూ ఏర్పరచాలి.

4) రాజకీయ కారణంలేదా వత్తిడితో సమ్మెకు దిగడం మానాలి.

5) ఎవరైనా ఏ స్టేజీలోనైనా సమ్మె విరమించడానికి స్వేచ్ఛ వుండాలి.

వి. వి. డి. ప్రసాద్, జేవీ వి. ఢెంకటరావు, సత్యవాడ (తూ.గో)

నిర్వేద

హెయిలోసీరియల్

తాళ్ళూరి ఉష

(గత సంచిక తరువాయి)

33 అరోజు ప్రసాద్ స్నానంచేసి వచ్చేసరికి సావిత్రి తమ్ముడికి భోజనం వడ్డించింది. ప్రసాద్ అక్కతో కబుర్లుచెప్తూ అన్నం తినసాగాడు. అది చూసి నీలిమ గదిలోకి వచ్చేసింది.

కాసేపటికి ప్రసాద్ గదిలోకి వచ్చాడు. "అదేమిటి? వచ్చాసావేం?" భార్యను పంకరించాడు.

"నేను నా డాక్టరు వెళ్ళిపోతాను" నీలిమ అడిగింది.

"డాక్ ఎందుకు? పాపం అది ఇంకాకరికి ఇస్తాడు. నీకెందుకు?" నవ్వుతూ అన్నాడు ప్రసాద్.

"కాదండీ. కొన్నాళ్ళు నాన్నపోయారని, కొన్నాళ్ళు పెళ్ళిఅని శలవు పెట్టాను. ఇక బాగుండదు. వెళ్ళి తాయిస్ అవుతాను."

"పోనీద్దూ! వెధవ డాక్ సాయంత్రం నువ్వు అంగిపోయి వస్తావు. నాకు హుషారుగా ఉండదు" నవ్వుతూ కొట్టిపారేసాడు.

"నాకు ఇంట్లో తోచటంలేదు" అంది.

"వాట్! ఈ ఇంట్లో నీకు తోచడంలేదా? అక్కా, అమ్మా, నాన్నా రోజంతా ఇంట్లో ఉంటారు. కావాల్సినంత కాలక్షేపం" ఫకాలున నవ్వాడు.

"అదికాదండీ నాకు నిజంగానే తోచడంలేదు" అసలు సంగతి చెప్పలేకపోయింది. తనకు ఎందుకు తోచడంలేదో చెప్పేస్తే ఇంట్లోవారిమీద వాడిగ చెప్తాంది అప్పుడే అని తనపైన అపోహ కలగవచ్చు అనిపించింది. చాలక చివరి దాకా వచ్చిన మాటలు వెనక్కి తీసేసుకుంది.

"ఇంట్లోఉంటే అష్టమహిషం మానాన్న గుర్తువస్తున్నాడు స్లీజ్!" అంటూ కళ్ళనీళ్ళు పెట్టుకుంది.

ప్రసాద్ మనసు కరిగిపోయింది. "ఊరుకో నీలూ! అలాగే వెళ్ళవుగానిలే" పర్మిషన్ ఇచ్చేసాడు.

"థాంక్సండీ. ఇకనుండి పగలంతా స్వేచ్ఛగా, రాత్రంతా మీకు బందీగా హాయిగా కాలం గడుపుతాను."

నీలిమ మాటలు ప్రసాద్‌కు వింతగా అనిపించాయి అయినా ఏమీ అనలేదు. తలదువ్వుకుని ఆఫీస్‌కు వెళ్ళిపోయాడు.

నీలిమ ఆఫీస్‌కు వెళ్ళసాగింది. జానకమ్మ, గోపాలరావు మొదట్లో ముఖాలు ముడుముడులాడించినా నీలిమ నెంజీతం తెచ్చి వారి చేతుల్లో పోసేసరికి ఇక మరేం అభ్యంతరం చెప్పలేదు.

కట్నం ఎలాగూ తేలేదు. ఇలా అయినా కోడలినుండి డబ్బు రాబట్టాలని వారి ఉద్దేశ్యం. నీలిమ కాపురానికి వచ్చినరోజు ఆమె వెళ్ళినాడు వచ్చిన చదివింపుల సొమ్ము ప్రియ నీలిమ అత్తగారికిచ్చేయంటూ ఇచ్చిన ఆరువేలు భర్త సంహాపై నీలిమ అత్తగారికి ఇచ్చింది. మొదట వద్దన్నా తరువాత తీసుకుంది. ఆ డబ్బు ఏమైయింది? అనిగానీ భర్తఇచ్చే డబ్బు వివరంకానీ నీలిమ ఏనాడూ ఎవరినీ అడగలేదు. ప్రసాద్‌కూడా డబ్బు వ్యవహారం ఏమీ పట్టించుకోడు. జీతం తెచ్చి తండ్రికి ఇస్తాడు.

కాలం తేలికగానే గడచిపోసాగింది నీలిమకు. ఇంట్లోవాడు తనతో మనసు విప్పి మాట్లాడటంలేదని బాధపడే తీరికే ఆమెకులేదు. ఉదయం హడావుడిగా భర్తతోపాటు తయారుఅవడం ఆఫీస్‌కు వెళ్ళటం, సాయంత్రం భర్తవచ్చేదాకా అటూ ఇటు తచ్చాడటం అతను వచ్చాకా అతనితో కాలక్షేపం. హాలీడే రోజుల్లో ప్రసాద్ షికారుకో, సినిమాకో చంపతి ఇంటికో, మోహన్ ఇంటికో తీసుకు వెళ్తాడు. అరోజు అలా కాలక్షేపం అవుతుంది.

నీలిమను తమతో కలుపుకోకపోయినా కొడుకు కోడల్ని అలా స్వేచ్ఛగా తిప్పటం జానకమ్మకు అసలు నచ్చలేదు.

"ఏమ్మా! ఆదివారాలు వస్తేచాలు. అలా ఊరిమీదపడి తిరగకపోతే కాస్త ఇంట్లోపని సాయంచేయవచ్చుగా! ఇంటి ఆడపడుచు సావిత్రిమాత్రం ఎంత పనిచేస్తుంది? ఒకరోజా! రెండురోజులా? దాని బ్రదుకంతా ఈ ఇంటికోసం దాకిరీ చేయడమేనా?" అత్తగారి మాటలకు నీలిమ తెల్లబోయింది.

అరోజు ఆదివారం. ప్రసాద్, నీలిమ యాదగిరిగుట్ట వెళ్ళాలని తయారవుతున్నారు. ప్రసాద్ బాత్‌రూంలో స్నానంచేస్తున్నాడు. నీలిమ స్నానం అయిపోయింది. తల దువ్వుకుంటోంది.

అత్తగారి ఆరోపణకు నీలిమ ఒక్క క్షణం జవాబు చెప్పలేకపోయింది.

"వెళ్ళనివ్వమ్మా! ఆవిడకు భర్తగాడు ఉన్నాడు. నాకెవరు ఉన్నారు?" తల్లి వెనుగ్గా వచ్చి సావిత్రి కళ్ళగా అంది.

ఈ ఇంటి దాకిరీకేగా నేను పుట్టాను" అంటుండగానే సావిత్రి కళ్ళనుండి నీళ్ళు రాలిపడ్డాయి.

చిలకా, గోరింకల్లా తిరుగుతున్న తమ్ముడినీ, మరదల్ని చూస్తుంటే ఆవిడకు ఆహంకారంతో భర్తను ఎందుకు వదలిపెట్టానా? అని దిగులు దహించుకు పోతోంది. ఇంకెలు దాకిరీ తనుచేయడం వరదాగా తిరగడంతో ఆమె ఉక్రోషం ముంచుకొస్తోంది. నీలిమ చేతికి పెత్తనం ఇవ్వకూడదని దూరంగా ఉంచాడు. కానీ ఆమె మనంగా ఉండటం ఆ తల్లీ, కూతురూ ఎంతమాత్రం సహించలేకపోతున్నారు. అందుకే అక్కనుఅంతా వెళ్ళగక్కాడు.

ప్రసాద్ బాత్‌రూంలోనుండి బైటకు వచ్చాడు. నీలిమ ఖిన్నురాలై నిలబడటం, అక్క ఏడవటం చూసాడు.

"ఏం జరిగింది?" కంగారుగా అడిగాడు.

నీలిమ మెల్లగా గదిలోకి వెళ్ళిపోయింది.

"ఏమిటమ్మా!" తల్లిని ప్రశ్నించాడు.

"ఏముంది నాయనా! దాని కర్మ అది అనుభవిస్తోంది" కూతుర్ని చూపిస్తు అంది.

ప్రసాద్ ఏదో అనబోయాడు. అంతలో తల్లీ కూతురూ వరండాలోకి వెళ్ళిపోయాడు.

[యింకావుంది]

ఉత్తరరామాయణ

-యాదాతిల సుబ్రహ్మణ్యశాస్త్రి

సర్గ - 29

తతస్త్వర్త్వా రథశ్రేష్ఠం విసర్జ్య చ సారథిం
ఐరావతం సమారుహ్య మృగయామాస రావణిమ్ 25

ఇంద్రుడు మాతలినీ రథమునూ విడిచి ఐరావతముపై ఎక్కి మేఘనాథుణ్ణి వెదికాడు.

స తత్ర మాయాబలవాన్ అదృశ్యోధాం తరిక్షగః
ఇంద్రం మాయా పరిక్షిప్తం కృత్వా సంప్రాద్రవత్పునః 26

ఆ మాయావి మేఘనాదుడు ఆ మాయాబలముతో కనిపించాక పైకెగిరి అక్కడినుంచి నిశితశిలాలు ప్రయోగిస్తూ ఇంద్రుణ్ణి బాధించ నారంభించాడు. మాయకి కట్టుపడిఉన్న ఇంద్రుడికి ప్రతిక్రియ తోచలేదు.

స తం యదా పరిక్రాంతం ఇంద్రం జ్ఞాత్వా రావణిః
తదైనం మాయయా బద్ధ్వా స్వసైన్య మనరోచయత్ 27

అలసిపోయాడు. చూశాడు మేఘనాదుడు. మాయతో బంధించాడు. తన సేనను దూరంగా పంపించాడు.

(సశేషం)

'సాహసయాత్ర' రికార్డింగ్ ప్రారంభం.
కృష్ణ, ఇళయరాజా, వంశీ, టి.వి.ఎస్. రెడ్డి

వంశీ - రమేష్‌ల "సాహసయాత్ర"

దర్శకుడుగా వంశీ ఎంత ఎదిగాడో పరిశ్రమకన్నా ప్రజలకు బాగాతెలుసు. కథ కన్న కథనం మిన్న అని నిరూపించిన దర్శకుడిగా, వంశీ

సినిమా వార్తలు

పేర్కొనవచ్చు.

రమేష్‌తో వంశీలంపెట్టిన "సాహసయాత్ర" చిత్రానికి జనవరి 30న సంగీతముహూర్తం జరిగింది.

రచన : నీకాశాలత్తి, సంగీతం : ఇళయరాజా. కెమెరా: అనుమోలు హరి. కూర్పు : అనిల్‌మల్నాడ్. నృత్యం : శివశంకర్. నిర్వహణ : దాం, సమర్పణ : మబ్బు వెంకటరామిరెడ్డి, నిర్మాతలు : టి.వి.ఎస్. రెడ్డి, నరేంద్రరెడ్డి.

ఉగాదిరోజున ఆరంభమయ్యే ఈ చిత్రానికి తేళ్ళకి, తంగోవ షూటింగ్ స్పాట్స్‌గా ఎంపికచేసినట్టు, దర్శకకథకుడు వంశీ తెలిపాడు.

ఈ చిత్రానికి సాయినాథ్ మాటల రచయిత.

తమిళ్ లో "సాహసయాత్ర" ప్రకటన ఓ దినపత్రికలో చూచి చిత్రాన్ని కొనడానికి "క్యూ"లో వస్తున్నారు.

— శ్రీనివాస్

దూరదర్శనం

లత

19-1-87 సోమవారం హైద్రాబాద్ కేంద్రం అష్టపదిలో ప్రారంభమయింది. ఆ నృత్యకారిణి ఎవరో మరి. జి. ప్రకాశ్ చేసిన కథక్ నృత్యం రెండవ అయిటమ్, పరిస్థితులో సన్నివేశం... అదంతా మామూలే అయినా లీడ పుడగుర్ని గురించి వినటం పెద్ద బాధ. జానపద గాయం— గేయం కాదు అయినా బాగానే ఉంది. ఆరోగ్య కార్యక్రమంలో— పోషణ తగులు... భయపడకండి... పుడగుల నేవి బ్రహ్మ పదార్థం లాగా సర్వత్రా వ్యాపించి ఉంటాయి. కరువులో పుడగులు బయట తగులు రాత్రి లోపలు ఇది జీవితం. అ దొమ్మలు మాస్తే అన్ని హీరవు గురించి పోయింది— ఇవన్నీ అత్యవసర కార్యక్రమాలని ప్రొడ్యూసర్లు మేధావులు నిర్ణయించారు. మరి చేసేది లేదు. మన రాజ్యాంగాన్ని నిర్ణయించి నట్టు, పార్లమెంటులో హత్య చేసి న్యాయకర్తృ రీత్యా తప్పించుకోవచ్చును దబ్బుంటే.

కోరుకొండ సైనిక స్కూల్

కోరుకొండ సైనిక్‌స్కూల్ గురించి చక్కని వివరాలు ఇచ్చాడు. కనూండడు శ్రీ వాత్సవ— వివరాలన్నీ చూసేశాడు. ఒక విధంగా ఇది నచ్చినగుడులం.

గుంటర్ గ్రాస్‌తో ఇంటర్వ్యూ

గుంటర్‌గ్రాస్ జర్మనీ రైటర్‌తో ఇంటర్వ్యూ చెట్టు జర్మనీల్లాగా బెంగాలీ బంగ్లాదేశ్ విడిపోయినాయి, అన్నాడు—యంగర్ జనరేషన్‌జర్మనీలో కూడా వినిపించుకోవాన్నాడు— కడుపుమీద కొన్ని క్లైమెక్స్ గుంటర్ గ్రాస్ చేసినని చూపించాడు. గాంధీ గురించి చెపుతాడు గాని అట్టు జర్మనీ నుంచి పెట్టు జర్మనీకి గోవదూకి అవతలి దేశంలోకి పోవటం లాంటివి చెప్పడు. అసలు ఇంటర్‌వ్యూ చేసినదాడా అనగ లేదు. అసలీ గుంటర్‌గ్రాస్ స్థానం జర్మనీలో ఏమిటో— ఎవరో ముందుగా చెప్పారు. కనుక వలా రచయిత నవలలు ఏమిటో చెప్పారు— అతనిలభిమాన రచయితలు ఎవరో చెప్పాలంటారు. నిజం చెప్పాలంటే మైన కాలుస్తూ జర్మను చూపులో అతను చెప్పిన ఇంగ్లీషు ముక్కలు సగం మింగాడు. ఇలాంటి కార్యక్రమాలు చేస్తేచెడ్డపుడు అనుభవం అత్యవసరం.

దీని తరువాత హిందీలో వార్తలలో హిందీ కార్యక్రమాలు ప్రారంభమవుతాయి— అనగా కడు గాని లేదేనయం— తెలుగువదులు ప్రోగ్రామ్ ఇంగ్లీషులోని అర్థం చేసేస్తున్నా.

కభీదూర్-కభీపాస్

అంటే—అంటే ఏ స్ట్రేంజర్ అని ఇంగ్లీషు అనుకోవాలి. విశ్వేందుపాలికా ప్రానిన కథ ఆధారంగా మృణాల్‌సేన్ నిర్మించిన. కథానికా నాటిక ఇందులో పడిపోని చెప్పిన కత్తి కోసం ఎదురు చూస్తూన్న యువకుడు బాబా. భవిష్యత్ మీద చెప్పాడా ఆలోచిస్తే ఒక ఫోటో గ్రాఫర్ కలుగుతుంటుంది. అదే ఫోటో అతను తీస్తాడు—ఇవన్నా స్టేజ్ చేస్తే... రైలు వస్తుంది అతను వెళ్ళిపోతాడు. ఆమె ఒంటరిగా మిగిలిపోతుంది. బెంగాలీ మినిష్టరూ డైరెక్టరూ అవటం వల్ల ఇలాటి కథల్ని హిందీలోకి చక్కగా మార్చి మన మొహాన కొడుతున్నాడులాగుంది. కథలోగాని డైరెక్షన్‌లోగాని కొత్తదనంలేదు. నెక్స్ట్ మృణాల్‌సేన్ బోటు కొస్తేస్తున్నాడు. అ జన్ వీ అంటే స్ట్రేంజరుడు బెంగాలీలో అంతే గాపును.

బుచ్చి బాబు

ఈ నాటికలో హీరో బుచ్చిబాబు కథలు చేసుకుని చదువుకునే బుద్ధి మంతుడు. నవలల్ని అతిగా చదివినహస్త నవలా వ్రతం పూర్తి చేయాలనుకున్న తాయాడు. అపె రత్త బుచ్చిబాబు అప్పంగా కవల్‌హోసన్‌లాగా ఉన్నాడు. క్రియరాలు దుంపని కాటలు బుచ్చిబాబు నాటిక దగుంది. అ బ్రాడు తండ్రితరం వెయ్యి కక్కలు చేస్తాను అనటంలాటి సీన్లు నాటికకు అవసరం అనుకోను. అలాగే నహస్ర నవలా వ్రతం చేసుకునే ఆవిడతోటాటు వాటి విమర్శకులార్నికూడా ప్రవేశపెట్టి పేజ్లు లేకుండా నవల్ని విమర్శించవచ్చును. ఈ నాటిక సాంతం రీయకుండా ఉంటే బంధ్యాలు ఈ సూచనని స్వీకరిస్తాడను కుంటాను.

21/1/87 బుధవారం : భావ వల్లరి. వివిధ గాయనీగాయకులు పాడిన లలిత సంగీతగుచ్ఛం. ఈ గుచ్ఛంలో మొదటిపాట తప్ప మిగతావన్నీ అసలు రక్తి కట్టలేదు. వ్యవసాయదారుడు కార్య ప్రపం. మామూలే కానీపు

ఏడ్లని కానీపు నేలని చూపవచ్చు. డి. సుబ్బారావు పరిచయం. ప్రస్తుతంకేగే అవిడని చూపో అ వాతావరణానికో సుబాత రాందర రాందరగా మాట్లాడింది. స్త్రీలం రచయిత్రుల మీద వాత్సల్యత ఎక్కువగా ఉందని సుబాత అన్నది. తేడేరా పంక చూసి మాట్లాడాలని అనేస్తుంటే చూసి మాట్లాడాలని అనేస్తుంటే ఏమిటండీ అగమం. అలా. తె. నాటాయిట్ కూడా కొత్తరకపు ప్రాయగలడు. అప్పుడు నాటోటివాళ్ళ తల పంచుకోవల్సిన పనిలేదు. అదే అనందం.

22-1-87 గురువారం : గాన్‌మీద డాక్యుమెంటరీ-పాతదేలయినా అవసరం అదవాళ్ళకి. వాతావిగణ పరింద జేశాక ఇది టి. వి. స్క్రీన్‌మీద పద్ద అక్షరాలు ముత్తుస్వామి దీక్షితులవారి తత్కాలకాంతి కలుగుగాక. నరుడా ఏమి నీ కోరిక- నాటిక రచన నటనా బాగున్నాయి. రచన జి. రామ. ఇంకో భాగంఉంది,చూద్దాం. చిత్రహరి మనకూఉంది— సంతోషం.

నకాబ్

ఈ వారం చాలా రక్తి కట్టింది. ఫిల్మ్ టి. వి. మాగజైన్ యువ తరాన్ని ప్రభావితం చేస్తున్నాయి. అందులో ఎంతమంది పైకొస్తారో అంటుంది నర్సు. జర్నలిస్టు మనసమ్ కూడా కుమార్ హృదయ వైశాల్యానికి ముగ్ధురాలవుతుంది. కాని అతని హృదయం రూపుడు సోహాపట్ల కరగదు. కారణం అతను ఇడ్ మీద ఉండగా అమె రాకపోవటం— కుమార్ పాత్ర ధారి అనిల్ ఛటర్జీ...నటన అపూర్వం. చాలా ప్రతిభావంతుడతను— అమూల్ పాలేకర్ ప్రతిభ అతన్ని ఎన్నుకోవ టంలోనే ఉన్నది. కాని ఆ హీరో పేరు సెకండ్‌లో తీసి చేసి రనసేడు అయిందాడు సెకండ్లు స్క్రీన్ మీద ఉంచుతున్నారు. పాపం పుడున్న నాకే హీరో పేరు అనిల్ చటర్జీ కన పడుతుంది, ఛటర్జీయా చనుస్వేదియా అన్నది అనుమానం. అతని పేరు పూర్వ ఉంచి కొంచెంసేపు చూపిం చాలి. ✿

మాటల్లో సన్యాసం

మర్యాయగానాటి అబ్దుల్లా జిలా అనే ఉత్తమ సాధువుపుట్టి, ఎవరో "సన్యాసం (వక్ర) అంటేఏమిటండి" అని అడిగిన తడవుగా, అబ్దుల్లా ఇంటిలోనుండి బయటకివచ్చి, తన చొక్కాజేబులోని నలుగు నాణాలు అవతలికివిసిరేసి జేబులోఏదైనాపుంచుకున్న వాడు పకీరు కాజాలడు అని సమాధానమిచ్చాడు. ఉన్న అస్తినంతా అవతలా ఇవతలా జాగ్రత్తచేసి, వేసుకున్నచొక్కా జేబులు మాత్రమే ఖాళీచేసి పకీరునని ప్రకటించుకునే మనిషికాదు జిలా. అతడు తనకున్న సర్వమాత్యజించి పకీరైనాడు. ఈజేబులు ఖాళీచేసిన నాటకీయమైన సీనుమాత్రమే కాపీకొట్టి, మరేమీ త్యజించకుండా పదిలపరుచుకుంటూఅన్నిటినీవదిలేసినట్టు, తనవద్ద ఏమీలేదన్నట్లు మాట్లాడే వారున్నారు. "సర్వ సంగ పరిత్యాగిని" అనబోయి, దాగావాత్తు పరికితే పరి విశ్వసిస్తాడు. అన్నట్లుగా "సర్వసంగ పరిత్యాగిని" అని గంభీరంగా ఉచ్చరిస్తాడు. అయినప్పటికీ అర్థంతెలియక ఎవరైన ఏదైనా ఇవ్వమని అడిగితే "నాదోటివాడి జేబులో ఏముంటుంది?" అని అడుకునే నిల్లులుజేబులు వెలికితీసి చూపించినట్లు ఖాళీజేబులు చూపిస్తాడు.

కానీ, ఉన్నవాడుమాత్రం, అంతా జేబుల్లోపెట్టుకొని ఎక్కడ తిరుగుతున్నాడు దేహంపై ధరించిన దుస్తుల్ జేబుల్లోఏమీ పెట్టుకోకుండా తిరిగే కోటీశ్వరులు వున్నారు. కావలసినదబ్బు చేతిలోని ప్రీఫ్‌కేసులో పెట్టుకొని బయటికి రావచ్చు; అందులోనైనా చెక్‌బుక్ పుంచేదాలు. మరికొందరు కోటీశ్వరులు తమదబ్బు అనేదివెలికి తీయకుండానే తోటేవున్న ఇతరులు అన్నిరకాలుగా చూసుకుంటూ వుంటారు. అలాంటి సందర్భంలోకూడాజేబుల్లోఏమీమోసుకుపోనక్కరలేదు. సన్యాసంకూడా కోటీశ్వరులకూ అసలు జేబులుండాల్సిన అవసరమే కన్పించదు.

సూదులేసుకుతిరిగే ఒకక్లర్క్‌మెంబర్ వద్ద, వారూవీరూ మొహమాటపెట్టి, అతడి సిగిరెట్లన్నీ అడిగి తీసుకొని కాల్చేస్తూ వుండేవాడు. ఈ"మిగ్రం" దోసిడినుండి తప్పించుకునేందుకు విచిత్రతతో విచిత్రమైన యుక్తిపన్నాడు. రెండుసిగిరెట్ కేసులుకొని, ఒకదాని మీద "లోకం" అనేపేరు చెక్కించాడు. రెండోదానిమీద "అదృష్టం" అనేపేరు చెక్కించాడు. చేసుకున్నకోటులోఒకటి ఒకజేబులోనూ. రెండోది మరోజేబులోనూ పెట్టుకు తిరగనారంభించాడు. "లోకం" కేసుఎప్పుడూ ఖాళీగావుంచుకునేవాడు. "అదృష్టం" కేసులో సిగిరెట్లు నింపుకునేవాడు. ఎవరైనా "సిగిరెట్ పుందా?" అనిఅడిగితే విచారంగా మొహంపెట్టి "లోకంలో నాకు సిగిరెట్టు ముక్కకూడాలేదు." అని ఒక డైలాగ్ వినిపించేవాడు. "మరి నీకుసిగిరెట్ కాల్చాల్సినఅవసరమొచ్చినప్పుడు ఏమి ఏడుస్తావ్?" అని నిరసించేవాడు. ఆమిత్రులు. అప్పుడు నా "అదృష్టం" మీద ఆధారపడాల్సి వుంటుంది. అని రెండోజేబును చేతితో తట్టుకునేవాడు. నిర్ధారితవరంగా అబద్ధమైతే చెప్పలేదనే సంతృప్తితో తిరుగుచుండేవాడు.

అసలు సన్యాసులు, కేవలం ఇలా యుక్తియుక్తంగా ప్రవర్తిస్తూ, మాటల్లోనే తమ సన్యాసాన్ని ప్రకటిస్తూ మనుష్యుల్ని భ్రమింపజేయరు. దుస్తుల్ మార్చుతోనే సన్యాసం సిద్ధిస్తుందనే అనుకున్న కొందరు అనుచరులు, అమెరికాలో నివసించి అక్కడవారికి ఆధ్యాత్మిక విద్యనగలిపిన పరమహంసయోగానందను ఒకసారి "తమప్రాపంచిక దుస్తులను విసర్జించి సన్యాసి దుస్తులు ధరించనివ్వండని" అనుమతి కోరారు. వస్త్రధారణ అంత ముఖ్యంకాదు నాయనలారా. మీ మనసులో ఏదైనా నిజమైన మార్పువచ్చిందా అనే విషయం గమనించండి. మీ హృదయమే ఒక ఆశ్రమ కుటీరమవాల్సి వుంటుంది మీదేహం మీది ఉత్తరీయంవైపే ప్రేమతోనే యాచ్చి వుంటుంది. అది జడగుడ్డదే మోహాదండి. ఈకషాయదుస్తులూ, ఈపై అడంబరాలూ అంత ప్రధానంకాదు. సుమా!" అని హెచ్చరించాడు.

—నీలంరాజు లక్ష్మీప్రసాద్

మిరప - సస్య రక్షణ

ప్రస్తుతము మిరప పంటను ఎక్కువ మంది రైతులు సాగుచేయుచున్నారు. దాం పరిశోధనస్థానము గుంటూరువారు నిర్వహించిన అనేకరకములు ప్రస్తుతము రైతులు ఉపయోగించుచున్నారు. వరి తరువాత ఇసరిపుండి లాస్ వరకు సాగుచేయవచ్చును, నీటి పారుదల పంటగా మిరపను నంవత్సరము పొడుగునా సైదుచేయవచ్చును. నత్రజని 4-5 దఫాలు చేయుటరోజాటుగా యూరియా 2 శాతము ద్రావణమును అకులపై 3-4 దఫాలుగా పిచికారిచేసిన మంచిఫలితమువుండును. యూరియాను పైమోతాదులో క్రిమిసంహారక మందులో కలిపి పూతా ఉపయోగించవచ్చును. మిరపలో పూతను అధికము చేయుటకుగానువాష్ట లీన్ అసిటిక్ ఆమ్లము (ప్లానోఫిక్స్) మొక్కలునాటిన 40, 60, 75రోజులకు మూడుసార్లు 4న్నర లీటర్ల నీటికి ఒక మిల్లీలీటరుచొప్పున కలిపి పిచికారి చేయవలెను. దీనినిపూడా క్రిమిసంహారక మందులో కలిపి ఉపయోగించవచ్చును. వారమునకుఒకసారి చొప్పున మార్చినెంవరకు తడిని పెట్టవలెను. తరువాత 5రోజులకు ఒకసారి ఎప్రిల్, మే వరకు తడులు పెట్టవలెను. ఈ పంటకు పట్ట కొన్ని విషయం గురించి తెలుసుకొందుము.

వేరు పురుగులు

వీటి తల్లి పురుగులు పొలములో పెట్టిన గ్రుడ్లు. మొక్కలునాటగానే పొదగబడి మొక్కలపట హానిచేయును. ఈ వేరుపురుగులకు గురి అయిన మొక్కలుబరిగిపోయి తరువాతక్రమేణా చచ్చిపోవును. వీటిని అరికట్టుటకు పొలములో ముందుగా తల్లిపురుగులు వున్న చేమో గమనించి- వున్నచో నాటుటకు ముందుగా ఆరు కిక్కిరో 50నుండి 60కిలోల వి. హెచ్. సి. 10 శాతము పొడి వెదజల్లి భూమిలో కలయునట్లు దున్నవలెను. ఈ పురుగులు ఎక్కువగా వున్నయెడల 10-15కిలోల థిమెట్ గుళికలను వాడవలెను.

త్రిప్స్

ఈ త్రిప్స్‌యొక్క తల్లిపురుగులు పిల్లపురుగులుకలసి అకులలోని రసమును పీల్చివేస్తాయి. అందువల్ల అకుల అంచులు పైకిపరిగి కనబడతాయి. మొక్కపెరుగుదల ఆగిపోతుంది. ఇవి ఎక్కువగా వున్నప్పుడు మొక్కలు ముడుకు గోధుమ రంగుకు మారి కొరివి తెగులుగా తయారవుతుంది. ఈత్రిప్స్ నివారణకు డోలోన్ 35శాతము మందును 3 మిల్లీలీటర్లు నీటిలో కలిపి చల్లవలెను. మందు చల్లునపుడుఅకులు అడుగు భాగము బాగుగా తడుచునట్లు చూడవలెను.

పేనుబంక

పేనుబంక తల్లి మరియు పిల్ల పురుగులు కలసి అకుల అడుగుభాగమున కాండము చుట్టును చేరి రసమును పీల్చివేస్తాయి. అందువల్ల మొక్క పెరుగుదల ఆగిపోయిఅకులుఎండిపోయినట్లుగా కనిపించును. వీటిని నివారించుటకు మెటాసిస్టాక్స్ 2మిల్లీలీటర్లు ఒకలీటరు నీటిలో లేదా మోనోక్రోటోఫాస్ (నువాక్రాన్) 40శాతము 2మి.లీ ఒక లీటరు నీటిలోకలిపి పిచికారి చేయాలి. పిచికారి చేయునపుడు మొక్కలు క్రింది నుండి పైకి మందు ద్రావణమును చల్లవలెను.

కాయతొలుచు పురుగులు

ఈ పురుగులు సోకినకాయలు ముచ్చికవద్ద రంధ్రములకలిగి లేదాకాయ అంచువంపల్ల పండుదిగుడి 20-50 శాతము వరకు తగ్గడానికి అవకాశము వున్నది. ఈ పురుగును అరికట్టుటకు బి. హెచ్. సి. 10శాతము పొడిమందు చల్లుటలేదా 2మిల్లీలీటర్ల ఎకరంక్స్‌ను ఒకలీటరు నీటిలోకలిపి పిచికారి చేయవలెను.

మిరప నల్లి

ఇవి రెండురకములు. ఒకటి ఎర్రనిది, రెండవది తెల్లనిది. ఈ పురుగులు కూడా తల్లి, పిల్లపురుగులు కలసి అకు అడుగు భాగమునచేరి రసమును పీల్చివేయును. ఈ పురుగులు అంచిన అకులు పెద్దవిగాను, క్రింది అకులు తొడిమలు సాగి కనబడును. ఈ తెగులును కొన్ని ప్రాంతములలో నీతాపంపు తెగులు అని అంటారు. ఈ పొడుగున చర్మముపోయి కనబడును. ఈ పుడుగులుసోకిన అకులు చిల్లురోనూ, కాయలు తెల్లగాను ఎండి కనిపించును. అందువల్ల దిగుబడిలో నష్టము వచ్చును. కాయలమొక్క రేటు తగ్గిపోవును. కావున ఈ పురుగులు కనిపించిన వెంటనే నివారణాచర్యలు తీసుకోవాలి. క్వినాల్‌ఫాస్ (ఎకలక్స్) 25శాతము మందు 4మి.లీ లేదా మోనోక్రోటోఫాస్ (నువాక్రాన్) 40 శాతము మందును 2.5 మి.లీ ఒక లీటరు నీటిలోనుకలిపి పిచికారిచేయుట ద్వారా నీటిని అరికట్టవచ్చును.

మిరపపై తెల్లనల్లి రోగము కూడా బాలా ముఖ్యమైనది. అందువల్ల మిరపపై వాడు మందులు తెల్లనల్లిని, చంపు సామర్థ్యము కలిగియుండవలెను. వెంటనే కాప్టాన్ మందును లీటరు నీటికి 2 గ్రాముం చొప్పున కలిపి పిచికారి చేయవలెను. తీవ్రతను బట్టి 15 రోజుల వ్యవధిలో 2 నుండి 3 పర్యాయాలు చేయవలెను.

బాక్టీరియా ఆకుమచ్చ తెగులు :

ఈ ఆకుమచ్చ వలన అకులు పసుపు రంగుగా మారి, కాయలు తుళ్ళిపోవును. ఈ తెగులు కన్పించిన వెంటనే అగ్రోమైసిన్-100 అను మందును 1 గ్రాము 5 లీటర్ల నీటిలో కలిపి వాడవలెను.

బూడిద తెగులు

ఈ తెగులుసోకిన అకులపై బూడిద రంగుగం పొడి కనిపించును. అకులు క్రమముగా పసుపురంగుకు మారి రాలిపోవును. ఒక లీటరు నీటిలో 1 మిల్లి లీటరు కెరటిన్ మందు కలిపి పిచికారి చేసి ఈ తెగులును నివారింప వచ్చును.

ఎండు తెగులు

సాధారణముగా ఈ తెగులు వచ్చిన పొలములో మొక్కలు గుంపులుగుంపులుగా ఎండిపోవును. మొక్కల వేళ్ళు కుళ్ళి పోవును. మచుగునీడుపోవు వసతి కల్పించుట ఈ తెగులు నివారణకు అతి ముఖ్యము. తెగులుసోకినమొక్కలు పీకి కాల్చివేయ వలెను. తెగులుసోకిన మొక్కల మొదళ్ళచుట్టూ, వాటికిఅన్ని వైపులు కొంతమేరవున్న మొక్క మొదళ్ళ చుట్టునూ వున్న నేలకు ఒక శాతము బోర్డో మిశ్రమము లేదా 0.1 శాతము పెటబుల్ సెరసాన్ లేదాఅగలుల్ ద్రావణములో రక్షణగా తడుపవలెను.

కొన్ని తెగుళ్ళు వివిధ రకములైన పుడుగుల ద్వారా కూడా వ్యాప్తి చెందుతాయి. కావున పురుగులను నాశనము చేయు మందులను అవి కనిపించిన వెంటనే వాడవలెను. వీటిలో పేనుబంక అతి ముఖ్యమైనది. ఇది అనేక రకములైన వైరస్ తెగుళ్ళను వ్యాప్తి చేయును. కావున తెగులు సోకిన మొక్కలు కనిపించిన వెంటనే పీకి కాల్చివేయుట, సరియైన క్రిమి సంహారక మందులు వాడుట ద్వారా తెగుళ్ళ వలన కలుగు నష్టమును కొంతవరకు తగ్గించుకొన వచ్చును.

— డా॥ వేమూరి రవీంద్రబాబు
సి.హెచ్. చిరంజీవి

రైతు ప్రపంచం

కె.జి.హెచ్. ఆస్పత్రికి కొత్త పేరు సూచించండి!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

కడపట్నం, ఫిబ్రవరి 5 : ఇక్కడ "ప్రభుత్వ కింగ్‌జార్జి ఆసుపత్రి" పేరు మార్చి, స్వతంత్ర భారతానికి అనుగుణమైన పేరు పెడితే బాగుంటుందనే అభిప్రాయం రాష్ట్ర ప్రభుత్వం పరిశీలనలో వుంది. ఏ పేరు పెడితే సమస్య పరిష్కారానికి దు. 10 కోట్లు వ్యయం చేయనున్నారని రాష్ట్ర ధారీ నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి తెలిపారు.

నందికొట్కూరు, ఫిబ్రవరి 5 : ఈతరదేశంలో మంచినీటి సమస్య పరిష్కారానికి ఇమానపర్సనైజేషన్ పథకంలో 4 జిల్లాలను ఎంపిక చేశారని, వాటిలో కర్నూలు జిల్లా ఒకటని. ఈ జిల్లాలో మంచినీటి సమస్య పరిష్కారానికి దు. 10 కోట్లు వ్యయం చేయనున్నారని రాష్ట్ర ధారీ నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి తెలిపారు.

నందికొట్కూరుకు 78 కి.మీ దూరమురోని కామరేలు గ్రామంలో దు.3కోట్ల వ్యయంతో నిర్మించే రక్షిత మంచి నీటి సరఫరా పథకానికి అయన శంఖుస్థాపన చేశారు. కామరేలు గ్రామానికి సరైన రహదారులు సౌకర్యం లేనందున యా పనిని జిల్లా పరిషత్‌కు అప్పగిస్తామని అయన చెప్పారు.

రైతులు ఋణాలపైన 70 కోట్లవడ్డీలు తె.దే. ప్రభుత్వం మాఫీచేసిందని,ఇకపై భూమి పట్టాలు ఆవారి పేటలోనే యిస్తారని ఆయన తెలిపారు. 36 ఏళ్ళ కాంగ్రెస్ పాలనలో ధనికులు మరింత ధనికులుగా పేదవారు చితికి పోయారని ఆయన విమర్శించారు.

మండల ఎన్నికలు వస్తున్న దృష్ట్యా కాంగ్రెస్‌వారు తె. దే. పార్టీని, నాయకులను అసభ్యపదజాలంతో దూషిస్తున్నారని, యీ దూషణంస్నీ ప్రకటనలపరకే పరిమితంకాకా ప్రజలపై ఎటువంటి ప్రభావమూ వుండదని తె. దే. పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీ వెంకటేశ్వర్లు విమర్శించారు. ఎం. ఎల్. ఎ. శ్రీ తిమ్మారెడ్డి, జిల్లా తెలుగురైతు అధ్యక్షుడు శ్రీ రామబుచ్చారెడ్డి, తెలుగుయువత అధ్యక్షుడు శ్రీ పన్నగసిరెడ్డి ప్రసంగించారు.

కర్నూలు జిల్లా మంచినీటికి రు 10 కోట్లు

రాజంపేటలో అక్రమ ఆక్రమణలతొలగింపు

రాజంపేట, ఫిబ్రవరి 5 : రాజంపేట పట్టణంలో అధికారులు అక్రమ ఆక్రమణల తొలగింపు కార్యక్రమం చేపట్టడంతో వందలాదిమంది జీవనోపాధి, వ్యాపారాలు కోల్పోయారు.

పట్టణంలోరోడ్డుకు యిరువైపులా పంచత్వరాల తరబడి టీ దుకాణాలు, బంకులు పెట్టుకున్న వారు ఈహఠాత్పరిణామంతో దిక్కుతోచకుండా వున్నారు, దుకాణాలు ప్రారంభించేటప్పుడు నిరోధించని అధికారులు హఠాత్తుగా తమను వీధులపాలు చేశారని వారు విమర్శించారు.

ప్రస్తుతం తొలగించిన 400 అక్రమ ఆక్రమణలలో దాదాపు 300వరకూ టీ దుకాణాలు బంకులూ వున్నాయి. గత అక్టోబరులోనే వీరందరికీ నోటీసులు యిచ్చామని, వారు పెడచెవిపెట్టడంవల్ల పోలీసుల సహాయంతో అక్రమ అక్రమణలను తొలగించామని రాజంపేట మండల రెవెన్యూ అధికారి శ్రీ సుందరరావు తెలిపారు.

రాజంపేట ఆర్టీసీ డిపో ప్రగతి

1984లో రాష్ట్రంలోని ఆర్టీసీ డిపోలలో 110వ స్థానంలోవున్న రాజంపేట ఆర్టీసీ డిపో ప్రస్తుతం కడపజిల్లాలో ప్రథమస్థానం పొందిందని కడప ఆర్టీసీ డివిజనల్ మేనేజర్ శ్రీ కామేశ్వరరావు ప్రకటించారు.

జిల్లాలోమొత్తం 408బస్సులు నడుస్తున్నాయని, త్వరలో అదనంగా 25 బస్సులను ప్రవేశపెడతామని అయన చెప్పారు. రైల్వేకోడూరులో దు. 25 లక్షలవ్యయంతో తొమ్మిదిన్నర ఎకరాలలో బస్టాండు, డిపో నిర్మిస్తామని, మైదుకూరులో దు. 8లక్షల వ్యయంతో డిపో ప్రారంభిస్తామని, చిట్వేలి, సిద్ధవటం, లక్కిరెడ్డిపల్లి, ఎర్రగుండ్ల, ముద్దనూరులలో బస్‌స్టేషన్లు నెలకొల్పుతామని శ్రీ రావు తెలిపారు.

కడపజిల్లాలో ఆర్టీసీ దు. 47 లక్షల లాభంతో నడుస్తోందని, ప్రతి మండల కేంద్రంనుండి జిల్లాకేంద్రానికి బస్సులు నడపటం తమలక్ష్యమని ఆయన చెప్పారు. రాజంపేట-తిరుపతి, రాజంపేట-చిట్వేలి-నెల్లూరు, కడప పూలోర్డుంకు మరమ్మతులు చేయవలసిన అవసరం ఎంతైనావుందని ఆయన అన్నారు.(కం)

తిరుపతిలో అందుల గృహం

తిరుపతి, ఫిబ్రవరి 5 : : తిరుపతిలో అందుల గృహాలయం నిర్మించడానికి రాష్ట్రప్రభుత్వం దు4.5లక్షలు మంజూరు చేసింది.

వికలాంగులకు కేటాయించడానికి పదిదుకాణాలు కట్టడానికి రాష్ట్ర వికలాంగుల కార్పొరేషను దు 1.6 లక్షలు కేటాయించినదని చిత్తూరు జిల్లాపాలాం క్రీడల సమావేశంలో తెలియచేయడం జరిగింది.

వికలాంగులకు ప్రతి పంచాయతీసమితి ప్రధాన కేంద్రంలోను 50 గృహాలు నిర్మిస్తాడు.

జిల్లాలో 29 మంది వికలాంగులు నిరుద్యోగభృతి పొందుతున్నారు అని జిల్లా కలెక్టరు చెప్పారు.

ఒక ఆసిస్టెంటు డైరెక్టరు అధ్వర్యంలో ఒక ప్రత్యేక కార్యాలయం ఏర్పాటయినట్లు చెప్పారు.

వికలాంగుల సంక్షేమానికి అవరణ పూర్వకమైనకార్యక్రమాన్ని జిల్లాపాలనాయంత్రాంగం రూపొందించినదన్నారు.

దు 15లక్షల ఖర్చుతో ఈ పథకం రూపొందింది.

సమావేశానికి ఎస్.పి. అర్బన్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వి. రామసుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. (క)

కర్ర పెండలం దుంప పుట్టి వెల రు. 122

పెద్దాపురం, ఫిబ్రవరి 5 : 1987 సీజన్‌కు కర్ర పెండలం దుంప 225 కేజీల పుట్టి దు. 122 కనీస ధరగా నిర్ణయించుకొని, జిల్లా రైతు వ్యవసాయాభివృద్ధి సంఘం ఉపాధ్యక్షులు శ్రీ కె. ఎస్. రావు, కార్యదర్శి శ్రీ కిమిడి కాటమరాజు, రాజవొమ్మంగి పారమ్ ప్రొడక్ట్స్ ఫ్యాక్టరీ ఇన్‌చార్జి శ్రీ కె. ఎస్. రామాగావుతో అంగీకారం కుదుర్చుకున్నారు. (క)

రాజకీయపార్టీలను అయోమయంలో ముంచుతున్న తే. దే.

రాజమండ్రి, ఫిబ్రవరి 5 : రాబోవు ఎన్నికలలో సీట్ల రిజర్వేషన్ విషయంలో తెలుగుదేశం ప్రభుత్వం తన విధానాలను ప్రతి రోజూ మార్చుకొంటున్నందువల్ల రాజకీయ పార్టీలను అయోమయంలో ముంచెత్తుచున్నదని భారతీయ జనతా యువమోర్చ రాష్ట్ర కార్యదర్శి శ్రీ సోమువీర్రాజు విమర్శించారు.

ఇంతవరకు మునిసిపల్ వార్డుల వివరాలను ప్రతిపక్షాల వారికి తెలియ చేయలేదని. అంతేకాకుండా ఈ విషయంలో మార్గదర్శక సూత్రాలను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని ఆయనఅన్నారు. గిరిజనులు, హరిజనులు, స్త్రీలు, వెనుకబడిన తరగతులు షెడ్యూల్డు తగతులు జనాభా వివరాలను ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశాడు. (క)

శేషగిరిరావుకి సన్మానం

చింతలపూడి, ఫిబ్రవరి 5 : రంగస్థల నటుడు, దర్శకుడు శ్రీ కె.వి. శేషగిరిరావుకు ఇచ్చట సమీపంలోని గణిజెర్ల నవజ్యోతి నాట్యమండలి ఆధ్వర్యంలో సన్మానం జరిగింది.

సభకు మాజీసర్పంచ్ శ్రీ పాటిబండ అంజనేయశర్మ అధ్యక్షత వహించారు. పలువురు వక్తలు, అభిమానులు శ్రీ శేషగిరిరావును కళాజీవిగా పేర్కొంటూ కొనియాడారు.

సభానంతరం శ్రీ శేషగిరిరావు నటించి, దర్శకత్వంవహించిన "కాటుక కంటి నీడు" నాటిక- "రాముసోము" నాటకం ప్రదర్శించారు. ( )

సన్నపల్లె క్షీర సమీకరణ భవన ప్రారంభం

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 5 : ఇక్కడకు సమీపంలోని సన్నపల్లె గ్రామంలో తెలుగు గ్రామీణ క్రాంతిపథం పథకంలో పాడిరైతుల సహకార సంఘంవారు. 70 వేలతో నిర్మించుకున్న క్షీర సమీకరణ కేంద్ర భవనాన్ని శ్రీ జయభారతరెడ్డి ప్రారంభించారు.

ఈ భవనంలో దు. 10 వేలరంగుల పెలివిజన్, దు.14వేలు విలువైన "మిల్క్ టెస్టర్"లను ఏర్పాటు చేసుకున్నారు. ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించిన మైదుకూడు ఎం. ఎల్. ఎ. శ్రీరమణారెడ్డి సన్నపల్లె ప్రాంతంపర్యాడు జిల్లాలతో సమానంగా అభివృద్ధిచెందినా యింకా పురోగతి సాధించాలని అన్నారు. పాడిరైతుల సంఘ మాజీ అధ్యక్షుడు శ్రీ సుబ్బారామరెడ్డి పాడిపరిశ్రమలో సన్నకారు, చిన్నకారు రైతులు మాత్రమేకాక వ్యవసాయ కూలీలు, హరిజనులూ కూడా చేరటంవల్ల హర్షం ప్రకటిస్తూ రాయలసీమలో పాడిపరిశ్రమ ప్రధానవృత్తి అయ

వ్యవసాయరంగానికి త్వరలో రాయితీలు

పాట్నా, ఫిబ్రవరి 5 : కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి త్వరలో కొన్ని రాయితీలు, ప్రోత్సాహాలు ప్రకటించగలదని లోక్‌సభ సభ్యుడు శ్రీ బలరాం జాక్కర్ అన్నారు.

డాక్టర్ కృష్ణకాంత్ స్మారక ఫౌండేషన్ ఏర్పాటు సందర్భంగా ఇక్కడ ఏర్పాటైన సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ జాక్కర్ దేశంలోని వ్యవసాయ రంగపు వాస్తవ పరిస్థితులను వివరిస్తూ తాము ప్రధాని రాజీవ్ గాంధీకి ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించామన్నారు.

వ్యవసాయదారుల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడానికి తీసుకోవలసిన చర్యలను గురించి కూడ తాము తమ విజ్ఞాపనలో వివరించామని, దారిద్ర్య అర్థిక వ్యవస్థను దృష్టిలో పెట్టుకుని ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచే విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవలసి వుందని ప్రధాని తమతో అన్నారని శ్రీ జాక్కర్ చెప్పారు.

ఎరువులు, తదితర వ్యవసాయ పరికరాలపై యిచ్చే సబ్సిడీ మన వ్యవస్థలో పేదలుపోయిన అవినీతికారణంగా పైన లక్ష్యం చేరటం లేదనీ, అందువల్ల సబ్సిడీ యిచ్చే బదులు పైనుండి వడ్డీ లేని రుణాలు యివ్వటం ప్రయోజనకరంగా వుంటుందని తాము తమ విజ్ఞాపన పత్రంలో వివరించామని శ్రీ జాక్కర్ అన్నారు.

డాక్టర్ కృష్ణకాంత్ సమాధి అధ్యక్షుడైన శ్రీ జాక్కర్ తమ మెమొరాండంలో వ్యవసాయ పనిముట్లకు అమ్మకం పన్ను నుంచి మినహాయించాలని, ధరలనూ నియంత్రించి గోదాము, తదితర వ్యవసాయోత్పత్తుల ధరలను నిర్ణయించాలని కూడా కోరారు.

పైరు నాయకులు ఎన్నిప్రయత్నాలు చేస్తున్నా స్వాతంత్ర్యపు పైరు రంగపు ప్రతిపత్తిని పోగొట్టకుండా కాపాడుతూనే వుందని శ్రీ జాక్కర్ అన్నారు.

మహారాష్ట్ర సహకార శాఖ మంత్రి శ్రీ పాండురంగ్ ఫుండ్కర్ ప్రారంభించారు. సదస్సు డిమాండ్‌లను సాధించుకునేందుకు రైతులు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలని అధ్యక్షులు సూచించారు.

ఉప్పు పరీక్షకు సులభపద్ధతి

హైదరాబాద్, ఫిబ్రవరి 5 : బయోడిటెక్ పరిషత్ ఉప్పులో అయోడిన్ సమపాళ్ళలో కలిసి ఉన్నదీలేనిది సులభంగా తెలుసుకునే ఒక పద్ధతిని శాస్త్రజ్ఞులు పరిశోధించారు.

శ్రీపతి వాసాప్రభావతి రచించిన "మానవతా విజయం" పుస్తకాన్ని ప్రముఖ రచయిత కుమారి వాసిరెడ్డి సీతాదేవికి అంకితం ఇచ్చారు. నవభారత్ ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యాన జరిగిన యీసభకు శ్రీ కె. వి. భాస్కరరావు అధ్యక్షత వహించారు.

గృహ నిర్మాణాలు నగంలో

హైదరాబాద్, ఫిబ్రవరి 5 : మిథాని [illegible] ప్రక్కన మీర్‌పేట గ్రామ పరిహద్దులో లెనిన్‌నగర్‌లో పేదలకు సహకార గృహ నిర్మాణం చేపట్టాలని [illegible] ఇచ్చి ఇండ్ల నిర్మాణాన్ని నగంలోనే అని పేదలని గుడిసెవాసులు తెలిపారు. అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ వైస్ చైర్మన్ థామస్ మీ యిండ్లను 6 నెలల్లో పూర్తి చేయిస్తాం, మీరు ప్రక్కన గుడిసెలు వేసుకొని ఉండండి అని చెప్పారని కాని థామస్ బదిలీ కావడంవల్ల నిర్మాణం ఆగిపోయిందని లెనిన్‌నగర్ ధారక కమ్యూనిస్టు పార్టీ నాయకుడు డి.నరేష్ గౌడ్ ఆరోపించారు. తాము గుడిసెలు వేసుకొని సుమారు రెండు సంవత్సరాలు కావస్తుందని అయినా ఇంతవరకు ఇండ్లు పూర్తి చేయిస్తారు అని ఆశతో ఉన్నారని ఏ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని ఈ పేదల ఇండ్లు నిర్మాణం చేపట్టకపోతే ధారకకమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలోనూ ఆఫీసు ఎదుటధర్నా చేస్తామని శ్రీ నరేష్ హెచ్చరించారు.

పట్టాలు కావాలి

హైదరాబాద్ గ్రామం సర్వేనెంబర్ 5 ముంతాజ్‌కాలనీలో రెండు వందల కుటుంబాలు సుమారు 50 సంవత్సరాల నుండి గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని అయినా వీరికి పట్టాలు పంపిణీ జరగలేదని పట్టణ మురికివాడల సంఘం కార్యదర్శి అజాద్ యం. యం. జహాంగీర్ అలీ అన్నారు. ఈ కాలనీని ప్రభుత్వం 1963లో మురికివాడగా గుర్తించిందని ఆయన తెలిపారు. ఈకాలనీలో నీటిఎద్దడి చాలా తీవ్రంగా వుందని ఉన్న ఒకే ఒక బోరింగు నీరు త్రాగడంలేదని దీనివల్ల ప్రజలు కి.మీ దూరం నుండి నీరు తెచ్చుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని రోడ్ల సౌకర్యం కూడా సరిగాలేదని దీనివల్ల ప్రజలు చిందరవందరగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని వీరు దున్నట్లు ప్రభుత్వానికి తెలుసో లేదోయోనని వీరివద్ద మాత్రం 50 సం॥ముల నుండి ఇక్కడ వుంటున్నట్లు 1944వ సం॥ నుండి 1963 వరకు అప్పటి నైజాం నవాబు బాగాదేశర్‌కాజ్ ముఖారక్ వీరి వ్యూహరీతులు సూరాలు (కిరాయిలు) కట్టినట్లు రశీదులున్నాయని ప్రభుత్వం వెంటనే పట్టాలు పంపిణీ చేయించి స్కీము యు. సి.డి. వారి ద్వారా పక్కా గృహ నిర్మాణం చేపట్టి ఈ పేదల కాలనీకి పారసౌకర్యాలు కలుగజేయాలని శ్రీ జహంగీర్ అలీ విజ్ఞప్తి చేశారు.

అక్రమాల ఎక్స్‌ఛేంజి

రంగారెడ్డి జిల్లాలో ఎంప్లాయిమెంటు ఆఫీసులో జరుగుతున్న అక్రమాలు

మిలిటరీఇంజనీర్ సర్వీసెస్

ఈ క్రింది వాటికగాను లగిన తరగతులో గం అమోదిత కాంట్రాక్టర్ల నుండి దరఖాస్తులు 1వ అయిటంనకు 12-2-87 నాడు, 2వ అయిటంనకు 6-2-87 నాటివరకు చీఫ్ ఇంజనీర్ డైరెక్ట్ లండ్ విశాఖపట్నం జోన్, 9 ఐలర్ ఎస్ డి ఏరియా, కంచరపాలెం పి. వో. విశాఖపట్నం 530008 వారిచే కోరబడుతున్నవి. (1) విశాఖపట్నం వద్ద కొన్ని టెక్నికల్ భవనాలకు గూడ్సు లిఫ్టు ఏర్పాటు అంచనా విలువ రు. 10.85 లక్షలు. ధరావత్తు సొమ్ము రు. 14.450/- (2) విశాఖపట్నం వద్ద అదనపు వేర్‌హౌస్ మరియు అనుబంధ అడ్మినిస్ట్రేటివ్ వసతికి పర్సొన్నల్ సర్వీసుల ఏర్పాటు మరియు యితర పనులు చేయుట. అంచనా విలువ రూ. 58 లక్షలు ధరావత్తు సొమ్ము రూ. 60,000/- ఇతర వివరాలకు 28-1-87 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

davp 683 (2237)86

వివాహాది శుభకార్యాలు నిస్సందేహంగా చేసుకోవచ్చు

హైదరాబాద్ ఫిబ్రవరి 5 : శ్రీ క్షయ నామ సంవత్సరం మాఘ, ఫాల్గుణ మాసాలలోనూ రానున్న ప్రభవ నామ సంవత్సర చైత్ర మాసంలోను వేద శాస్త్ర విజ్ఞానం ప్రకారం వివాహాది శుభకార్యాలు నిస్సందేహంగా, నిరాటంకంగా జరుపుకొనవచ్చునని వాఙ్మయ మహోపాధ్యాయ కళాప్రపూర్ణ డాక్టర్ వల్లమూడి గోపాలకృష్ణయ్య సదరు ప్రకటనలో తెలియచేశారు.

డాక్టర్ గోపాలకృష్ణయ్య తమ ప్రకటనలో ఈ క్రింది విధంగా వివరించారు.

"పుష్య, మాఘ, ఫాల్గుణ మాసాలలోనూ ప్రభవ చైత్ర మాసంలోను వివాహాది శుభకార్యాలు జరుపుకొనవచ్చునని డిసెంబర్ నెలలోవారంలో నేను చేసిన పత్రికా ప్రకటనను గౌరవించి పత్రికా ప్రతినిధులు ఇండియా టుడే ప్రస్తావించి వివాహాది శుభకార్యాలు జరుపుకున్నందుకు వారిని అభినందిస్తున్నాను. ధనిక పేద దరిద్రులలోనే కాక గణిక దరిద్రులలో కూడా కొట్టు మిట్టాడే వారు శాస్త్రజ్ఞులవలె ఆత్మపరవంచనలో తెలివితక్కువ విమర్శలకు దిగకుండ విచారకరమైన విషయం "ప్రభవాదయ షష్ఠ్యబ్దాః కృతయుగ వర్ష పరిమితాః అష్టావింశతిర్భుతమేకే అనైన క్షయ సంవత్సరం నడుస్తుంది. పరంపర్యేణైకం" అన్న వేదాంగ జ్యోతిష గణితం ప్రకారం ప్రభవాది సంవత్సరాలు ఒక్కొక్కటీ ఇరవై ఎనిమిది వేల ఎనిమిదివందల సంవత్సరాల కాల పరిమితి కలవి. "కృతయుగ వర్ష పరిమితాః" అన్న సిద్ధాంతం ప్రకారం కృత, త్రేత, ద్వాపర కలియుగాలలో అనైన క్షయ సంవత్సరం కేవలం మూడే మూడు సార్లు మాత్రమే వస్తుంది, కృత యుగంలో ప్రభవాది లక్షం రెండు లక్షల మిమ్మిది వేల రెండు వందల సంవత్సరం మొదలు పదిహేడు లక్షం ఇరవై ఎనిమిది వేల సంవత్సరం వరకు ఒకసారి నడుస్తుంది. త్రేతాయుగంలో ఈ అనైన క్షయ సంవత్సరం రాదు. ద్వాపర యుగం మధ్యలో నాలుగు లక్షం మూడు వేల రెండు వందల సంవత్సరం మొదలు నాలుగు లక్షం ముప్పయ్ రెండు వేల సంవత్సరం వరకు రెండవ సారి ఈ క్షయ సంవత్సరం నడుస్తుంది. కలిగి కలియుగం ప్రథమ భాగంలో నాలుగు లక్షం మూడు వేల రెండు వందల సంవత్సరం మొదలు నాలుగు లక్షం ముప్పయ్ రెండు వేల సంవత్సరం వరకు మూడవ సారి మహాయుగాంతంలోను, కల్పాంతంలోను అనైన క్షయ సంవత్సరం వస్తుంది. కాని ప్రతి యుగాంతంలోనూ వస్తుందను కొనడం పొరపాటు, కృతయుగ కలియుగాంతాలలో వచ్చే ఈ క్షయ సంవత్సరం త్రేతా యుగంలో రాకుండా ద్వాపర యుగం మధ్యలో వస్తుంది, ప్రభవాది ప్రతి సంవత్సరమూ 28 వేల 800 సంవత్సరాలకు పరిమితమని లోగడ నా ప్రకటనలో పేర్కొన్నానేకాని 28 వేల సంవత్సరాలంటే కాదు. మతాంతరంలో రెండు వేల ఎనిమిది వందల సంవత్సరాల పరిమితి నివ్వడం సృష్టి వ్యవస్థలోను, భగణ వ్యవస్థలోను అస్థిరమైన వ్యవస్థను రూపొందిస్తుంది. అందువల్ల ఈ మతాంతరానికి ఎక్కువ ప్రామాణ్యం రాలేదు. పదువున్న వారూ, పదువుకోనివాడు అందరూ ఎండకాస్తుంటే అని సూర్యరశ్మి, అను కుంటారు, వెన్నెలకాస్తుంటే అది చంద్ర కాంతి అనుకుంటాడు. ఆసూర్యరశ్మి, చంద్ర కాంతులు రెండూ అనేకానేక గ్రహనక్షత్రాల కాంతి పుంజాలతో మిళితమై వస్తున్నాయన్న సంగతి తెలిసి వుండీకూడా గర్తించలేదు. ఇదేవిధంగా ఏకారణమూ చెప్పకుండా మార్గం నిషేధాలు విధిస్తూ పండితమన్యులు చెప్పిన శాస్త్రాలన్నీ శాస్త్రగ్రంథాలకొనరం తెలిపేటట్టుగా కొందరు శుభకార్యాలకు క్షయసంవత్సరమంతా పనికిరాదనీ, మరికొందరు అధిమాసాలూ, పేరేకొందరు మూడు మాసాలూ ఇంకాకొందరు ఒక మాసమూ పనికిరాదని నిషేధించారు. ప్రభవాది చైత్ర మాసంపనికిరాదని అనేకమంది ఆక్షేపణంగా నిషేధించారు. ప్రతిసారీ శాస్త్రకర్తే అయినప్పుడు ప్రజలు ఏ శాస్త్రాన్ని అనుసరించాలి? ఎవరికే శాస్త్రకర్తలు అకారణంగా నిషేధించారే కాని ఎందువల్ల శుభకార్యాలు చెయ్యరాదో ఈ శాస్త్రకర్త లెవ్వరూ చెప్పలేదు. "ప్రభవాదయోమహాసంస్థాన్" అన్న బృహస్పతి వాక్యం ప్రకారం ప్రభవ చైత్రమాసం సర్వకర్మలకూ అంటే శుభ కార్యాలకేకాక అశుభ కార్యాలైన "దినం,""సాంవత్సరికం,""తద్దినం" వంటి కర్మలకు కూడా జరిగిస్తారు కావాలి. ఇది వేదవిజ్ఞానసమృతమూనాదు. ఆచరణ సాధ్యమూ కాదు. అందువల్ల అప్రామాణికాలైన కాకమ్మ కథలవంటి అంధవిశ్వాసానుసరణగౌరవించ నవసరం లేదుశుభకార్యాలనుమూఢాలలోచేయరాదనిఅనేకమందినిషేధించారు. ఆ మూఢకాలాలలో జన్మించిన వారంతా పెద్దవాళ్ళుకాదు. అనేకమంది పేదవారుపలు విఘ్నావయవులు అవుతూనే వున్నారు. హఠాత్తుగా సూర్య ప్రభావంతో ఏ గ్రహమౌఢ్యమైనా దుష్ప్రభావాలను, దుష్ఫలితాలను ఇవ్వకుండా లొంగిపోతుంది. అందువల్ల మీదాలలోకూడా వివాహాది శుభకార్యాలు జరుపుకోవచ్చునని డాక్టర్ గోపాలకృష్ణయ్య వివరించారు.

ఇరాన్ వ్యవహారం: దర్యాప్తు సంస్థకు రీగన్ తోడ్పాటు

వాషింగ్టన్, ఫిబ్రవరి 5 : ఇరాన్‌కు రహస్యాలు సప్లయి వ్యవహారం దర్యాప్తు చేస్తున్న సంస్థకు తమ స్వంత అభిప్రాయాలలోని కొన్ని పనికిరాని కీలక భాగాలను యివ్వడానికి శ్రీ రీగన్ సుముఖంగా వున్నారు. అధ్యక్షుని ముఖ్య ప్రతినిధి శ్రీ మార్లిన్ ఫిట్జ్‌వాటర్ ఒక లిఖిత ప్రకటనలో యీవిషయం వెల్లడించారు. అట్టడుగుకు వెళ్ళి యీవ్యవహారం లోపాపాపులు తెలుసుకొని ఎక్కడ పొరపాటు జరిగిందో నిర్ణయించాలని ఆయన అభిప్రాయంగా యీ ప్రతినిధి తెలిపారు.

శ్రీరీగన్‌స్వయంగా అభిప్రాయాలు వ్రాసుకున్నారు గుర్తు కోసం. ఇరాన్ వ్యవహారంపై వాటిప్రభావం వుండని, అయితే అవివరాలు దర్యాప్తు అధికారులకు తెలుపకుండానే యీ కుంభకోణం గురించి క్షుణ్ణంగా పరిశీలించవచ్చునని వైట్‌హౌస్ భావంగా వున్నట్లు శ్రీఫిట్జ్‌వాటర్ అంగీకరించారు.

ఆ విధచేసిన ప్రకటనలో శ్రీరీగన్ అవసరమయిన సమాచారాన్ని యివ్వడానికి సిద్ధమేనని స్పష్టం చేశారు. అయితే ఏవి అవసరం, ఎంతవరకు వాటికి సంబంధం వున్నది, అనే విషయాలు ఎవరయినా అర్థిస్తే చర్చించి తెల్సుకోవచ్చునని వైట్‌హౌస్ అధికారి ఒకరు సూచించారు.

ఇంతవరకు వైట్‌హౌస్‌ను ఎవరూ ఆ వివరాలు యిమ్మని కోరలేదని చెప్పారు. ఈ "నోట్స్" శ్రీ రీగన్ కేవలం జ్ఞాపకం కోసం వ్రాసుకున్నవని శ్రీ ఫిట్జ్‌వాటర్ చెప్పారు. శ్రీ రీగన్ నియమించిన కమీషన్, జాతీయ భద్రతా మండలి పని తీరుపై ఫిబ్రవరి 19న నివేదిక సంధర్పిస్తుంది.

గవర్నర్‌పై మంత్రి విమర్శ సబబుకాదు

హైదరాబాద్, ఫిబ్రవరి 5 : రాష్ట్ర గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్ జోషిని విమర్శిస్తూ రెవిన్యూమంత్రి శ్రీ నల్లపు రెడ్డి శ్రీనివాసులురెడ్డి చేస్తున్న ప్రకటనలను ఇర్రదుకు ఎసిసి-ఐ కార్యదర్శులు శ్రీ ఎం.వి. కృష్ణారావు, శ్రీమతి సరోజనీ పుల్లారెడ్డి ఒకప్రకటనలో ఖండించారు.

రెవిన్యూ మంత్రి అవసరంగా రాద్ధాంతం సృష్టిస్తున్నారని, శ్రీమతి కుముద్‌బెన్‌జోషి ఒక మంచి సంఘ సేవకురాలని, ఆమెకు కృతజ్ఞతమూవదానికి బదులుగా ఒక మంత్రి ఈవిధమైన విమర్శలు చేయడం తగదని వారన్నారు.

జూనియర్ లెక్చరర్ల మాథమెటిక్స్ అర్హత సవరింపు

హైదరాబాద్ ఫిబ్రవరి 5 : జూనియర్ కాలేజీల్లో ఎం. ఎస్‌సి పాటస్టిక్స్ లోను, అప్లయిడ్ స్టాటిస్టిక్స్‌లోను ఉత్తీర్ణులయినవారికి మాథమెటిక్స్ లెక్చరర్లుగా నియమించడానికి అర్హతంతరం ఉండేది. ఈ అర్హతంతరం పోవాలని రాష్ట్ర స్టాటిస్టికల్ అసోసియేషన్ ఇంటర్ బోర్డులోపోరాడి విజయంగాంచిందని సంఘం కన్వీనరు శ్రీ బి. సీతారామరెడ్డి తెలియజేశారు. పైఅర్హతలతో పనిచేస్తున్న 4గురు జూనియర్ కాలేజి లెక్చరర్ల నియామకాలను బోర్డు అంగీకరించింది.

నేడు టి.వి.లో

ఉ. 9.50 భారత-పాకిస్తాన్ జట్ల మధ్య మద్రాసులో జరుగుతున్న మొదటి క్రికెట్ టెస్టు మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారం
మ. 12-45 ఉన్నత విద్యాకార్యక్రమం
1-45 క్రికెట్ మ్యాచ్
సా. 6-30 ముజ్రా అలీఖాన్-సితార్
6-56 వ్యవసాయదాడుల కార్యక్రమం
7-10 నాట్యం
7-20 బాలల కార్యక్రమం
7-30 వార్తలు
7-40 ఇంద్రధనుస్-సీరియల్
8-05 చిత్రహార్

జాతీయ కార్యక్రమాలు

8-40 సమాచార్
9-00 ఏక్‌కహాని-సీరియల్
9-30 ఆంగ్లంలో వార్తలు
9-50 ఆన్ సెర్చ్ ఆఫ్ సొల్యూషన్స్
10-20 డెన్మార్క్ ప్రధాని పాల్‌ష్లూటర్‌తో ఇంటర్వ్యూ.
10-35 అస్సాం పై కార్యక్రమం
11-25 ముఖ్యవార్తలు

'కొందరేమహానుభావులు'

హైదరాబాదు, ఫిబ్రవరి 5 : 'ఆంధ్ర లలితకళా సమితి' (దక్షిణమధ్యరైల్వే) సంస్థ 21వ జన్మదినోత్సవసందర్భంగా రైల్ కళాకారులతో కీ. శే. వినిశెట్టి రచన "కొందరే మహానుభావులు" నాటకాన్ని కళాభారతి వారు అత్యంత రసవత్తరంగా ప్రదర్శించారు. ప్రఖ్యాతరంగస్థల నిపుణులు శ్రీ వి. నాగభూషణం ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి వెలిగించి ఉత్సవాన్ని ప్రారంభించారు. సమితి అధ్యక్షులు శ్రీ వై. కృష్ణమూర్తి అంతర్జాతీయ క్రికెట్ అంపైర్ శ్రీ రామస్వామిని మెమొంటోలిచ్చి సత్కరించారు ఈ సందర్భంలోనే శ్రీ డి.వి. రమణమూర్తి రచించిన "వంటమనిషికావాలి" నాటిక పుస్తకావిష్కరణ జరిగింది.

"కొందరే మహానుభావులు" నాటకంలోపాల్గొన్న కళాకారులందరు తమతమ పాత్రలకు పూర్తి న్యాయం చేకూర్చి ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. కళాభారతి సంస్థాపకులు శ్రీ బి. వి. రాఘవరావు నాటకానికి దర్శకత్వం వహించారు, గోపీగా శ్రీ సమ్మెట సుబ్బారావు మాంయ్యగా శ్రీ వి. హెచ్. సత్యనారాయణ రాధగా శ్రీమతి ఇందిర సూర్యకాంతంగా శ్రీమతి శ్యాంద సాగరయ్యగా శ్రీ బి. వి. రాఘవరావు తమ ఉత్తమ నటనతో పాత్రలకు న్యాయంచేకూర్చారు రాముగా శ్రీ డి. యస్. ప్రహ్లాద్, వాసుగా శ్రీ శ్రీనివాసమూర్తి దాసుగా, శ్రీ చల్లా నరసింహారావు సరోజగా కుమారి రాజేశ్వరి, లక్ష్మిగా శ్రీమతి శకుంతల యస్.బి.గా శ్రీ గుత్తి రంగన్నగా శ్రీ దాలాజి నటించిన తీరు ప్రశంసనీయం. సంయుక్త కార్యదర్శి శ్రీ యస్. పోతరాజు వందన సమర్పణ చేశారు.

లారీ ఢీకొని బాలునిమృతి

నిర్మల్, ఫిబ్రవరి 5 : నిర్మల్‌కు 9 కి.మీ దూరంలోని సోన్ బి.పి. వద్ద నిజామాబాదుకు వెడుతున్న లారీని అపి క్లీనర్ శంకరాజి నీళ్ళు పోస్తుండగా పక్కనుండి వెడుతున్న లారీ ఢీకొని అక్కడికక్కడే మరణించాడు. సోన్ పోలీసులు కేసు నమోదు చేశారు. (కం)

లైఫ్ ఇన్‌స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

సూర్యాపేట

RE. Policy No. 60655813

ఎల్. ఐ. సి. ఆఫ్ ఇండియాచే శ్రీసన్నాయిసత్యనారాయణజీవితంపై జారీచేసిన పాలసీ నం. 60655813 పోయినట్లు నోటీసు యివ్వడమైనది. యీ తేదీ నుండి ఒక నెల రోజులలోగా ఏ విధమైన అభ్యంతరం రాని పక్షంలో డూప్లికేటు పాలసీ జారీ చేయబడును.

(సం) డివిజనల్ మేనేజరు

డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్

కడపవద్ద ప్రహరీ గోడ, పంప్, సెప్టిక్ ట్యాంక్, రోడ్లుతోపాటు కోయాక్టియల్‌సిబ్బంది క్వార్టర్లకు ప్రవాహనపనికి సంబంధించితీసివేయబడినఅయిటములతో సహా నిర్మించుటకుగాను పి&టి సివిల్ విభాగం, పి.డబ్ల్యు.డి, సి.పి.డబ్ల్యు.డి, ఇంకెఎస్, మరియు రైల్వేలకు చెందిన అమోదిత మరియు అర్హతగల కాంట్రాక్టర్లం నుండి సీలు చేసిన అయిటం రేటు టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పెరికం సివిల్ డివిజన్ నం. 1, హైదరాబాద్-27 వారిచే కోరబడుచున్నవి. అంచనా విలువ రూ. 1,08,726/- దరావత్తు సొమ్ము రూ. 2718/- టెండరు డాక్యుమెంట్ల విలువ రూ. 104/- టెండరు ఫారాలు తీసుకునే తేదీ 25.2.87 నాడు మ॥ 3 గంటలవరకు. గడువు అయిదేండ్లకాలంలో సివిల్ డబ్ల్యు.డి లేదా ఎం.ఇ.ఎస్ లేదా రైల్వేలు లేదా రాష్ట్ర సివిల్ డబ్ల్యు.డి నందు భవనపు పనులకు సంబంధించిన రెండు లక్షల రూపాయల విలువగల కనీసం ఒకపనిని సంతృప్తికరంగా పూర్తి చేసివున్న అర్హులైన అమోదిత కాంట్రాక్టరులు మాత్రమే టెండరు ఫారములకై దరఖాస్తు చేయుటకు అర్హులు.

కాంట్రాక్టర్లు టెండరు ఫారాల కోసం దరఖాస్తు చేయునపుడు తాము నిర్వహించిన పనుల జాబితాతోపాటు తమ నిర్వహణను గురించి ఇంజనీర్ ఇన్‌చార్జిచే సంతకం చేయబడిన సర్టిఫికేటు/టెస్టుమోనియల్స్‌ను, జాబితాలో నున్నట్లు నివర్నం, మరియు ఆఫీసరు ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటును దాఖలు పర్చవలెను. టెండర్లు 27.2.87నాడు మ॥ 3 గం॥ల వరకు అందుకోబడి, అదే రోజు మ॥ 3.30 గంటలకు తెరవబడును.

davp 711(906)86

హైద్రాబాద్ కలక్టర్ వారి ప్రొసీడింగ్స్

హైదరాబాద్ జిల్లా

భూసేకరణ ప్రకటన

పారం నెం. 5

మెమో నం. D3/307/87 తేది : 23-1-1987

రోడ్‌సు మెరుగుపరచే ప్రయోజనార్థానికి క్రింద చూపిన 56.00 చ. మీటర్లు లేదా విస్తీర్ణంగల లేదా కొంచెం ఎక్కువగల లేదా తక్కువగల భూమి అవసరమై వున్నదని భూసేకరణ చట్టంలోని 6వ సెక్షన్ క్రింద తక్షణ ఆంధ్రప్రదేశ్ గవర్నరు యిందుమూలంగా ప్రకటించుచున్నారు. సదరు చట్టంలోని 3 పరియు 7 సెక్షన్లు క్రింద అవసరపు ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్, భూసేకరణ అధికారి (మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్) హైదరాబాద్‌వారిని చట్టంలోనికి లిఖితపరుచుకొని సదరు భూమిని సేకరించుటకు తత్ఫలితంగా అదేశించవలసియున్నది.

సదరు చట్టంలోని 9(1) సెక్షన్‌లో తెలిపిన నోటీసును జారీచేసిన తర్వాత 15 రోజులు గడువు ముగిసిన తర్వాత సదరు భూమిని స్వాధీనం చేసుకోవలసిందిగా చట్టంలోని 17వ సెక్షన్ యొక్క సబ్-సెక్షన్ (1) కింద ఆంధ్రప్రదేశ్ గవర్నరు గారు సూచిస్తున్నారు.

భూమి యొక్క ప్లానును అవసరపు ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్, భూసేకరణ, (మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్). హైదరాబాదువారి కార్యాలయంనందు ఉంచబడింది. ఆఫీసు వేళలలో ఎప్పుడైనా సదరు తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

జిల్లా : హైద్రాబాద్ మండలం : ముషీరాబాద్ గ్రామం : రోటిగూడ

భూమి వివరణ మెట్ట లేదా మాగాణి ఇనాం పోరంబోకు సర్వే నెం. లేదా పయిమాష్ నెం.	అసలు యజమాని లేదా అనుభవదారుని పేరు	కోరుకొనబడిన సుమారు విస్తీర్ణం బంజరు లేదా సాగు భూమి
టి. ఎస్. నెం. 89/2 వార్డ్ నెం, 196 బ్లాక్ నెం. 1 (ప.నెం. 4-1-1056/1లో) రోటిగూడ గ్రామంలోని భాగం	1) శ్రీమతి ఎలిజబెత్ (యజమాని) 2) డా. ఎం. వర్గీస్ (అనుభవదారు)	56 చ. మీటర్లు

(సం) కలెక్టరు
హైదరాబాదు జిల్లా

హైద్రాబాద్ కలక్టర్ వారి ప్రొసీడింగ్స్

భూసేకరణ ప్రకటన

పారం నెం. 2

Memo No. D3/307/87 తేది. 23-1-87

ఈ దిగువ షెడ్యూలులో నిర్దేశించిన హైదరాబాదు జిల్లా ముషీరాబాద్ రెవిన్యూ మండలం రోటిగూడ గ్రామంలోని భూమి ప్రజాహిత కార్యాలకు అవసరార్థం రోడ్డును వెడల్పు చేయుటకు అవసరమై ఉన్నదని ఆంధ్రప్రదేశ్ గవర్నరుగా భావించినందుచే 1923 యొక్క XXXVIII భూసేకరణ నివారణ చట్టంద్వారా సవరించబడిన 1894 భూసేకరణ చట్టం యొక్క 4(1) సెక్షన్‌లోని నిబంధనల మేరకు యీ విషయంలో అందరు వ్యక్తులందరికీ ఎదురు నిమిత్తం యిందుమూలంగా నోటీసులు జారీ చేయడమైనది. సదరు చట్టంలోని 4వ విధానపు (2) సెక్షన్ ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని సదరు భూమును స్వాధీనపర్చుకోవడానికి అవసరపు ప్రత్యేకడి ప్యూటీ కలెక్టర్ భూసేకరణ (మున్సిపల్ కార్పొరేషన్ హైదరాబాద్) గారిని, ఆయన సిబ్బంది మరియు పనివారలను సదరు ఆంధ్రప్రదేశ్ గవర్నరుగా యిందుమూలంగా అధికారమిచ్చి వున్నారు. ఆ చట్టంలోని 17వ సెక్షన్ 4వ సబ్ సెక్షన్ క్రింద యీ కేసు యొక్క అవశ్యకతని దృష్టిలో వుంచుకొని సదరు చట్టంలోని 5 (ఎ) విధానం యొక్క నిబంధనలు యీ కేసు విషయంలో వర్తించదని అదేశిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా : హైదరాబాదు మండలం : ముషీరాబాద్ గ్రామం : రోటిగూడ

భూమి వివరణ మెట్ట లేదా మాగాణి ఇనాం పోరంబోకు సర్వే నెం లేదా పయిమాష్ నెం.	అసలు యజమాని లేదా అనుభవదారుని పేరు	కోరుకొనబడిన సుమారు విస్తీర్ణం బంజరు లేదా సాగు భూమి
టి. ఎస్. నెం. 89/2 రోని భాగంలో పాక్షికంగా. వార్డ్ నెం. 196, బ్లాక్ నెం. 1 (ప. నెం. 4-1-1056/1 లో) రోటిగూడ-గ్రామం.	శ్రీమతి ఎలిజబెత్ పౌలన్ (యజమాని) డా. ఎం. వర్గీస్ (అనుభవదారు)	56 చ. మీటర్లు

జిల్లా కలక్టర్,
హైదరాబాద్



అవినీతి నిరోధక శాఖాధికారుల 4వ వార్షికోత్సవ సభలో ప్రసంగోపన్యాసం చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు. చిత్రంలో ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శ్రీ శ్రావణ్‌కుమార్, ఎ. సి. బి. డైరెక్టర్ జనరల్ శ్రీ సుశీల్‌కుమార్, అడిషనల్ డైరెక్టరు శ్రీ వి.ఎస్. రవి ఉన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయం

మధ్నూర్, నిజామాబాద్ జిల్లా

ఉద్యోగ ప్రకటన

నెం. వ్య.మా.క. మధ్నూర్ (35)86-87. తేది 16-1-1987

వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయములో ఈ దిగువ చూపబడిన ఉద్యోగములను భర్తీచేయుటకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

క్ర.స.	ఉద్యోగము	ఖాళీలు	జీతమస్కేలు	స్త్రీ పురుషులు	కేటగిరి ఓ.సి; బి.సి. ఎస్.టి.ఎస్.సి.	విద్యార్హతలు	వయః పరిమితి
1	2	3	4	5	6	7	8
1)	చిన్న గుమాస్తా (జూనియర్ అసిస్టెంట్)	ఒకటి	425-650	పురుషుడు	ఓ. సి.	ఎస్.ఎస్.సి. పట్టభద్రులు లేదా విద్యార్హతగల వ్యక్తులు	18 సం॥లు ఉండి తేది 31-1-87 వరకు 34 సం॥లకు మించరాదు.

గమనిక : పైన చూపబడిన విద్యా, వయః పరిమితులు కల అభ్యర్థులను, దూరాపీలు జరపబడి దిగువ సంతకం దాటనకు తేది. 8-2-87 సా. 5.00 గం॥ లోపం పంపవలెను. ఇంటర్వ్యూ తేది. 9-2-87 ఉ. 11.00 వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయము మధ్నూర్‌లో నిర్వహించబడును. అరోజు ఒరిజినల్

ఆర్థిక, దిగుమతి విధానాలపై మంత్రులలో విభేదాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: కేంద్ర మంత్రి శ్రీ వసంతసాఠేపై మరో మంత్రి శ్రీ కె. కె. తివారీ ఫిరాయింపుల్ధారోపణలు చేయడం పాఠేకు దిగుమతులు లాంటి ముఖ్య ప్రకటనలు వెలువడిన తరువాత ఒక మంత్రి మరో మంత్రిని దుమ్మెత్తిపోయడంగా కనుపిస్తున్నది. అందుకే సంచలనం రేకెత్తించింది.

అధికార ఆర్థిక విధానాలపైనే ప్రభుత్వంలో విభేదాలున్నట్లు విశదమయింది. ఉదాహరణగా వుంటేట్లు మార్పు చేసిన దిగుమతుల విధానంపై కూడా అభిప్రాయభేదాలు రేకెత్తాయి. యిదే యీ వివాదంలో ప్రముఖాంశంగా వున్నది.

సాఠే-తివారీ వివాదం టిహెచ్ఇయల్ పరిస్థితి గురించే సాగుతున్నది. అయినప్పటికీ దిగుమతుల వ్యవహారం విద్యుదుత్పత్తి రంగానికి మాత్రమే గాక యితర రంగాలు అవగా ఎరువులు, రెలికమ్యూనికేషన్‌లకు కూడా సంబంధించి వుంటుంది.

1985 ఏప్రిల్‌లో ప్రభుత్వం క్రొత్త పుదారమయిన దిగుమతివిధానం ప్రకటించింది. అది మూడేండ్లపాటు అమలులోవుంటుంది. కట్టుబ్బుసుంకాలు "ప్రాజెక్టు దిగుమతులు" క్రింద విదేశాలనుంచి తెప్పించుకున్న వాటిపై తగ్గించాడు.

105 శాతం నుంచి అది 45 శాతానికి తగ్గాయి. కొన్ని పరిశ్రమల విషయంలో యింకా తగ్గించాడు. ఎరువుల ప్రాజెక్టులంకయితే పెట్టుబడి సామగ్రిపై అసలు కట్టబ్బు సుంకాలేలేవు. విద్యుత్ ప్రాజెక్టులంకయితే 25 శాతం మాత్రమే సుంకం విధిస్తారు.

ఈ మార్పులు పరిశీలనగా ఎరువులు, విద్యుత్ రంగాలు దిగుమతులకు ప్రాధాన్యంయిస్తూ దేశీయ పరిశ్రమలను దెబ్బతీస్తున్నాయి. రెలికమ్యూనికేషన్ విషయంలో కూడా యింతే. పెద్దమొత్తం విదేశీ కరెన్సీలు మనకు సామగ్రి సప్లయి చేయడానికి ముందు కొస్తున్నాయి. వారికి దేశాలుకుదుర్చుకుంటే యిక్కడ ప్రభుత్వరంగ పరిశ్రమ 'సి-డాట్' దెబ్బతింటుంది.

ఏడవ ప్రణాళికలో ఎరువులు, విద్యుత్ శక్తి, రెలికమ్యూనికేషన్ రంగాలు బాగా అభివృద్ధి చెందాలని నిర్దేశించడం. దిగుమతులు విరివిగా పెరిగి పోవడం ఏకకాలంలో జరుగుతున్నది. అందుకే యీ రంగాలలో అభివృద్ధి లక్ష్యాలు సాధించడానికి. వీటిలో దిగుమతులు విధానం పుదారంగా మార్పు చేశారు. ఈ విధానం వలన ధరల విషయంలో పోటీ పెరుగుతుందని, ధరితంగా సామర్థ్యం చూపలేకపోతున్న దేశీయ పరిశ్రమలు ప్రపంచ మార్కెట్లో పోటీకి నించేట్లు కృషిచేసి తీరుతాయని ప్రభుత్వ వాదన.

పోటీలో చివరకు నిలిచేదే వాడ తేలడంలో మున్ముందయినా పటిష్ఠమయిన పారిశ్రామిక పునాదులు పడగలవని విశ్వసిస్తున్నది. అయితే దేశీయపరిశ్రమలకు బేరాలు పడిపోవడం ప్రారంభమయింది. మున్ముందు కెపాసిటీ మేరకు వాడకం కూడా తగ్గవచ్చు చివరకు అధునీకరణకు తగిన శక్తి మన పరిశ్రమలు సమకూర్చలేవు. ఈ కీలక రంగాలలో స్థాయి పెంపకం జరగాల్సిన ప్రభుత్వ అకాంక్ష సడ్డించదని దేశీయ పరిశ్రమల అభిప్రాయం.

ప్రభుత్వంలో ఒక వర్గం క్రొత్త దిగుమతి విధానానికి అనుకూలమేనని తేలింది. మరోవర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ధరితంగా వున్నతస్థాయిలనుంచి వ్యతిరేక సలహాలు అందడం, ప్రజలు పరిశ్రమలు తికమకలో పడటం జరుగుతున్నది. బహుశ, తొందరపాటున యీ క్రొత్త విధానం గురించిన నిర్ణయం జరిగివుంటుందని అనుకోవాలి. పరిణామాలు బాధాకరంగా తయారవుతున్నట్లు స్పష్టంగా కనుపిస్తున్నది.

ఏమయినా యీ వ్యవహారంపై విస్తృత స్థాయిలో చర్చ జరగడం సమంజసం, ఈ మూడు రంగాలలో పెద్ద సంపన్న దేశాలు ఒక స్థాయిని చేరుకున్నాయి. పైగా అక్కడ యీ పరిశ్రమలలో స్తంభన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అయినకాలికి ఏదో ధరకు భారత్ లాంటి దేశాలలో అమ్ముకుందామని చూస్తున్నారు.

అధరంతో పోటీ చేయమని మన పరిశ్రమలను కోరడం సమంజసమా? కీలకరంగాల పటిష్ఠతను మున్ముందు యిది దోహదం చేస్తుందా? లేక మన పరిశ్రమలు మనుగుపడుతాయా? దిగుమతి సామగ్రి కంటె దేశీయసామగ్రి ధరలు ఎక్కువన్న వాదన సబబేనా?

రాజధానికి కృష్ణ నీటిని తెచ్చేవరకు విశ్రాంతి లేదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 5: మంచినీటి సరఫరాలో దాటు ప్రదానమైన ప్రణాళిక సమస్యను ప్రభుత్వం విస్మరించడం వల్ల ప్రజలలో వస్తున్న చైతన్యంలో తెలుగుదేశం ప్రభుత్వం పతనమైపోతుందని పలువురు కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు.

సమస్యల ప్రాధాన్యతలను గుర్తించడంలో ప్రభుత్వం పొరబాటు చేసిందని వారు తీవ్రంగా దుయ్యబడుతూ ప్రజాపీడకమే ప్రభుత్వాన్ని గాఢ నిద్ర నుండి మేల్కొల్పవలసిన తరుణం ఆసన్నమైనదన్నారు.

జంట నగరాల మంచినీటి సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చేందుకు హైదరాబాదు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె. వి. రంగారావు నేతృత్వంలో గురువారం నగరాలయం వద్ద మూసుముడి నిరాహారదీక్ష జరిగింది.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి దివంగత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి చిత్రపటానికి పూలమాల వేయడంద్వారా నిరాహారదీక్షకు ప్రారంభోత్సవం చేశారు.

నగర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి. జనార్దనరెడ్డి సహా పాలక సంఘ కాంగ్రెస్ కార్పొరేటర్లు, ఐ.ఎన్.టి.యు.సి కాంగ్రెస్ జాతీయ విద్యార్థి సంఘ మహిళా విభాగ కార్యకర్తలు వందలాది మంది ఈ నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

"తెలుగు మంచినీరు మద్రాసు ప్రజలంతా లేక జంటనగరాల ప్రజలంతా!"

"కృష్ణా జలాలను జంటనగరాలకు తరలించండి" అనే నినాదాలు గంటేసర్లను నిరాహారదీక్ష శిబిరం వద్ద ఏర్పాటు చేశారు.

అక్కడే ఉన్న తెలుగు తల్లి విగ్రహం చుట్టూ కాంగ్రెస్ వారు కట్టిన పూలకుండలను దోర్లించారు. ఆ కుండలపై "ఎన్. టి. ఆర్. డౌన్ డౌన్" "దాహం దాహం" అనే నినాదాలు వ్రాశారు.

ఇదిలా ఉండగా, ఈ శిబిరానికి ఎదురుగానే ఇతర ప్రజా కోర్కెలతో దాటు "గోదావరి జలాలను జంటనగరాలకు తరలించాలి" అంటూ సి.పి.ఐ. వారు నిన్నటి నుండి మూడు రోజుల పాటు దర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

శ్రీ విజయభాస్కరరెడ్డి మాట్లాడుతూ, జంటనగరాల మంచినీటి సమస్య శాశ్వతపరిష్కారానికి గత నాయకత్వంగా తెలుగుదేశం ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోనందున ఇప్పుడు కృష్ణా లేదా గోదావరి జలాలను తీసుకువస్తామని ప్రభుత్వం చెప్పినా నమ్మడానికి వీలులేదని, ఈ సమస్య శాశ్వత పరిష్కారానికి ఇంకా పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఉన్నదని అన్నారు. రాజధాని నగరానికి కృష్ణ నీటిని తెచ్చేవరకు విశ్రమించరాదని ఆయన కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపు ఇచ్చారు.

నగరం నీటిసరఫరాకు అవసరమైన మంజీరా 1-2 దశలను తీసుకువచ్చింది కాంగ్రెసు ప్రభుత్వమేనని కాంగ్రెస్ వారు చేసిన వాదాని గత మూడేళ్లుగా తీసివెయ్యడం తప్ప ఈ ప్రభుత్వం చేసినదేమీలేదని ఆయనవిమర్శించారు.

ఇకముందు రాష్ట్రంలో విద్యుత్ కొరత రావడమేకాక అహారధాన్యాల ఉత్పత్తి కూడా తగ్గిపోగలదని శ్రీ రెడ్డి హెచ్చరించారు.

కాంగ్రెస్‌వారు కొన్నితప్పులు చేసినందున ప్రభుత్వం తెలుగుదేశంవారి చేతిలోకి మారిందని అయితే రాష్ట్రాన్ని తన స్వంతఆస్తిగా భావించే దారి చేసుల్లోకి పోతుందని అనారు ఎవరూ భావించలేదని ఈనాడు ప్రజలు కళ్ళు తెరచి వాస్తవాలు తెలుసుకొంటున్నారని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వానికి కళ్ళు, చెవులు కూడా లేవని ఆయన నిశితంగా విమర్శిస్తూ, ఇటీవల రాష్ట్రంలో జరిగిన కాంగ్రెస్ సమావేశాలకు అశేష ప్రజాదరణ వచ్చారనీ, దీనిని బట్టి ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని ఆయన సభికుల హర్షధ్వానాల మధ్య అన్నాడు.

మాజీ మంత్రి శ్రీ కె. రోశయ్య ప్రసంగిస్తూ, ప్రభుత్వం చేస్తున్న వాగ్దానాలతో ప్రజల ఆకలి, దప్పికలు తీరవని అన్నాడు. సమస్యల ప్రాధాన్యతలను గుర్తించడంలో ప్రభుత్వం విఫలమైందంటూ, టాంక్ బండ్ పై విగ్రహాల స్థాపనకు తాముప్యతిరేకులం కాదనీ, అందుకు అయిన రు.7కోట్లను రాజధానీనగర మంచినీటి సమస్యకు బదిలీచేస్తే సమస్యకంత జటిలం అయ్యేదికాదని అన్నారు.

ప్రజా సమస్యలను ఏళ్ళ తరబడి ప్రభుత్వం విస్మరిస్తే ప్రజలలో వచ్చే చైతన్యంలో తెలుగుదేశం ప్రభుత్వం మునిగిపోతుందని శ్రీ రోశయ్య హెచ్చరించారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ జనార్దనరెడ్డి ప్రసంగిస్తూ, జంటనగరాల మంచినీటి సమస్యను ప్రభుత్వం శాశ్వతంగా పరిష్కరించడానికి కృష్ణా జిల్లాలను తీసుకురాకపోతే ధర్నా, పికెటింగ్‌లు, రాస్తారోకో, హైదరాబాదు బంద్ వంటి కార్యక్రమాలను గూడా నిర్వహిస్తామని హెచ్చరించారు.

తెలుగుదేశం పక్షనాయకులు శ్రీమతి గంగాభవాని కాంగ్రెస్‌లో చేరినట్లు శ్రీ జనార్దనరెడ్డి ప్రకటించారు.

రాజధాని నగర నీటి సమస్యను ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చేసేందుకు నిర్ణయం తీసుకోకపోవడాన్ని విమర్శిస్తూ పాల్గొనేంటు పక్షనాయకుడు శ్రీటి. దాలాగౌడ్, మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీ సి. జగన్నాథరావు, ఆంధ్రీయ విద్యార్థి సంఘ అధ్యక్షుడు శ్రీ వి. సుధాకర్ రెడ్డి, శ్రీమతి శాంతా శ్రీ వాస్తవ, శ్రీమతి గంగా భవాని ప్రభృతులు ప్రసంగించారు.

జనార్దనరెడ్డి ఆరోపణల ఆంతర్యం

హైదరాబాదు, ఫిబ్రవరి 5: రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి ముఖ్యమంత్రి శ్రీ జనార్దనరెడ్డి తనపై చేసిన ఆరోపణలను ఖండిస్తూ ఈ విధంగా చెప్పాడు.

"బాడుదోని హాస్టల్ రద్దు నిర్ణయం పట్టిన అవినీతిగల హాస్టల్ వార్డెన్ [illegible] జనవరిలో పేదవిద్యార్థినులను [illegible] శ్రీ జనార్దనరెడ్డి పంపించి [illegible] పాడుచేసేవారు. అంతే [illegible] వర్సరీ స్కూల్‌లో పనిచేసే అరుణకుమారిని [illegible] రెడ్డి మానభంగం చేయగా [illegible] మంత్రికి, నాకు విద్యాదు [illegible] అయనఆడుణ దుమారాన్ని [illegible] చేసుకొంటానని చెప్పాడు. [illegible] ఆయన భార్య అందుకు ఒప్పుకోకపోవడంతో [illegible] వరకు దబ్బు లిచ్చి చేసి [illegible] ఆయన పట్టారు.

[illegible] ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ కార్యాలయంలో పనిచేసే శ్రీ ఆర్. కె. ఖాన్‌ను ఆయన కాకాపట్టి మూడుసార్లు రాష్ట్ర ముఖ్యమంత్రి అవడానికి విశ్వయత్నం చేశారు. ముఖ్యమంత్రి కాక పోవడంతో శ్రీ రామన్ నుండుండి ద్వారా మంత్రి పదవిని మాత్రం సంపాదించుకున్నాడు.

మంత్రిగా అయిదేళ్లలో ఆయన నెల్లూరు జిల్లాలో గాని, కనీసం ఆయన నియోజకవర్గంలో గానీ ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేయలేకపోయాడు. అయితే సీబీఐ 20 30 వేలు పుచ్చుకొనేందుకు పైగ్రేటు ఇంజనీరింగ్ కాలేజి మంజూరు తెప్పించు కొన్నాడు. తెలుగుదేశం ప్రభుత్వం పద్నాలుగు జిల్లాలో పెన్నా, కండలేరు ద్వారా 2 లక్షల 50 వేల ఎకరాలకు నీటి సౌకర్యం కల్పించడమే గాక, సోమశిల, కావలి, కడుపూరు కాలువల పనులు త్వరితగతిని జరుగుతున్నాయి. జిల్లాలో 60 పాఠశాలలు, 55 హాస్టళ్ళు పెట్టాము.

"ఆయన అనేక అవినీతి పనులకు పాల్పడి కోట్లు అర్జించిన గత నాలుగేళ్ళుగా నేను అయన్ని పరిపరిపోయాను స్థానిక సంస్థల ఎన్నికలలో స్వప్రయోజనాలను ఆశించి శ్రీ జనార్దనరెడ్డి నెల్లూరులో నాపై లేనిపోని ఆరోపణలు చేస్తూ స్థానిక పత్రికలలో ప్రకటనలు ఇస్తూ అనవసరంగా వ్యక్తిప్రయత్నాలు చేస్తున్నాడు.

"ఆయన పోలికి నేనెప్పుడూ పోలేదు. ఆయనేరాయలసీమకు చెందిన మాజీ కాబినెట్ మంత్రి నన్ను చంపడానికి 6గురు హంతకులు కావాలని కోరాడు. ఆ సమాచారాన్ని నుండి హరారే, హరారేనుండి ఢిల్లీలో అప్రమత్తని సమావేశంవరకూ ఎంతో పురోగతి సాధించాడని శ్రీ రాజీవ్ చెప్పాడు.

వివిధ కూటములతోవున్న దేశాలను అలినోద్యమంలో పాలుపంచుకునేలా చేయటానికి ధరత్ కృషిచేస్తోందని ఆయన చెప్పాడు. ఇటీవల రాజీవ్, రష్యా అధినేత శ్రీ గోర్బచెవ్ జరిపిన చేసిన ఒప్పందాన్ని ప్రస్తావిస్తూ "ఆ ఒప్పందం పూర్తిగాఆలీన,శాంతి సహిత ప్రకటన. ఒక అణ్వస్త్ర రహిత కూటములు, వివిధ కార్యక్రమాల ప్రవాహ రంగాల నుండి అలీన ప్రజాస్వామ్య దేశాలకి మారినందుకు మీరు ఆనందంగా వుండి. ఇ తటులుకూడా దీనిని అనుసరిస్తారని ఆశిస్తున్నాం" అని శ్రీ రాజీవ్ అన్నాడు.

దుబ్బాకసమితి మాజీఅధ్యక్షుని మృతి

నిడదవోలు, ఫిబ్రవరి 5: దుబ్బాకసమితి మాజీ అధ్యక్షుడు శ్రీ సి. రాంరాజయ్య జనవరి30న సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో గుండెపోటుతో మరణించాడు.

ఆయన 18 సంవత్సరాలు దుబ్బాక సర్పంచ్‌గా కూడా వున్నాడు. శ్రీ రాజయ్య నైజాంకు వ్యతిరేకంగా జరిపిన పోరాటంలో జైలుకి వెళ్ళి ప్రశంసలు పొందారు. (కం)

పంజాబ్ మంత్రి రాజీనామా

చండీగఢ్, ఫిబ్రవరి 5: ప్రముఖ ప్రధాన పత్రికాధిపతులు "అరుదుగుడు జారీచేసిన "హుకుంనామా"ను బర్నాలా ప్రభుత్వం అమోదించనందుకు నిరసనగా తాను మంత్రివర్గం నుండి రాజీనామా చేస్తున్నట్లు పంజాబ్ ఆరోగ్య, కుటుంబ నియంత్రణ సహాయ మంత్రి శ్రీ సుఖ్‌దేవ్ సింగ్ ఢిల్లాన్ ప్రకటించారు. తన రాజీనామా పత్రాన్ని ముఖ్యమంత్రి శ్రీ బర్నాలాకు పంపినట్లు ఆయన విలేకరులకు తెలిపాడు.

శ్రీ ఢిల్లాన్ రాజీనామాకు పంపించిన పత్రికేదీ యింతవరకు అందలేదని శ్రీ బర్నాలా సన్నిహిత వర్గాలు తెలిపాయి.

అయితే తాను ముఖ్యమంత్రి బర్నాలాకు పంపిన ఉత్తరం ప్రతులను శ్రీ ఢిల్లాన్ విలేకరులకు పంచిపెట్టాడు. దానిలో ఆయన యీ క్రింది విధంగా పేర్కొన్నాడు. "అకాలతక్త్ ప్రధాన పూజారి ప్రొఫెసర్ దర్శనసింగ్ నాయకత్వంలో అయిదుగురు ప్రధాన పూజారులు చేసిన నిర్ణయాన్ని మనం శిరసావహించాలి. నేను మొదటి నుండి పంజాబ్‌ఐక్యతకు మద్దతు యిస్తున్నాను. ఇప్పటికీ అంతే. ప్రధాన పూజారుల నిర్ణయాన్ని మీరు తిరస్కరించే పక్షంలో నారాజీనామాను ఆమోదించండి. సిక్కులకు అకాల్ తక్త్ ప్రధాన అధిపత్యం వహిస్తున్నదని యిప్పటికీ నేను విశ్వసిస్తున్నాను"

వెండి బంగారు ధరలు

బొంబాయి, ఫిబ్రవరి 5:

వెండి (కిలో)

ప్రారంభ ధర : రు 4550

ముగింపు ధర : రు 4566

బంగారం (10 గ్రా.)

స్టాండర్డ్ : ప్రారంభ ధర : రు 2575

ముగింపు ధర : రు 2575

22 కారెట్లు ప్రారంభ ధర : రు 2360

ముగింపు ధర : రు 2360

విదేశీ స్థావరాలపట్ల పాకిస్తాన్‌సమకారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: రండీగఢ్ జిల్లాలు హర్యానాకు కొంత స్థలాన్ని అప్పగించిన పంజాబు ఒప్పుకుంటే పంజాబుకు చండీగఢ్‌ను బదిలీ చేయడంలో ఎటువంటి అభ్యంతరం ఉండదని ప్రధాని రాజీవ్‌గాంధి చెప్పారు.

రేపే చండీగఢ్‌ను పంజాబ్‌కు బదిలీ చేయవచ్చునని కాని హర్యానాకు తన ప్రాంతంలో కొంత భాగాన్ని బదిలీ చేయడానికి పంజాబు ఒప్పుకోలేదని ప్రధాని తెల్పాడు.

ఈ వ్యవహారంలో కొంత ఇచ్చి పుచ్చుకోవడం అనేది ఉన్నదని ఆయన అన్నాడు.

కామన్వెల్త్ జర్నలిస్టుల సంఘ సభ్యులు గురువారం ఉదయం ప్రధానిని ఆయన నివాసంలో కలుసుకున్నారు. భారత, పాకిస్తాన్ మధ్య జరిగిన సర్వం మధ్యవసానం వల్ల ప్రధాని వ్యక్తిని వక్రీకరించారు.

భారత్-పాకిస్తాన్ క్రికెట్ టెస్ట్ ఆటను చూడటానికి పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ జియాఉల్‌హక్ భారతను పంచర్నించిన సందర్భం ఆయనతో మీరు సమావేశమవగా అని బ్రిటిష్ విలేకరి ఒకరు ప్రస్తావించగా శ్రీ గాంధి చిరునవ్వు నవ్వుతూ "తప్పకుండా" అని జవాబిచ్చాడు.

మరో ప్రశ్నకు జవాబిస్తూ భారత్ పాకిస్తాన్ మధ్య రోగడ యుద్ధాలు జరగాయని ఉభయదేశాల మధ్య అప్పుడప్పుడు ఉద్రిక్తత ఏర్పడటానికి అదే కారణమని ఆయన చెప్పాడు. పాకిస్తాన్ భారత్‌పై కనీసం మూడుసార్లు దాడి చేసిందని అదే గానుండా దేశవిభజన వల్ల ఏర్పడిన 'ద్వేషం' ఇంకా చల్లారనేలేదని అన్నాడు. దేశవిభజనను చూచిన తరం ఉభయదేశాలలో నివసిస్తున్నారని వారు ఈనాడు సీనియర్‌పదవులలో ఉన్నారని అయినా మనస్సులో దాగ ఇంకా అలాగే ఉన్నదని ప్రధాని అన్నాడు.

మరో ప్రశ్నకు జవాబిస్తూ ఆయన పాకిస్తాన్ అమెరికకు యుద్ధ వ్యూహానికి పాయపడే మిత్ర దేశమని, అందువల్ల సమస్యలు ఎదురౌతున్నాయని చెప్పాడు. భారత్ శాంతి, స్నేహ ఒప్పందాన్ని ప్రతిపాదిస్తే పాకిస్తాన్ నిర్బంధ సంధి చేసుకోవలసివస్తుందని ఆయన తెల్పారు. ఈ రెండింటికీ ఒకే తేడా ఉన్నదని, అదేమిటంటే తమ రెండు దేశాలలో ఎక్కడా విదేశీ స్థావరాలు ఉండరాదని మాచించిందని, అందుకు పాకిస్తాన్ అంగీకరించడం లేదని, ఆయన వివరించాడు.

సహావుకామన్వెల్త్ అధికారుడు పద్మవిభజన వ్యతిరేక యుద్ధంలో ప్రముఖ జైన మతపు అని, ఆసక్త పరితంగా రూపొందిన ప్రముఖం బృందం ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని పక్షపాత వక్రతను వ్యతిరేకంగా ప్రభావితం చేయటంలో సఫలమైందని ఆయన అన్నాడు. సహావుమంది లండన్, లండన్ నుండి హరారే, హరారేనుండి ఢిల్లీలో అప్రమత్తని సమావేశంవరకూ ఎంతో పురోగతి సాధించాడని శ్రీ రాజీవ్ చెప్పాడు.

ఆయుర్వేద ఆసుపత్రి

మహబూబ్ నగర్, ఫిబ్రవరి 5: మహబూబ్‌నగర్ పట్టణంలోని కృష్ణా టాకీసువద్ద ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలను ప్రారంభించినట్లు వైద్యాధికారి డా. ఎం. శ్రీనివాసులు తెలిపాడు. రోజూ ఉదయం ఎనిమిది నుండి సాయంత్రం ఐదుగంటల వరకు ఆస్పత్రి తెరిచి వుంటుందని ఆయన తెలిపాడు.

తరగతుల బహిష్కరణ

కడుపు ప్రాంతాల విద్యార్థుల ఫీజులు రద్దు చేశామని చెబుతున్నా ఇంతవరకూ జీ.ఓ. రాలేదని, ఫీజులు తిరిగి ఇవ్వలేదని స్థానిక పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థులు తరగతులు బహిష్కరించాడు. హాస్టల్ లో సీటు ఎద్దడి తీర్చేందుకు పరోబోరింగ్ వేయాలని, తగిన లాట్స్, స్టాఫ్ కల్పించాలని వారు కోరారు.

ప్రభుత్వ రంగ సంస్థల అధ్యక్షమండలిచైర్మన్‌గా నాయక్ ఎన్నిక

హైదరాబాదు, ఫిబ్రవరి 5: రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల అధ్యక్ష మండలి చైర్మన్‌గారాష్ట్ర గిరిజన సహకారసంస్థ అధ్యక్షులు శ్రీ యల్. సర్జంగ్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సంస్థలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కృషి చేస్తుందని ఈసందర్భంగా ఆయన చెప్పారు.



ఉపాధ్యక్షులుగా : శ్రీ కె. సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా శ్రీటి. వి.ఆర్. శాస్త్రి, కోశాధికారిగా శ్రీ జి. బాబూరావు, సభ్యులుగా శ్రీమతి టి.ఎన్ పద్మాలక్ష్మి, డాక్టర్ ఎస్. దాదాపీర్, శ్రీ పి. వెంకటస్వామి, శ్రీ కృష్ణేంద్ర రావు, శ్రీ ఎస్. జె. యశస్వి ఎన్నికయ్యారు. శ్రీ యశస్విని మండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా కూడా ఎన్నుకొన్నారు.

ప్రభుత్వరంగ సంస్థల అధ్యక్షులు మేనేజింగ్ డైరెక్టర్లకు జీరో ప్రాతిపదిక బడ్జెట్‌లో విధానంపై ఈనెల 14న ఒక రోజు సదస్సును అధ్యక్ష మండలి నిర్వహిస్తుందని కూడా శ్రీ నాయక్ తెలిపారు.

బడుగువర్గాల క్షేమం ప్రభుత్వ ధ్యేయం

జోగిపేట, ఫిబ్రవరి 5: అట్టడుగున ఉన్న బడుగువర్గాలవారి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమం అమలులో చిత్తశుద్ధితో కృషిచేస్తానని మెదక్ జిల్లా కలెక్టర్ శ్రీనివాసుడ్ జమాన్ జిల్లాప్రజలకు హామీ యిచ్చాడు. ఆదివారం సంగారెడ్డి స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన పతాకావిష్కరణ అనంతరం జరిగిన పోలీస్ విన్యాసాలను తిలకించిన మీదట జిల్లాపాలనయంత్రాంగంచేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల నివేదికను శ్రీ జమాన్ విన్పించాడు.

ప్రకృతి వైపరీత్యాల కారణంగా జిల్లాలో గత 3 సంవత్సరాలుగా కరువు సంభవిస్తోందని, ప్రస్తుతసంవత్సరంలో కూడా జిల్లాలోని 45 మండలాలలో కరువు కరాళ నృత్యం చేయడంవలన 5.81లక్షల ఎకరాల పంట పాడైపోయి 41.89కోట్ల రూపాయల మేరకు నష్టం సంభవించినట్లు కలెక్టర్ వివరించాడు. గత డిసెంబర్ వెంబడ జిల్లాను సందర్శించిన కేంద్ర కరువు పరిశీలక బృందాలకు వ్యవసాయకూలీలు, చిన్నకాదులైతుల ఉపాధికల్పనకు ఇరవై కోట్ల రూపాయలు తక్షణసహాయమందజేయాలని మెమోరండం సమర్పించడం జరిగిందని, ఆయన తెలిపాడు. అయితే కరువు సహాయ కార్యక్రమాల అమలుద్వారా రాష్ట్రప్రభుత్వం జిల్లాకు మూడుకోట్ల అయిదులక్షల రూపాయలను కేటాయించేందుకు అంగీకరించిందని ఆయన వివరించాడు, దీర్ఘకాలంగా నుంచినీటి సమస్యకు అధిక ప్రాధాన్యతనిచ్చి, యాభైలక్షల రూపాయలను కేటాయించడం జరిగిందని శ్రీ జమాన్ తెలిపాడు. జిల్లాలో మంచినీటిఎద్దడి వున్నచోట 22గ్రామాలను గుర్తించి, నీటిసరఫరా చేయడం జరుగుతుందని ఆయన తెలిపాడు.

జిల్లాలోని 1.01,168 హెక్టారులకు 374 ఫ్లెక్టరీకట్టుపాలు మేరైన పిత్తనాలను సరఫరా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని కలెక్టర్ వివరించాడు. మండలానికి రెండుగ్రామాల చొప్పున సంతృప్తి అయిదు మండలాలలో 33,136 హెక్టార్ల తడిసేలలో నూతనంగా వ్యవసాయ సాంకేతిక పద్ధతిని ప్రవేశపెట్టినట్లు తెలిపాడు. గ్రామీణాభివృద్ధిప్రణాళిక క్రింద ప్రస్తుత సంవత్సరానికి గాను 6,655 లబ్ధిదారులకు 149 లక్షలరూపాయలు కేటాయించడం జరిగిందని,ఆర్.ఎల్.ఇ.జి.పి.పథకం క్రింద 83.8 లక్షల రూపాయలున్నాయని, అందులోకు 69.1 లక్షలను గరిష్ఠపరిమితి చివరినాటికి 2.1లక్షల పని దినాలకు ఉపాధి కల్పించడం జరిగిందని అయన తెలిపాడు. వెట్టిచాకిరి చేస్తున్న కార్మికుల విముక్తికోసం ప్రస్తుత సంవత్సరంలో 40.75 లక్షలరూపాయలను కేటాయించినట్లు అయన తెలిపాడు.

షెడ్యూలుకులాలు, యితర బలహీన వర్గాలవారి నిమిత్తం విద్యాప్రమాణాలు పెంపొందించడానికి జిల్లాలో నల్లవాగు, రామక్కపేట, హుస్నూరులలో రెసిడెన్షియల్ పాఠశాలలను నెలకొల్పడం జరిగిందని శ్రీ జమాన్ వివరించాడు. 1985-86 సంవత్సరంలో 247 లక్షల రూపాయలతో 87,651 భూమిలేని పేదలకు 6,697 ఎకరాల భూమిని పంపిణీచేసినట్లు అయన తెలిపాడు. ఇదే పథకం క్రింద ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో షెడ్యూలుకులాలు, యితర బలహీనవర్గాలవారికి యింద్ల స్థలాలకు నలభై అయిదులక్షల రూపాయలను కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపాడు. జిల్లాలో నేటివరకు 122 భారీ, మధ్యతరహా పరిశ్రమలున్నాయని, వీటిలో 326కోట్ల రూపాయల ఉత్పత్తి 31,300 మందికి ఉపాధి లభిస్తుందని ఆయన వెల్లడించాడు. ప్రస్తుత సంవత్సరంలో మూడు వేల మందికి ఉపాధికల్పించే 200 చిన్నతరహా పరిశ్రమలస్థాపనకు చేస్తున్నారని శ్రీ జమాన్ వివరించాడు. మంజీరా రెండోదశ, సింగూర్ ప్రాజెక్టు క్రింద ముంపుకు గురయ్యే 29 గ్రామాలు మినహా అన్ని రెవెన్యూ గ్రామాలలో విద్యుత్ సౌకర్యాన్ని కల్పించామని అయన అన్నాడు.

"ఇంటింట దీపం" పథకంలో భాగంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 40 హరిజన వాడలకు, 17 బలహీన వర్గాల యిండ్ల కాంనీకి, మరో 300ల యిండ్లకు విద్యుత్ సౌకర్యం కల్పించడం జరిగిందని ఆయన తెలిపాడు. 307.15 లక్షల రూపాయల అంచనాలతో 654 పనులకు తెలుగు గ్రామీణ క్రాంతిపథం మూడుదశలలో పంపుడుచేయడం జరిగిందని, ఒకటి, రెండు దశలలో రు. 73.31 లక్షలతో 209 పనులు పూర్తయ్యాయని శ్రీజమాన్ వివరించాడు. రు. 226.37 లక్షల అంచనాలతో అదనంగా 1494 సామూహిక నేత్రపు బావులకై జిల్లా ప్రణాళికా మండలి మంజూరి చేయడం జరిగిందని ఆయన తెలిపాడు. గత యన్.యన్.పి. పథకం క్రింద 65 శాతం ఉత్తీర్ణతతో జిల్లా రాష్ట్రంలో కృషియ స్థానం పొందిందని ఆయన తెలిపాడు.

90 అడుగులకు 'సింగ్' పూర్తి: రాయలసీమకు నీరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 5: తెలుగు గంగ ప్రాజెక్టు నిర్మాణాన్ని 1990 అనుకకల్లా పూర్తిచేసి రాయలసీమ దుర్భిక్ష ప్రాంతాలకు నీటిని సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని భారీనీటిపారుదల శాఖ మంత్రి శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి తెలియజేశారు.

ఎట్టి పరిస్థితులలో కూడా నిర్మాణాన్ని 1990లోగా పూర్తిచేస్తామని పెరిగిందని ఇందులో 200 కోట్లను ప్రభుత్వం ఇదివరకే ఖర్చు చేసిందని అయన చెప్పారు. మిగతా మొత్తాన్ని 90 వరకు ఖర్చు పెట్టే విధంగా పథకాలు చేస్తామని మంత్రి తెలిపారు.

ప్రాజెక్టుకు సంబంధించి అటవీ భూముల అనుమతి రావడమనే ప్రధాన సైన అటంకమే మిగిలివుందని సాంకేతిక అంశాల విషయంలోనూ నీటి లభ్యం గురించి కేంద్ర జలసంఘం అధికారులు సంతృప్తి చెందినట్లు తమకు అవగ

వీనుల విందైన సంగీతం, వళ్ళుగగుర్పొడిచే నృత్యాలు, మేళవించిన ప్రేమ కథా చిత్రం

నేడే బ్రహ్మాండమైన విడుదల

మీ హృదయాల్ని దోచుకునే అందాల రాణి 'శ్రీదేవి' మొదటి & చివరి సారిగా స్వర్గీయ 'స్మితాపాటిల్'తో కలసి నటించిన చిత్రం

''నజ్‌రానా''

కా॥ శ్రీదేవి, స్వర్గీయ స్మితాపాటిల్, దిలీప్‌తాహిల్, ప్రీతిసప్రు, షఫీ ఇనాందార్, రాజేష్‌విన్నా (ప్రత్యేక పాత్రలో), ఇఫ్తెకార్, ఓం శివపురి, మరియు పింపూకపూర్.

నేటినుండి ఆదివారం వరకు.
రోజూ 4 ఆటలు

పరమేశ్వరి 35mm ఎ/సి 11.30 2.45 6.00 9.00
నటరాజ్ 70 mm 11.30 2.45 5.45 8.45
శ్యామ్ ఎ/సి 12.30 3.30 6.30 9.30

అడ్వాన్సు బుకింగ్ మొదలయింది. ఉ॥ 11 నుండి 1 గం॥ వరకు & సా॥ 4 నుండి 5 గం॥ వరకు ముందుగావచ్చి బుక్ చేసుకోండి.
—వందన రిలీజ్

నేడే ఉదయం ఆటలతో బ్రహ్మాండమైన విడుదల

డాక్టర్ డి. రామానాయుడు సమర్పణలో ఎన్. ఎ. చంద్రశేఖర్ మరో అద్భుత సృష్టి. ప్రఖ్యాత దర్శకుడు 'జంధ్యాల' ప్రదర్శనంగా తెలుగు తెరకు పరిచయం చేస్తున్న (రహమాన్) రమ.

D.V.S.R. PRESENTS చంద్రశేఖరం

మిథునలహరి

కె.ఎ. చంద్రశేఖర్ • గాయం • M.S. విశ్వనాథం దర్శకత్వం

సుదర్శన్ 35mm ఎ/సి హైదరాబాద్ ఉదయం 11.00 గం॥
సోమవారం నుండి ప్యారడైజ్ ఎ/సి సికింద్రాబాద్ ఉదయం ఆటలు
రాఘవమహల్ ఖమ్మం
— శ్రీ సి. సి. సర్కార్స్

ట్రెర్రిస్టులచే గ్రామస్థుని కాల్చివేత

జలంధర్, ఫిబ్రవరి. 5 : కపూర్తలా జిల్లా సుల్తాన్‌పూర్‌లోధి సమీపంలో గురువారం ఉదయం టెర్రరిస్టులుగా భావించబడుతున్న ఇద్దరు ఒక వ్యక్తిని కాల్చివేసారు.

ఆ వ్యక్తి తన ఊరు అదాంపూర్ నుండి సుల్తాన్‌పూర్ లోధికి వస్తూండగా సైకిల్‌మీద వెళ్తున్న ఇద్దరు దుండగులు అతడిని కాల్చి వంపారని.

దుండగులు తప్పించుకొని పారిపోయారని పోలీసులు చెప్పారు.

నేడు సాయంత్రం 7 గం॥కు ప్రారంభం

అసియాలోకెల్లా పెద్ద ప్రదర్శన

నేషనల్ సర్కస్

(జాతికే గర్వ కారణం)

శ్రీ కె. భాస్కరన్, (గౌ॥ ఆంధ్రప్రదేశ్ ప్రధాన న్యాయమూర్తి) ప్రదర్శనను ప్రారంభిస్తారు.

బ్రిగేడియర్ ఎస్. కె. తల్వార్ AVSM (కమాండర్, ఆంధ్ర సబ్-ఏరియా, సికిందరాబాద్) ముఖ్య అతిథిగా విచ్చేస్తారు.

సర్కస్ ప్రదర్శనంతా

అన్నీ క్రొత్తఅయిటంలు, క్రొత్త సాహసాలు, క్రొత్త వింతలు

అంతర్జాతీయ ఖ్యాతి పొందిన సూపర్ ఆర్టిస్టులు పెద్ద సంఖ్యలోగల క్రూర మృగాల విన్యాసాలు

పరేడ్ (జింఖానా) గ్రౌండ్స్ సికిందరాబాద్ వద్ద

టిక్కెట్లు: డ్రెస్ సర్కిల్ రూ. 15/- 1వ తరగతి రూ. 10/- II వ తరగతి రూ. 7/- గ్యాలరీ రూ. 4/-

12 ఏండ్లలోపు బాలబాలిక క్రమంగా రూ. 10/- రూ. 7/- రూ 4/- రూ 2/- డ్రెస్ సర్కిల్ & I వ తరగతికి అడ్వాన్సుబుకింగ్ ఉ. 9 గం. నుండి మ. 1 గం. వరకు సర్కస్ ఆవరణలో యివ్వబడును.

నేటి నుండి రోజూ 3 ప్రదర్శనలు మ॥ 3-00 6-30 & 9-30

పక్క ఇందరింపజేసే భయంకర చిత్రం

నేడే విడుదల

స్కైలైన్ 70ఎంఎం 2-00 4-00 7-00 10-00
లాంబా 70ఎంఎం 1.45 3.45 6.45 9.45

మీ వూహకందని భయంకర దృశ్యాలతో కూడిన చిత్రం

CREATURE

అడ్వాన్సుబుకింగు: ఉ. 11గం. నుండి సా.6గం. వరకు నర్సిరాములగారందు

నేడే విడుదల! ఉదయం ఆటతో ప్రారంభం

నేడు, రేపు మరియు ఆదివారం వరకు రోజూ 4 ఆటలు.

మురళీమోహన్ శ్రీజయభేరి ఆర్ట్ పిక్చర్స్ సమర్పించు

నమ్మినబంటు

యన్.యన్.ఎ.పి.

రవిరాజాపినిశెట్టి. మాగంటివెంకటేశ్వరరావు. కిషోర్
గణేష్‌పాత్రో చక్రవర్తి. కె.ఎస్.మాలి. బి.కృష్ణంరాజు. శివశంకర్

సంధ్య 35 mm ఎ/సి హైద్రాబాద్ 11.15 2.15 6.00 9.00
ప్యారడైజ్ ఎ/సి సికింద్రాబాద్
మీరా డీలక్స్ ఎ/సి కైరతాబాద్ 11.45 2.45 6.30 9.30
శ్రీదేవి ఎ/సి చిలకలగూడ
రాధిక ఎ/సి వరంగల్లు
శ్రీదేవి ఎ/సి హన్మకొండ
అన్నపూర్ణ ఖమ్మం
కిన్నెరసాని ఖమ్మం ఉదయం ఆటలు
నటరాజ్ నిజామాబాద్
— శ్రీనేషనల్ ఆర్ట్ పిక్చర్స్

మేటి తారలు పోటాపోటి నటించిన చిత్రం

నేడే బ్రహ్మాండమైన విడుదల!

చట్టానికి కట్టుబడిన అధికారులు చట్ట వ్యతిరేకంగా నేరాలు చేసే సంఘ విద్రోహులకు నేర్పిన గుణపాఠం. అందాల తార 'శ్రీదేవి' డ్యాషింగ్ 'జాకీ షరాఫ్', యాక్షన్ కింగ్ ''శత్రుఘ్ననిన్హా'' తమ అద్భుత నటనలో.



''జవాబ్ హమ్ దేంగె''

కా॥ శ్రీదేవి, జాకీషరాఫ్, శత్రుఘ్ను సిన్హా, తొలిగా పరిచయం చేయబడుతున్న 'సుమంత్', కాదర్‌ఖాన్, అఫ్రాని & అమ్రిష్‌పురి.

నేడు, రేపు & ఆదివారం రోజు 4 ఆటలు

దిల్షాద్ 11.30 3.00 6.15 9.30
మిలన్ 70mm 12.15 3.15 6.45 9.45
కమల్ 11.30 2.45 6.00 9.00
ఆనంద్ 12.00 3.15 6.30 9.30
అమరావతి రాజాడీలక్స్ ఎ/సి
గోకుల్ 70mm 11.00 2.30 5.45 9.00
సూరజ్ 70mm ఎ/సి 11.30 2.30 6.15 9.15
షమా ఎ/సి జహనూమా 11.00 2.00 5.45 8.45

నిరాశ చెందకుండుటకై మీ సీట్లు ముందుగా ఉ. 11 నుండి మ. 1గం॥ వరకు & సా. 4 నుండి 6 గం॥ మధ్య బుక్ చేసుకోండి.
— నారంగ్ ఎంటర్‌ప్రైజెస్ రిలీజు

తలుపబాల చదవండి

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో ప్రదర్శింపబడుతున్నది

దాండ్ చిత్రాలను మైమరపించే ఈయేటి గొప్ప యాక్షన్ చిత్రం

ప్రభాత్ 70ఎంఎం రోజు 4 ఆటలు 1.45 4.00 7.00 10.00
సంగీత్ 70ఎంఎం రోజు మధ్యాహ్నం ఆట మ॥ 12-15 గం॥కు



విజయవంతమైన 14 వ సంయుక్త వార

రోజు 3 ఆటలు



సుభాష్ ఎ/సి హైదరాబాదు 2-15 6-00 9-00
అంజలి సికింద్రాబాదు
శాంతి ఎ/సి నారాయణగూడ ఉ॥ 11-15 గం.కు
9-2-87 నుండి అమరావతి 70 ఎం ఎం ఎ/సి లకిడికాపూల్ (ఉ॥ 11-15 గం.కు)
నర్తకి (అల్వాల్) 2-15 6-00 900
కాకతీయ 35mm వరంగల్
విజయ హనుమకొండ (ఉదయం ఆటలు)
రాఘవ ఖమ్మం
అశోక్ నిజామాబాదు
— సైకాం : సురేష్ మూవీస్

నేడే చూడండి! నేడే చూడండి

నేడు, రేపు మరియు ఆదివారం వరకు రోజు 4 ఆటలు

రాఘవేంద్ర మూవీ క్రియేషన్స్



ఉమ్మడి మొగుడు

ఈ చిత్రం కె.వి.విశ్వనారాయణ • శ్రీకృష్ణ దర్శకత్వం: బి.భాస్కరరావు

దీపక్ మహల్ ఎ/సి హైదరాబాద్ 11.15 2.00 6.00 9.00
చిత్రాణి సికింద్రాబాద్ 11.00 2.00 6.00 9.00
మేనక లాల్‌దర్వాజ
సురేష్ 70mm ఎ/సి సీతాఫల్‌మండి 11.45 2.45 6.45 9.45
కోణార్క్ 70mm ఎ/సి దిల్‌సుఖ్‌నగర్
శీష్‌మహల్ అమీర్‌పేట
శోభన ఎ/సి బాలానగర్ 11.00 2.00 6.00 9.00
సపరంగ్ ఎ/సి జాంబాగ్ 11.45 2.45 6.45 9.45
శామ్ ఎ/సి కైరతాబాద్ (ఉ॥ 10.45 గం॥కు)
సుభాష్ ఎ/సి ముషీరాబాద్ (ఉ॥ 10.45 గం.కు)
కుమార్ 70mm ఎ/సి కాచిగూడ (రోజు 2ఆటలు ఉ.10.30మ.1.30గం॥)
శ్రీనివాస ఎ/సి రామతంబ్రావుపేట 12.00 3.30 7.00 9.3
పవన్ 70 ఎం ఎం ఎ/సి నిజామాబాద్
కాకతీయ 70ఎం ఎం ఎ/సి వరంగల్
వెంకట్రామ ఎ/సి వరంగల్
విజయ ఎ/సి హన్మకొండ
పూర్ణాపిక్చర్ ప్యాలెస్ కొత్తగూడెం

అడ్వాన్సు బుకింగ్:— దీపక్ ఎ/సి, సుభాష్ ఎ/సి నందు 11.00 గం. నుండి 1.00 గం. వరకు 4.00 గం. నుండి 5.00 గం. వరకు ఇవ్వబడును.
— శ్రీ సాయిరాం పిక్చర్స్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సాంస్కృతిక వ్యవహారాల శాఖ

(శ్రీశైల మల్లికార్జున దక్షిణప్రాంత సాంస్కృతిక ఉపకేంద్రం)

తెలుగు లలిత కళాతోరణం

దక్షిణ ప్రాంత సాంస్కృతిక కేంద్ర ప్రథమ వార్షికోత్సవాల సందర్భంగా

మళయాళ, తమిళ, కన్నడ మరియు తెలుగు చిత్రాల ప్రదర్శన

6-2-87 నుండి 19-2-87 వరకు ప్రతి రోజూ సాయంత్రం 6-30 గం॥లకు

6-2-87 చిదంబరం [మళయాళం]	13-2-87 ముఖాముఖి [మళయాళం]
7-2-87 చెంచులక్ష్మి [తెలుగు]	14-2-87 మహాకవి కాళిదాసు [తెలుగు]
8-2-87 నిప్పులాంటి మనిషి [తెలుగు]	15-2-87 రాజూ-పేద [తెలుగు]
9-2-87 కుడుంబతలైవన్ [తమిళం]	16-2-87 బర [కన్నడ]
10-2-87 నీదిక్కుపిన్‌పాశం [తమిళం]	17-2-87 కాకన్‌కోటి [కన్నడ]
11-2-87 సంస్కార [కన్నడ]	18-2-87 తబ్బలియు నినాదిమగనే [కన్నడ]
12-2-87 హంసగీత [కన్నడ]	19-2-87 సర్కస్ రాముడు [తెలుగు]

ఆంధ్రప్రదేశ్ ఆహ్వానితులు

తెలుగు సమాచారం

కమీషనర్
సాంస్కృతిక వ్యవహారాల శాఖ